GREATER HYDERABAD
సాక్షి 24|7 హైదరాబాద్
శనివారం 6-1-2018







(Dwaraka) https://t.me/telugudailynews

ఫుల్లుగా గల్లా!



‘మహా’ సంస్థలకు ఎల్‌ఆర్‌ఎస్ పంట

అక్రమ లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఉద్దేశించిన లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్) ద్వారా అటు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ)కు, ఇటు జీహెచ్‌ఎంసీకి కాసుల వర్షం కురుస్తోంది. ఇప్పటికే హెచ్‌ఎండీఏకు రూ.507 కోట్లు, జీహెచ్‌ఎంసీకి దాదాపు 340 కోట్ల ఆదాయం సమకూరింది. నాలాల ఫీజు రూపంలో రూ.166 కోట్లు హెచ్‌ఎండీఏ ఖజానాలో చేరాయి. ఇప్పటివరకు దరఖాస్తులు క్లియర్ అయిన వారిలో మరో 40 శాతం మంది ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు కట్టాల్సి ఉండటం, పరిశీలనలో ఉన్న పది వేలకుపైగా దరఖాస్తులు క్లియర్ అయితేమరో రూ.400 కోట్లు రావొచ్చని అంచనా.

- వివరాలు 13లో▸

షీ ఈజ్ ఓన్లీ


20లో▸

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న నుమాయిష్‌కు శుక్రవారం మహిళలను మాత్రమే అనుమతించారు. దాదాపు ఐదు వేల మంది సందర్శించి ఉల్లాసంగా గడిపారు.

G R E A T E R H Y D E R A B A D

సాక్షి
శనివారం 6-1-2018
24|7 హైదరాబాద్

(Dwaraka) https://t.me/telugudailynews



షీకెన్ రైడ్

‘అవును.. అబ్బాయిల్లా మేమూ బైక్ రైడింగ్ చేయగలం. ఏ బైక్ అయినా నడపగలం. కానీ మాకు నేర్చుకునే అవకాశమివ్వాలి’ ఇది సిటీ మహిళల మనోగతం...

- మేమూ దూసుకెళ్తాం.. ఏ బైక్ అయినా నడిపేస్తాం
- నేర్చుకునే అవకాశమిస్తే చాలంటున్న నగర మహిళలు
- బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో 30 మందికి శిక్షణ
- ‘తరుణి’ సంస్థ, రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీస్ విభాగం, హీరో మోటార్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ

‘బైక్‌లు బరువుగా ఉంటాయి. అమ్మాయిలు నడపలేరు. పైగా సిటీ రోడ్ల మీద అంత క్షేమం కాదు. టీజింగ్ ఎదుర్కొవాల్సి ఉంటుంది’ ఇలాంటివేవీ తమ బైక్ రైడింగ్‌కు అడ్డంకి కాదంటున్నారు బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో రెండు నెలల పాటు నిర్వహించిన బైక్ రైడింగ్ లర్నింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన నగర నారీమణులు. ఇది మరింత మందికి స్ఫూర్తినిస్తుందని, మహిళా సాధికారతకు ఊతమిస్తుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.


వీకెండ్ స్పెషల్

సెంటర్‌స్ప్రెడ్‌లో

శిక్షలు పడాల్సిందే!

వివిధ నేరాల్లో తప్పించుకుంటున్న నిందితులు

- 2017లో కేవలం 29 శాతం కేసుల్లోనే శిక్షలు
- దర్యాప్తు విధానంలో కీలక మార్పులు
- శిక్షల శాతం పెంచడమే లక్ష్యంగా ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్
- వివిధ కేసుల దర్యాప్తులో దిశా నిర్దేశానికి ఏర్పాటు
- ప్రతి ఠాణాకు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ కేటాయింపు
- ఇప్పటికే 500 ప్రశ్నలు, జవాబులతో డేటా బ్యాంక్



ఏదైనా ఓ నేరం జరిగినప్పుడు నిందితులు దొరకడంతో పాటు నేరగాళ్లకు శిక్షపడితేనే బాధితుడికి పూర్తి న్యాయం జరిగినట్లు. అయితే అనివార్య కారణాల వల్ల ఇటీవలి కాలంలో చాలా నేరాల్లో నిందితులకు శిక్షలు పడడం లేదు. 2017 సంవత్సరంలో శిక్షల కన్విక్షన్ రేటు కేవలం 29 శాతంగా నమోదవడమే ఇందుకు నిదర్శనం. ఈ నేపథ్యంలో కేసుల దర్యాప్తు తీరును మెరుగు పరచడం, శిక్షల శాతం పెంచడం లక్ష్యంగా నగర పోలీసు విభాగం ఏర్పాటు చేసిన ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ (ఐఎస్‌సీ) సేవలు ఆన్‌లైన్‌లోనూ ప్రారంభమయ్యాయి. నేరం జరిగినప్పుడు ఘటనాస్థలి నుంచి ఆధారాలు సేకరించడం, దర్యాప్తు చేయడం నుంచి అభియోగపత్రాలు దాఖలు చేయడం వరకు మూడు కోణాలు అత్యంత కీలక భూమిక పోషిస్తుంటాయి. ఈ మూడు అంశాలకు సంబంధించి ఐఎస్‌సీ సేవలు అందిస్తుంది. కేసు సరైన పద్ధతిలో దర్యాప్తు జరిగేలా ఈ సెంటర్ సహాయపడుతుంది.

- సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 13లో▸

షీ ఈజ్ సమ్‌థింగ్

కాలితో పెయింటింగ్ వేసి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన నగర యువతి

- అమ్మ స్ఫూర్తితో ఆర్టిస్ట్‌గా రాణింపు
- ప్రదర్శనల డబ్బులను సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్న సహృదయురాలు



ఈమె పేరు జాహ్నవి మాగంటి. మాదాపూర్‌లోని ల్యాంకోహిల్స్‌లో నివాసం. జాహ్నవి ఒక ఆర్టిస్ట్. అయితే స్పెషల్ ఏంటి అంటారా? అవును షీ ఈజ్ సమ్‌థింగ్ స్పెషల్. అందరిలా చేతితో పెయింటింగ్ వేయదు. కాలితో అద్భుత కళాఖండాలు సృష్టిస్తుంది. అమ్మ స్ఫూర్తిగా కుంచె చేతబట్టిన జాహ్నవి... కాలితో అక్రిలిక్ పెయింటింగ్ వేసి గిన్నిస్‌బుక్ రికార్డ్‌లో చోటుసంపాదించింది. అదీ డ్యాన్స్ చేస్తూ 9గంటల్లో 141.75 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ పెయింటింగ్ వేసింది. ఇదీ మన నగర యువతి రికార్డు. ప్రదర్శన ద్వారా వచ్చిన డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగించడం మరో విశేషం.

శ్రమైక జీవన సాంగత్యం



చిత్తూరు జిల్లా గాండ్లపల్లె శివారులో వరి పంటను పరిశీలిస్తూ, రైతులతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటున్న వైఎస్.జగన్



గాండ్లపల్లె వద్ద వైఎస్.జగన్‌కు తలపాగ కడుతున్న రైతు



కందుకూరు క్రాస్ వద్ద మొక్క నాటి నీళ్లు పోస్తున్న జగన్

బాలికలూ 'ఆ సమస్య'ను మరిచిపోండి

- ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు శానిటరీ నాప్కిన్ల పంపిణీ
- అవగాహన కల్పిస్తున్న 'ప్యూర్' సంస్థ



నాప్కిన్లు తయారు చేసే యంత్రాలను చూపిస్తున్న 'ప్యూర్' సంస్థ ప్రతినిధులు

పంజగుట్ట: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు ఆలంబనగా నిలిచేందుకు పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్ (ప్యూర్) సంస్థ ముందుకు వచ్చింది. ప్రతీ నెలా పిరియడ్స్ సమయంలో ఆరు రోజులపాటు పాఠశాలకు దూరంగా ఉంటున్న వీరి సమస్యను అధిగమించడానికి, బాలికలు ఏ ఆటంకం లేకుండా చదువుకోవడానికి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'మెనస్ట్రుయల్ హైజిన్' పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు శానిటరీ వెండింగ్ మిషిన్, నాప్కిన్ డిస్ట్రాయర్‌లను ఉచితంగా అందిస్తోం దని ఆ సంస్థ వ్యవస్థాపకురాలు, సీఈఓ శైల తాలూరి తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ ఎండీ సంధ్య గొల్లమూడి, డైరెక్టర్ సుజాతతో కలిసి ఆమె సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై పరిశీలించేందుకు తాము ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లగా బాలికలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో బాలికల సంఖ్య ఎక్కువగా ఉండటం, ఉన్నత తరగతుల్లో వారి సంఖ్య తక్కువగా ఉండడంపై ఆరా తీయగా నెలసరి సమస్య ప్రధాన కారణంగా తేలిందన్నారు. దీనివల్ల పేద బాలికలు పాఠశాలకు దూరంగా ఉంటున్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాయాలతో పాటు నాప్కిన్ల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. స్వయంగా వెండింగ్ మిషన్, నాప్కిన్ డిస్ట్రాయర్ యంత్రాలను ప్రదర్శించడమే కాకుండా అవి ఎలా పనిచేస్తాయో వివరిస్తున్నామని తెలిపారు. కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లో తక్కువ ధరకే నాప్కిన్ల తయారీ కేంద్రాన్ని ప్రారంభించామని, వీటిని అనాథ మానసిక వికలాంగులు, వీధిపేదలు తయారు చేసేలా శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. త్వరలోనే మహబూబ్‌నగర్ జిల్లా వల్లభరావుపల్లిలో ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతుల భార్యలు నిర్వహించేలా మరో తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 12 వేల మంది బాలికలకు సేవలు కల్పించామని, 2020 నాటికి రెండున్నర లక్షల మందికి చేరువయ్యే లక్ష్యంతో సాగుతున్నట్టు శైల తెలిపారు.

దేశ ఆర్థిక ప్రగతిలో సీఏల పాత్ర కీలకం



సదస్సును ప్రారంభిస్తున్న మోహన్‌రెడ్డి

గచ్చిబౌలి: దేశ ప్రగతిలో చార్టర్డ్ అకౌంటెంట్ల పాత్ర కీలమని సైయెంట్ వ్యవస్థాపక ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బి.వి.ఆర్.మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో ఇకాయ్(ఐసీఏఐ) హైదరాబాద్ బ్రాంచ్, సౌత్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్ స్టూడెంట్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సీఏలకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. టెక్నాలజీ వినియోగంతో సీఏలకు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని, వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల పట్ల సీఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాన్ఫరెన్స్ డైరెక్టర్ ఐసీఏఐ మాజీ చైర్మన్ ఎం.దేవరాజ రెడ్డి మాట్లాడుతూ.. సీఏలకు క్లాస్‌లో టీచింగ్ ఉండదని, ప్రాక్టికల్‌గానే నేర్చుకోవాలన్నారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ అతుల్ గుప్తా మాట్లాడుతూ.. ఇకాయ్(ఐసీఏఐ)లో దేశ వ్యాప్తంగా 8.60 లక్షల విద్యార్థులున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శైలజ కిరణ్, ఎస్ఐఆర్‌సీ ఆఫ్ ఐసీఏఐ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ చెంగల్‌రెడ్డి , వైస్ చైర్మన్ అడుసుమిల్లి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

ముషీరాబాద్: హింసను ప్రేరేపించే నాయకత్వాన్ని మాదిగజాతి ఏనా డో మరచిపోయిందని, నేడు వి ద్య, అభివృద్ధి, ఓటు చైతన్యం క ల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని టీఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. శుక్రవారం విద్యానగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో జన్ను కనకరాజు మాదిగ, సురేందర్ మాదిగతో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 6, 7తేదీల్లో నాగార్జునసాగర్‌లో దాదాపు 2 వేల మంది ముఖ్య నాయకులతో మాదిగలకు రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ తరగతుల్లో గద్దర్, కె.శ్రీనివాస్, డాక్టర్ కొల్లూరి చిరంజీవి, అల్లం నారాయణ, వైకే. కృపాకర్ మాదిగ, కోప్రా, జూపాక సుభద్ర తదితరులు పాల్గొంటారన్నారు.

మహిళా కార్యకర్తలే బీజేపీకి బలం



మాట్లాడుతున్న జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయ రహత్కర్

భాగ్యనగర్‌కాలనీ: బీజేపీని రాష్ట్రంలో క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత మహిళలపై ఉందని ఆ పార్టీ జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయ రహత్కర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కూకట్‌పల్లి సర్కిల్ హోటల్ వన్ ప్లేస్‌లో నిర్వహించిన రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో మోదీ నాయకత్వంలో పారదర్శకమైన పాలనను అందిస్తున్నామన్నారు. పార్టీకి 19 రాష్ట్రాల్లో 3.5 కోట్ల మంది మహిళా సభ్యత్వం ఉందని ఆమె తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. భగవంతుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను తెలంగాణలో అమలు చేస్తూ తామే అన్ని చేస్తున్నట్లుగా కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచందర్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆకుల విజయ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

తెల్లకారులో నల్లమందు!

- సిటీలో ఓపియం విక్రయానికి యత్నం
- నలుగురు నిందితుల అరెస్టు
- ఐదు కేజీల నల్లమందు స్వాధీనం

సాక్షి, సిటీబ్యూరో: ఏపీలోని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుంచి నల్లమందును (ఓపియం) తీసుకువచ్చి నగరంలో విక్రయించేందుకు ప్రయత్నించిన ముఠాను పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ గ్యాంగ్ తెల్లరంగు వోక్స్‌వ్యాగన్ కారులో నల్లమందు ఉంచి విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకున్నారు. ఐదుగురు నిందితుల్లో నలుగురిని అరెస్టు చేశామని, వీరి నుంచి రూ.20 లక్షల విలువైన ఐదు కేజీల ఓపియం స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ రాధాకిషన్‌రావు శుక్రవారం వెల్లడించారు.

‘రియల్’ వ్యాపారంలో లింకు...

అదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట్‌కు చెందిన మహ్మద్ మసూద్ అహ్మద్ అలియాస్ సీఎం ప్రస్తుతం టోలిచౌకిలోని ఎండీ లైన్స్‌లో నివసిస్తున్నాడు. వృత్తిరీత్యా కారుడ్రైవరైన అతను రియల్‌ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడికి ఎమ్మిగనూరు నుంచి వచ్చి ముషీరాబాద్‌లో ఉంటున్న రియల్టర్ సత్యానంద్ వర్ధన్ అలియాస్ సత్యంతో పరిచయం ఏర్పడింది. రెండు నెలల క్రితం తన వద్ద ఐదు కేజీల నల్లమందు ఉందని చెప్పిన సత్యం... హైదరాబాద్‌లో ఉండే రాజస్థానీయులు దీనిని



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాధాకిషన్‌రావు

ఎక్కువగా వాడతారని, వారికి విక్రయించాలంటూ సూచించాడు. అందుకు సీఎం అంగీకరించడంతో ఓపియం తీసుకువచ్చి అతడికి రూ.4 లక్షలకు విక్రయించాడు.

మరో ముగ్గురితో కలిసి...

నల్లమందును ఖరీదు చేసే కస్టమర్లను తీసుకువచ్చే బాధ్యతను సీఎం తన స్నేహితుడైన టోలిచౌకి వాసి ఆరిఫ్ ఖాన్‌ను అప్పగించాడు. బహిరంగ మార్కెట్‌లో రూ.20 లక్షల విలువైన సరుకును విక్రయిస్తే రూ.50 వేలు కమీషన్ ఇస్తానంటూ ఆఫర్ చేశాడు. దీంతో ఆరిఫ్ తన సోదరుడైన షేక్ తాజ్‌కు విషయం చెప్పి... అతడిని సీఎంకు పరిచయం చేయగా, తాజ్‌కు రూ.50 వేల కమీషన్ ఇస్తానని చెప్పిన సీఎం కస్టమర్లను వెతకమని పురమాయించాడు. ఆరిఫ్ గతంలో ఓ క్యాబ్ సంస్థకు కారును నడిపిన సమయంలో తన వద్ద డ్రైవర్‌గా పని చేసిన సయ్యద్ హష్మిహుస్సేన్‌ను సైతం ఈ ‘రొంపి’లోకి లాగాడు. రూ.20 వేల కమీషన్‌తో కస్టమర్లను తీసుకువచ్చే బాధ్యతలు చేపట్టాడు. హష్మి ప్రస్తుతం వోక్స్‌వ్యాగన్ కారుకు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు.

టోలిచౌకిలో వేచి ఉండగా...

వీరు ఎవరికి వారుగా ఓపియం ఖరీదు చేసే కస్టమర్ల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. అప్పుడప్పుడూ నలుగురూ కలిసి తెల్లరంగు వోక్స్‌వ్యాగన్ కారులో నల్లమందు పెట్టుకుని ‘వినియోగదారుల’ కోసం వెతికేవారు. ఇందులో భాగంగా శుక్రవారం టోలిచౌకి ప్రాంతంలో కారులో సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లు నేతృత్వంలో ఎస్సైలు పి.మల్లికార్జున్, ఎం.ప్రభాకర్‌రెడ్డి, వి.కిషోర్, ఎల్.భాస్కర్‌రెడ్డి వలపన్ని పట్టుకున్నారు. వీరి నుంచి ఓపియంతో పాటు కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసును గోల్కొండ పోలీసులకు అప్పగించారు.

నల్లమందు నుంచే హెరాయిన్

గసగసాల మొక్క కాయల నుంచి వచ్చే జిరుగులాంటి పదార్థమే నల్లమందు. దీనిని పూర్తిస్థాయిలో ప్రాసెసింగ్ చేస్తే హెరాయిన్ తయారవుతుంది. ఈ ఐదు కేజీల ఓపియం నుంచి 300 గ్రాముల హెరాయిన్ తయారు చేయవచ్చు. సిటీలో మరికొన్ని ముఠాలు డ్రగ్స్ దందాలు చేస్తున్నట్లు, మాదకద్రవాలు వినియోగంలో ఉన్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలు వారి కోసం గాలిస్తున్నాయి. సిటీలో ఎవరు ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నా పట్టుకుంటాం. సత్యం చిక్కితే వీరి నుంచి స్వాధీనం చేసుకున్న ఓపియం ఎక్కడ నుంచి వచ్చిందో వెల్లడవుతుంది. అతడి కోసం గాలిస్తున్నాం.

–పి.రాధాకిషన్‌రావు, టాస్క్‌ఫోర్స్ డీసీపీ

కారులో ఉన్న నగదు బ్యాగ్ మాయం

కేపీహెచ్‌బీకాలనీ: బ్యాంకులో నగదు డ్రా చేసి బ్యాగును కారులో ఉంచి స్నేహితుడితో మాట్లాడుతుండగా కారు అద్దాలు పగలగొట్టి బ్యాగ్ దొంగిలించి పరారైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... నిజాంపేట్‌కు చెందిన రామసుబ్బారెడ్డి గురువారం స్థానిక కరూర్ వైశ్యా బ్యాంక్‌లో రూ.5 లక్షలు డ్రా చేసుకుని సర్దార్ పటేల్ నగర్ వెళుతుండగా దారిలో స్నేహితుడు కలవడంతో కారును పార్కు చేసి రోడ్డు దాటి స్నేహితుడితో మాట్లాడుతుండగా కారు అద్దాలు పగుల గొట్టి కారులో ఉన్న నగదు బ్యాగును ఎత్తుకెళ్లారు. బ్యాగులో చెక్ బుక్‌లు, కొన్ని డాక్యుమెంట్లు ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లైంగిక దాడి కేసులో ఆటో డ్రైవర్‌కు జీవిత ఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు: ఓ మూగ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితునికి జీవితఖైదుతో పాటు రూ. 5 వేల జరిమానా విధిస్తూ సైబరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి శుక్రవారం తీర్పు చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావుల వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. రాజేంద్రనగర్‌కు చెందిన మూగ బాలిక స్థానికంగా భిక్షాటన చేస్తూ జీవనం సాగించేది. 2015 జూన్, 29న ఆర్షమహల్ ఈద్గా ప్రాంతంలో భిక్షాటన చేసుకుని ఇంటికి వస్తుండగా అదే ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ జాఫరుద్దీన్ ఆమెను బలవంతంగా ఆటోలో లింగన్నగుట్ట ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో అభియోగపత్రం నమోదు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన సైబరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్‌ సునీత పై విధంగా తీర్పు చెప్పారు.

సీఎంకు ‘బ్రాహ్మణ మిత్ర’ అవార్డు

హిమాయత్‌నగర్: తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తుందని ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ప్రదీప్‌జియోతి అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని కుబేరటవర్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో బ్రాహ్మణులు మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు గాను ముఖ్యమంత్రిని కలిసి ఆయనకు బ్రాహ్మణ మిత్ర అవార్డును అందచేసి ఘనంగా సత్కరిస్తామన్నారు. ఈ నెల 6న కుబేరా ప్యాలెస్‌లో ఆల్‌ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ సలహాదారుడు కోట శంకర్‌శర్మ, రాష్ట్ర అధ్యక్షులు వి.జగన్‌మోహన్‌శర్మ, ప్రధాన కార్యదర్శి బి.హనుమంతచారి, కోశాధికారి రామగిరిశర్మ, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

‘సాక్షి టీవీ’ న్యూస్ రీడర్ హరికృష్ణకు స్వర్ణ పతకం

వివేక్‌నగర్: టీవీలో వార్తలు చదివే వారికి భాషపై సాధికారితతోపాటు, స్పష్టమైన ఉచ్చారణ, సమయస్ఫూర్తి ముఖ్యమని వక్తలు అన్నారు. ఆరాధన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయ గానసభలో పలు టీవీ ఛానల్స్‌కు చెందిన టీవీ న్యూస్ రీడర్లు, వాయిస్ ఓవర్‌లకు స్వర్ణ పతకాలు, ఉత్తమ న్యూస్ రీడర్స్‌కు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. సాక్షి టీవీ సీనియర్ న్యూస్ రీడర్ హరికృష్ణకు కోట విజయలక్ష్మి స్వర్ణ పతకాన్ని అందజేసి సత్కరించారు. సాక్షి న్యూస్‌రీడర్ నరేష్‌ను ఉత్తమ న్యూస్ రీడర్‌గా సత్కరించారు. కార్యక్రమంలో అప్పిలేట్





హరికృష్ణ, నరేష్‌లను సత్కరిస్తున్న అతిథులు

ట్రిబ్యునల్ చైర్‌పర్సన్ జిల్లా జడ్జి రాధారాణి, సి.ఎల్.ఎన్.గాంధి, డి.ఎం.కె.రంగారెడ్డి, జి.హనుమంతరావు, చిల్లా రాజశేఖరరెడ్డి, లోకం కృష్ణయ్య, గుదిబండి వెంకట రెడ్డి, జయప్రకాశ రెడ్డి, ఆర్.భగవాన్, శైలజ, కాచం సత్యానారాయణ గుప్తా, కొత్త కృష్ణవేణి, న్యూస్ రీడర్ కోట విజయలక్ష్మి, అల్పనా చౌదరి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు గాయకులు రమణ, టి.లలిత, టి.వి.రావు సినీ గీతాలు ఆలపించారు.

‘గజల్ శ్రీనివాస్‌ను సామాజిక బహిష్కరణ చేయాలి’

సుల్తాన్‌బజార్: ఓ మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించి, అతడిని సామాజికంగా బహిష్కరించాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాల కళాసంస్థలు, కళాకారులు అన్నారు. శుక్రవారం హైదర్‌గూడ ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనందలహరి సాంస్కృతికి సంస్థ రాష్ట్ర కన్వీనర్ మల్లం రమేష్ మాట్లాడుతూ. గజల్ శ్రీనివాస్ అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతూ కళారంగాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవి కంటూ సాయన్న, చల్ల సరోజినిదేవి, సీనియర్ నటి ఆనందలక్ష్మి, రామడుగు వాసంతి, మోహన్‌కుమార్ గాంధీ, మిమిక్రి కళాకారులు రాంబాబు, జానపద నాయకులు బాలస్వామి, సాయిబాబా పాల్గొన్నారు.

వంద ఇళ్లు చక్కబెట్టింది

- పనిమనిషిగా చేరి చోరీలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్
- 100కు పైగా చోరీలు
- 14 కేసులు గుర్తింపు

మారేడుపల్లి: సంపన్న వర్గాలకు చెందిన వృద్ధుల ఇల్లను ఎంచుకుని పనిమనిషిగా చేరి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర మహిళా దొంగను నార్త్‌జోన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీసీపీ సుమతి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.... తమిళనాడు రాష్ట్రం తిరునన్నమలై అన్నయ్‌నగర్‌కు చెందిన శాంతి అలియాస్ లక్ష్మి అలియాస్ పార్వతి, అలియాస్ రాణి, అలియాస్ జ్యోతి అలియాస్ సుమిత్ర భర్తతో విడిపోయి 2011లో సికింద్రాబాద్ మారేడుపల్లికి చేరుకుంది. కొన్ని రోజుల పాటు నమ్మకంగా ఇళ్లల్లో బుద్ధిగా పని చేస్తూ యజమానుల నమ్మకాన్ని సంపాదించుకునేది. అనంతరం దొరికిన వస్తువులను ఎత్తుకెళ్లి పని మానేసేది. కేవలం తమిళంలో మాట్లాడే సంపన్న వయోవృద్ధుల ఇళ్లను మాత్రమే టార్గెట్ చేసుకునేది. ఇలా కార్ఖానా, బోయిన్‌పల్లి, రాంగోపాల్‌పేట్, హుమాయూన్‌నగర్, మారేడుపల్లి, పంజాగుట్ట తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో దాదాపు వందకు పైగా చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. అయితే



స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

ఫిర్యాదు చేసేందుకు బాధితులు ముందుకు రాకపోవడం, మరికొందరు విదేశాల్లో ఉండడంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదన్నారు. కార్ఖానాకు చెందిన సురేష్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నామని, కేవలం 14 కేసుల్లో మాత్రమే ఆమెను నిందితురాలిగా గుర్తించినట్లు తెలిపారు. ఆమె నుంచి రూ.25 లక్షల విలువైన 750 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.


చోరీ సొత్తుతో...

నిందితురాలు శాంతి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు చెన్నయ్‌లో బీపీఏ చదువుతుండగా, కుమార్తెను ఎంసీజే చదువుతోంది. గత ఏడేళ్లుగా నగరంలో పలు ప్రాంతాల్లో ఇళ్లల్లో పనిమనిషిగా చేరి అదే ఇంట్లో నివాసముంటూ చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారింది. నిందితురాలి గుర్తించి ఇళ్ల యజమానులకు ఎలాంటి వివరాలు తెలియకపోవడంతో ఆమె ఆచూకీ కొనుగొనడంలో పోలీసులు విఫలమయ్యారు. తన చోరీల విషయం కుమారుడు, కుమార్తెకు తెలియకుండా జాగ్రత్తపడుతూనే వారి చదువుకు కావాల్సిన డబ్బును ఎప్పటికప్పుడు అందజేసేది. సీసీ కెమెరాల్లో లభించిన ఆధారాలతో శాంతిని గుర్తించేందుకు ప్రయత్నించిన పోలీసులు ఆమె ఆస్పత్రిలో ఆశ్రయం పొందడంతో గుర్తించడంలో విఫలమయ్యారు. శుక్రవారం అనుమానాస్పదంగా కనిపించిన ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలు అంగీకరించింది. నిందితురాలిపై పీడీయాక్టును నమోదు చేయనున్నట్లు డీసీపీ సుమతి తెలిపారు. సమావేశంలో కార్ఖానా ఏసీపీ వినోద్‌కుమార్, డీఐ రవి పలువురు పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్
శనివారం | జనవరి | 6 | 2018

మేడ్చల్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
మేడ్చల్: 98491 37477
మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565
ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133
శామీర్‌పేట్: 96669 22234
జవహర్‌నగర్: 97053 47206



కొనసాగుతున్న రెడ్‌మార్క్ స్థలాల రీ సర్వే

ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: కాప్రా తహసీల్దార్

జవహర్‌నగర్: పేద ప్రజలకు న్యాయం చేయడానికే జవహర్‌నగర్‌లో 249 రెడ్‌మార్క్ స్థలాలో రీ సర్వే చేస్తున్నట్లు కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రెండో రోజు శ్రీరాంనగర్, శివాజీనగర్ కాలనీలలో రీ సర్వే కొనసాగింది. జవహర్‌నగర్‌లోని 249 రెడ్‌మార్క్ స్థలాలకు గాను ఇప్పటి వరకు 60 రెడ్‌మార్క్‌లను గుర్తించామని తహసీల్దార్ తెలిపారు. మరో నాలుగు రోజుల్లో సర్వే పూర్తి చేసి నివేదికను జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి అందజేస్తామన్నారు. ప్రజలు ఎలాంటి వందంతులను నమ్మొద్దన్నారు.



శివాజీనగర్‌లో రీ-సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

రోడ్డు విస్తరణ పూర్తయ్యేనా..?

- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్డు విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం
- అడ్డుగా ఉన్న స్తంభాలను తొలగించకుండా రోడ్డు మధ్యలోనే వదిలేసిన వైనం
- పొలాల సమీపంలో కల్వర్టులు నిర్మించాలని రైతుల డిమాండ్
- పట్టించుకోని సంబంధిత అధికారులు



రోడ్డు మధ్యలో వదిలేసిన భారీ పైప్





రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

శామీర్‌పేట్: శామీర్‌పేట నుంచి ఉషార్‌పల్లి వరకు రూ.16 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్ల అలసత్వం కారణంగా తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం పరుగులు పెడుతుంటే అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. ఉషార్‌పల్లి, ఉద్దమర్రి, ఆద్రాస్‌పల్లి, పొన్నాల్, బొమ్మరాశిపేట్ గ్రామాల నుంచి నగరానికి నిత్యం వేల సంఖ్యలో చిరు ఉద్యోగులు, గ్రామాల్లో పండించే పంటలను రైతులు నగరానికి చేరవేస్తుంటారు. ఈ రోడ్డు నిర్మాణం ఆలస్యం అవుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణీకులు తెలుపుతున్నారు. కల్వర్టుల నిర్మాణానికి ఉపయోగించిన భారీ పైపులు పనులు పూర్తి అయినా వాటిని రోడ్డు మధ్యలోనే వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి పనులు వేగవంతం చేయాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

కల్వర్టులు నిర్మించాలి



రోడ్డు విస్తరణలో మా పొలాలు క్రిందకి అయ్యాయి. ఒక వేల పొలాల సమీపంలో కల్వర్టు నిర్మించకపోతే అత్వెల్లి చెరువు నిండి అలుగు పారి మా పొలాలు నీట మునుగుతాయి. సమీపంలో కల్వర్టు నిర్మించాలని కాంట్రాక్టర్‌లకు, అధికారులకు విన్నవించినా నిర్మించడంలేదు. అవసరం లేని చోట కల్వర్టులు నిర్మిస్తూ ప్రజాధనం వృథా చేస్తున్నారు. అధికారులు స్పందించి మా పొలాలు నీట మునగకుండా కల్వర్టు నిర్మించాలని కోరుతున్నాం.

– పోతారం కుమార్, ఉద్దమర్రి గ్రామ రైతు

నిత్యం ప్రమాదాలే...



నేను తూంకుంటలో పనికి రోజూ ఇదే రోడ్డులో ప్రయాణిస్తుంటా. రోడ్డుపై వాహనం వెళ్లిందంటే దుమ్ము లేవడంతో వెనక ఉండే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కంకర ఉండటంతో ద్విచక్ర వాహనాలు జారిపడుతున్నాయి. రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభాలు తొలగించకపోవడంతో రాత్రి సమయాల్లో అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

– వెంకటేష్, ప్రయాణికుడు

సమస్యలు పరిష్కరిస్తాం

వివరాలు తెలుసుకొని కల్వర్టుల నిర్మాణానికి చర్యలు చేపడతాం. రోడ్డు పూర్తి అయ్యేలోపు కల్వర్టు నిర్మిస్తాం. విద్యుత్ స్తంభాలు తొలగించుటకు సంబంధిత శాఖ అధికారులను ఎస్టిమేషన్ కోరాం. త్వరలోనే వాటిని కూడా తొలగించడానికి చర్యలు తీసుకుంటాం

– శంకర్ జేఈ, శామీర్‌పేట

ప్రారంభమైన జాతీయ సాంకేతిక సదస్సు



సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి, నర్సింహరెడ్డి

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని నల్లా నర్సింహరెడ్డి కళాశాలలో రెండు రోజుల పాటు జరుగనున్న జాతీయ విద్యార్థుల సాంకేతిక సదస్సును జేఎన్టీయూ ఉప కులపతి వేణుగోపాల్‌రెడ్డి, జగదీష్, సునితారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి జాతీయ సాంకేతిక సదస్సులను నిర్వహించాలన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్స్, క్విజ్, సాఫ్ట్‌వేర్ సీ పోగ్రామింగ్ కాంటెస్ట్ తదితర కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత నల్లా నర్సింహరెడ్డి, డైరెక్టర్ కృష్టారెడ్డి, ప్రిన్సిపల్ జనార్దన్‌రాజు, పలు బ్రాంచ్‌ల హెచ్‌ఓడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



జ్యోతికాలనీలో స్థానికులకు ఎనర్జీ పౌడర్‌ను పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

జవహర్‌నగర్: మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సొసైటీ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్ పవర్ ఎలివేషన్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రసిడెంట్ రొయ్యూరు అన్నారు. శుక్రవారం జ్యోతికాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లయన్స్‌క్లబ్ ఇంటర్‌నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో పలు కాలనీవాసులకు ఎనర్జీ పౌడర్ (టాంగ్)ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, లయన్స్ క్లబ్ సభ్యులు ఇన్నారెడ్డి, కృష్ణారెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు స్వెటర్ల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేస్తున్న జంగయ్య

కీసర:

కీసర గ్రామ పంచాయతీకి చెందిన 32 మంది పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం గ్రామ ఎంపీటీసీ సభ్యుడు మచ్చాని జంగయ్యయాదవ్ స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సభ్యుడు రమేష్‌గుప్తా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ మేడిపల్లి మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో శనివారం 104 వైద్యసేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

నేడు ప్రమాణ స్వీకారోత్సవం

కీసర: జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్‌గా తటాకం రమేశ్ ఈనెల 6న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నర్సింహమూర్తి తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు దేవాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, ట్రస్టు సభ్యులు హాజరుకావాలన్నారు.

ఎంపీటీసీ, వార్డు సభ్యులకు హైకోర్టు నోటీసలు

మేడ్చల్: పన్నులు చెల్లించని గుండ్లపోచంపల్లి ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేయాలని గ్రామ సర్పంచ్ ఈశ్వర్ జిల్లా పంచాయతీ అధికారులు కోరినా పట్టించుకోలేదు. దీంతో ఆయన వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో గ్రామానికి చెందిన ఎంపీటీసీలకు, వార్డు సభ్యులకు హైకోర్టు నోటసులు జారీ చేసింది. ఎంపీటీసీ సభ్యులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపసర్పంచ్ దేవేందర్ ముదిరాజ్, వార్డు సభ్యులు చిన్న కృష్ణ, విజయారెడ్డి, అనిల్‌కూమార్, పోచమ్మ, అరుణలకు నోటీసులు జారీ అయ్యాయి.

7న మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం

మేడ్చల్: ఈనెల 7వ తేదిన మండల మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు ఎం.ఈశ్వరయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి ఆకుల సురేష్‌పటేల్ తెలిపారు. పట్టణంలోని ఓం శివసాయి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమ్మేళనంకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ హాజరవుతారని చెప్పారు. మండల మున్నూరుకాపులు అందరూ హాజరుకావాలని కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

నియామకం



నియామక పత్రం అందుకుంటున్న ఆంజనేయులుగౌడ్

ఘట్‌కేసర్‌టౌన్: బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఘట్‌కేసర్‌కు చెందిన గుండ్ల ఆంజనేయులుగౌడ్ నియమితులయ్యారు. నగరంలోని ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహయాదవ్, ఉపాధ్యక్షుడు సదానంద్‌ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆంజనేయలుగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి బాధ్యతలను అప్పగించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నీలకంఠరాజు, కాలేరు రామోజీ, రాములు, నర్సింగ్‌రావ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

కీసర: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై కీసర మీదుగా ఈసీఐఎల్ వెళ్తుండగా కీసర చర్చ్ సమీపంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్టుకు ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన భాస్కర్‌రెడ్డిని 108లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర పోలీసులు తెలిపారు.

వంద శాతం అక్షరాస్యత సాధించాలి



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌటిల్యారెడ్డి

శామీర్‌పేట్: నిరక్ష్యరాసులు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని డీఆర్‌డీఏ పీడీ కౌటిల్యారెడ్డి గ్రామ కోఆర్డినేటర్లకు సూచించారు. శుక్రవారం సాక్షరభారత్ అభ్యాసకులకు పాఠ్యపుస్తకల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని సీఎం దత్తత గ్రామమైన మూడుచింతలపల్లి గ్రామంలో పర్యటించారు. వయోజన విద్యా కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జ్యోతి, సెక్రటరీ బాలకిషన్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ఘట్‌కేసర్‌టౌన్: మండలంలోని కాచివానిసింగారం, నారపల్లి, కొర్రెముల్, పోచారం తదితర గ్రామాల్లో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ, శ్మశానవాటిక ప్రహరీ, నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మినరల్ వాటర్ ప్లాంట్ పనులకు శుక్రవారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు టీఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామన్నారు. హామీవ్వని మిషన్ కాకతీయ, వాటర్‌గ్రిడ్ భగీరథ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, జెడ్పీటీసీ సంజీవరెడ్డి, సర్పంచ్‌లు నాగరాజు, లక్ష్మీనారయణ, జాదవ్ శేషారావ్, పావని, విత్తన సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రేసు లక్ష్మారెడ్డి, స్వామికురుమ, కొండల్‌రెడ్డి, కుమార్‌ముదిరాజ్, ఎంపీటీసీలు మంకర రవి, మమతరాణి, రమేష్, ఎంపీడీఓ అరుణరెడ్డి, మండల విస్తరణ అధికారి సునంద, తదితరులు పాల్గొన్నారు.

సేల్స్‌ఫోర్స్ సర్టిఫికెట్‌తో ఉద్యోగ అవకాశాలు



సేల్స్‌ఫోర్స్ సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్స్

ఘట్‌కేసర్‌టౌన్: సేల్స్ ఫోర్స్ సర్టిఫికెట్‌తో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయని డిప్యూటీ డైరెక్టర్ జి.విష్ణుమూర్తి, డైరెక్టర్ కేవీఎస్ రావు అన్నారు. అనూరాగ్ విద్యాసంస్థలో జరిగిన సేల్స్ ఫోర్స్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన 61 మంది విద్యార్థులకు సూపర్ బ్యాడ్జీలు, సర్టిఫికెట్లను అందజేశారు. సేల్స్‌ఫోర్స్‌లో మనీష్‌శర్మ శిక్షణ ఇవ్వగా రవీంద్రనాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి



ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్‌టౌన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఉద్యమాల పేరుతో గద్దెనెక్కిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పట్టించుకోవడం లేదన్నారు. దీంతో చదువు పూర్తి అయినా ఫీజులు చెల్లించలేదనే కారణంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, వినోద్, నాగజ్యోతి, రాజు, సాయి, హరి, అరవింద్, పవన్, రాము, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

395 గ్రాముల గంజాయి స్వాధీనం



నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఒరిస్సా రాష్ట్రానికి చెందిన హేమంత్‌చంపతీ(51) మేడ్చల్ పారిశ్రామికవాడలోని టిన్ సిటీ కాస్టిక్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తూ కంపెనీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. అదే కంపెనీలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్న బీరేందర్ మేడ్చల్ పట్టణంలోని ఉమానగర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా వీరిద్దరు నగరంలోని పాతబస్తీలో గంజాయి కొనుగోలు చేసి మేడ్చల్‌లో విక్రయిస్తున్నారు. సమాచారం రావడంతో మేడ్చల్ పోలీసులు గురువారం మధ్యాహ్నం మేడ్చల్ చెక్‌పోస్ట్‌లోని గోయల్ పెట్రోల్ బంక్ సమీపంలో హేమంత్‌ను పట్టుకోగా బీరేందర్ అప్పటికే పరారయ్యాడు. నిందితుడి వద్ద నుంచి 397 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న బీరేందర్ కోసం తమ సిబ్బంది గాలిస్తున్నారని మేడ్చల్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల మౌన దీక్ష



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మేడ్చల్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ కేంద్ర కార్యాలయంలో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఆయన అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల బట్టలు కట్టుకుని, నల్లబ్యాడ్జీలతో మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరుశరాం, భానుచందర్, బాల నర్సింహ, రమేష్, సుధాకర్, నర్సింగ్, స్వామి పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గ్రీటింగ్ కార్డుల పంపిణీ



గ్రీటింగ్ కార్డులు అందజేస్తున్న శ్రావణి

మేడ్చల్: మండల ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కళాశాలల్లో విద్యార్థులు శుక్రవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రూపొందించిన గ్రీటింగ్ కార్డులను ఒకరికొకరు పంచుకుని విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరేష్, సద్దాం, శ్రావణి నాయకులు పూర్ణచంద్, పల్లవి, జంపం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
శివ 9912220387

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

Education

■ 2సం॥రాల B.Ed సీటు కొరకు కేవలం రూ.25,000 మాత్రమే D.Ed (TTC) కేవలం 35,000 మాత్రమే సంప్ర॥ 9000071144, 9908804343, 9059143961. [C-885385]

■ **Winter Offer: Ms-Office - 499/-, ADV-**Excel - 999/-, Spoken English, Tally Erp9 Classes Starts from Monday - Ameerpet. 7799022867/9849702867 [H-695140]

■ **PhD Admissions @ Career Point University,** Entrance Exam on 7th Jan 2018, Contact #222, Down Town Mall, Lakidikapul, Besides Lotus Hospital, Hyderabad, call 8179947056 [K-8788]

■ **Direct 10th, Inter, One Sitting, BA, B.Com,** B.Sc, BBA, MA, M.Com, M.Sc, B.Tech, M.Tech, UGC Recoginised Universities. Cont Admission Guru. 9676838726, 9121572861 [HA-3819]

■ **PhD Admissions @ Career Point University,** Entrance Exam on 7th Jan 2018, Contact #222, Down Town Mall, Lakidikapul, Besides Lotus Hospital, Hyderabad, call 8179947056 [K-8788]

SPOKEN ENGLISH

■ ఎన్నో ఇనిస్టిట్యూట్‌లలో నేర్చుకున్నప్పటికి ఇంగ్లీషులో మాట్లాడలేకపోతున్నారా? ఎవ్వరికైనా (0-9) ఫార్ములా ద్వారా మీ ఇంటి వద్దనే నేర్పించి ధారళంగా మాట్లాడించగలము ఫోన్: 8341863221 [H-694895]

Goods

PACKERS & MOVERS

■ **S.S.S.ప్యాకర్స్&మూవర్స్ లోకల్,ఆల్ ఇండి**యా D2D. DSNR, Uppal, V.Puram 9032028929, Sec, ECIL:9394428929, KP, M.P.: 9391072529, VJA, GNT, VIZ,CHE,BNG. [H-684106]

■ **Sri Siri Packers & Movers H.O:** Vishakapatnam B.O: Hyderabad Rajamundry, VJA, Guntur, Pune, Mumbai, Chen, Bng. Ph: 9391237185, 9666481748. [H-684125]

Services

FOR SALE

■ రుద్ర ఎలక్ట్రానిక్స్. **LED, LCD,** TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph:9642592872, 8008833050 [H-695928]

■ **LED TV కొనబడును** EMI క్రెడిట్ కార్డుపై వెంటనే లైన్ కలర్ జిరాక్స్ మిషను కెనాన్ జిరాక్స్ మిషన్ ఆఫీసు టేబులు మరియు AC అమ్మబడును. ఫోన్: 9701559955. [H-695593]

ASTROLOGY

■ **శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీ పండిత్ T.R. శాస్త్రిగారు** ప్రఖ్యాత జోతిష్యులు శ్రీహనుమాన్ ఉపాసకులు గత 30సం॥లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీజీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం, వాస్తు దోషం, ఆరోగ్యం, ప్రేమ వివాహం మొ॥ స్త్రీ పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారం. ఫ్లాట్ నెం. 203, కింగ్స్ రెసిడెన్సీ Opp:శ్రీ వెంకటేశ్వర స్వామిగుడి, శ్రీనగర్‌కాలనీ. 040-48541004, 8296664051. [HA-178]

■ **BABA JALAL SHAH వ్యాపార నష్టం,** ఉద్యోగం, సంతానం, విద్య, విదేశీయానం, స్త్రీ/పురుషుల ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం. ఫోన్: 8968738377. [H-694938]

■ **శ్రీవైష్ణవిదేవి జ్యోతిష్యాలయం,విద్వాన్ పండిత్** శ్రీగురుప్రసాద్ మీ హస్తరేఖలు, జాతక, ముఖలక్షణము చూసి జాతకము, భవిష్యత్తు తెల్పగలరు. విద్య, ఉద్యోగము, వివాహ, భార్యాభర్త ల కలహాలు, లవ్, మ్యారేజ్, విదేశీయానం, స్త్రీ, పురుషుల సమస్యలకు 9 రోజులలో వెంటనే 100% పరిష్కారం. ఇంటి అడ్రస్సు దుర్గనగర్ కాలని, హైద్రాబాద్ సెంట్రల్ వెనుక, పంజగుట్ట, వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్డు. ఫోన్: 9908547010. [H-694939]

BEAUTY CARE

■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్‌బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్, స్త్రీల చెస్ట్‌ఫిట్ ఆయిల్స్ (450/-) బ్యూటీ ప్రొడెక్ట్స్ కొరకు: 7901016209. [T-941801]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ **మీ బంగారం బ్యాంకులో గానీ, ప్రైవేట్** సంస్థలు, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్: 8374714873 [H-684018]

■ **మీ బంగారం తాకట్టు ఉన్నచో మా** డబ్బుతో విడిపించి తిరిగి డబ్బు సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును. వెంటనే డబ్బు చెల్లించబడును. ఫోన్: 9133914499, 9133914455. [H-684216]

■ **మీ బంగారం బ్యాంకుల్లో గాని** ఏ ఇతర సంస్థల్లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9550961658. [H-695768]

■ **బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-695769]

■ **మీ బంగారం బ్యాంకుల్లో గాని, ఏ ఇతర** షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో తాకట్టులో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8008244760. [HA-51445]

■ **బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టు** లో ఉన్నా మీ బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్:8501962695 [H-695927]

■ **మన ఆరోగ్యం కోసం (8.5 PH) గల Alkaline** Water ప్యూరిఫైడ్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించే సొంత వ్యాపారం కోసం ఏరియా వారీగా డీలర్స్ కావలెను. సంప్ర: 9393175179. [H-696331]

■ **బాలకృష్ణ పాన్ బ్రోకర్స్ బంగారం మీద తాకట్టు** ఇవ్వబడును. మీ బంగారం బ్యాంక్ లేదా వేరే సంస్థలో ఉన్నా కానీ ఆక్షన్‌కి వెళ్తుంటే రిలీజ్‌చేసి రీతాకట్టు చేయబడును. (షరతులు వర్తిస్తాయి). 9704517420. [H-684551]

■ **శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్: తక్కువ** పెట్టుబడి నుండి పేపర్ ప్లేట్ మిషన్స్ అమ్మబడును.రామెటీరియల్&ట్రాన్స్‌పోర్ట్‌చార్జెస్‌ఫ్రీ.5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. 8142865059 [G-676386]

■ **ధనుష్ ఎంటర్‌ప్రైజెస్ ప్లాస్టిక్ వస్తువులు తయారు** చేయు మిషన్లు అమ్మబడును. ముడి సరుకులు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. 5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Hyd.9052536119 [G-676374]

■ **SVS క్యాండిల్స్: ఉచితంగా క్యాండిల్స్ తయారు** చేయడం నేర్పించబడును. మీరు తయారు చేసిన క్యాండిల్స్‌కు బై బ్యాక్ కలదు. సంప్ర: అమీర్‌పేట్, Hyd. ✆ 9160841909 / 9100645254. [KA-8807]

■ **అగర్‌బత్తి/ ఫ్లోరిడా/ టికిలీ ప్యాకింగ్** చేస్తూ రోజూ అధిక ఆదాయం స్త్రీ/పు॥ సంపాదించుకోవచ్చు. (హోం డెలివరి), ధనశ్రీ నాంపల్లి. 9030444383, 9704086431. [H-695527]

■ **నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద** మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ **EARN Good Income / Month &** get a FREE* Biz visit to USA starting the Biz with Rs.3 Lakh once now. WhatsAPP Name to 9008026867. [H-695955]

INSURANCE

■ **గొప్ప ఆఫర్ = 1 కోటి రూ॥ల ఇన్సూరెన్స్ మొదటి** రోజు నుండి 70సం॥ల వరకు కావాలంటే18,000/- చొప్పున ప్రతి 6 నెలలకోసారి న్యూ LIC పాలసీకి కట్టాలి. కట్టిన మొత్తం ప్రీమియం లను మెచ్యూరిటీగా ఇవ్వబడును. సామ్రాట్ : 9246351657. [HA-17087]

HEALTH CARE



■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, తగ్గడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. హైదరాబాద్ : హోటల్ శ్రీ కాస్టల్స్, కామత్ హోటల్ ఎదురుగా, నాంపల్లి స్టేషన్ రోడ్, ప్రతీ నెల 7, 14, 21 తేదీల్లో మందులు. [V-647]

AYURVEDIC

■ **ఆదివాసి ఆయుర్వేద వనమూలికల** నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. దాంపత్య సమస్యలకు శక్తి కలిగించును. పురుషుల శరీరము నందు నరాలలో అతి శక్తి పెంచును వయస్సు పైబడిన వారు సైతం వాడ వచ్చును. 9030102200, 9989274075. [HA-750]

■ **అన్ని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు** వ్యాధి మూలాల చికిత్సకై కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, మధుమేహం, సెక్స్ సమస్యలు ఆయుర్వేద& హోమియోపతి చికిత్సకై సంప్ర: SHS CLINIC - 9030025858 [HA-038]

PHYSIOTHERAPY

■ **Sai Ranyatha Physiotherapy Clinic,** Home Visit Avilable. Opp. Hanuman Temple , Nizampet Village. For Apmt: 040-48526777, 9700719727. Flat 20% Off Senior Citizens. [H-694096]

HOME NEEDS



PEST CONTROL

■ **OM KSR Pest Control చెదలు ప్లైఉడ్/** డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-695635]

■ **హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని** మరకలు పడని ISI కెమికల్స్‌లతో చెదలు, బొద్దింకలను నివారించి 5 సం॥ గ్యారెంటరి ఇచ్చే సంస్థ. 9059989604, 7981533849. [HA-1457]

■ **Reddorkins Pest Control: కాక్రోచ్ జెల్** రూ.499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనెటీగలు, దోమలు. ఫోన్: 9989956152. [HA-51404]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, KOMMARAJU LAKSHMI ANUPAMA** (Old name), R/o. Flat No.B801 Sri Sairam Towers Hafeezpet Miyapur Hyd-500049, changed my name to NIMMARAJU ANUPAMA, W/o. NIMMARAJU HANUMATH KIRAN, for future records. [HA-6896]

OLD AGE HOME

■ **మదర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్** సర్వీసెస్. మా హోం నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్న వారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24గం॥ డా॥,నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపి సేవలు అందించబడును. బెడ్ పేషెంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. 9248580427, 9676335813. [HA-1141]

TOURS & TRAVELS



■ **జనవరి 19న గోవాసిటీ+కర్ణాటక 20క్షేత్రాల** ACయాత్ర, జనవరి30న శిరిడి+5జ్యోతిర్లింగాలతో 21క్షేత్రాల యాత్ర, ఫిబ్రవరి8న రామేశ్వరం+30క్షేత్రాలు లక్ష్మీటూర్స్ 98662 46466 [B-579398]

Wanted

■ **రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్** 30సం॥ అనుభవంగల ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు కావలెను. Salary/ Incentives. ఫోన్: 8340867295, 9908775666. [H-695960]

■ **జీతం: 16,500/-, స్పాట్ జాయినింగ్:** తెలుగు కాల్‌సెంటర్‌కై టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంట్‌గా కావలెను. Qly: 10th-P.G. All Areas. 7097889505, 9030627094 [H-695326]

■ **DCM, Bolero వెహికల్స్ నడుపుటకు** బ్యాడ్జి నం. హెవీ లైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాస్వలైజింగ్, రోడ్ నం.5, నాచారం. ఫోన్: 7032999117. [HA-15202]

■ **LB Nagar లో గల Mantrini Fashion నందు** సేల్స్ గాల్స్‌గా పనిచేయుటకు inter-Degree చదివిన అభ్యర్థులు కావలెను. టైం:11am-9pm జీతం: 7000-10000/- వరకు. 95810 54054 [G-676334]

■ **UBER Bike Taxi : మీ 2 వీలర్‌ని** ట్యాక్సీగా నడుపుతూ గంటకి రూ. 100/- సంపాదించండి. వెంటనే 040-39594004 పై కాల్ చేయండి. [H-679934]

■ **మేనేజర్ హోదాలో రియల్ రంగంలో** ట్రైనింగ్‌తో నేర్చుకొని ఆఫీస్ నుండి నెలకు అధిక సంపాదన కొరకు సంప్ర: 8977553388, 8143781985. [HA-2210]

■ **అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F** స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-684119]

■ **100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC** కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 10K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-695490]

■ **కొంపల్లి/ కాలేజీ క్యాంటీన్‌లో పని చేయుటకు** హెల్పర్స్ (M/F) కావలెను. ఉచిత భోజనం+ నివాస వసతితో ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 9848051423. [H-695296]

■ **మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు** (Male) కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 15,000+కమీషన్ (నో టార్గెట్) Q: 10th/ఇంటర్/డిగ్రీ/MBA పాస్/ ఫెయిల్. A: 20-30yrs. Ph: 7993757846. [H-695097]

■ **MNC, Bank లలో డైరెక్ట్ రిక్రూట్. S/W** కా॥సె॥ & 10th-P.G, M/F, తెలుగు, టె॥కా॥, రి॥నిస్ట్, అకౌంట్స్, కౌన్సిలర్స్, డే॥ఎంట్రీ, కలెక్షన్ వెరిఫి॥, పికప్స్, టీమ్ లీడర్స్, సూ॥వైజర్స్ (అన్ని ఏరియాలకు) Fresh/ Exp. Diploma/ EEE/ ECE/ ITI. ఫోన్: 7032397963, 9866687141. [HA-746]

■ **మల్టీప్లెక్స్, షాపింగ్ మాల్స్‌లో సేల్స్ బాయ్స్ &** Ltd. కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్ వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్ కా॥. జీ: 9-16వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, PF. ఫోన్:7993971744. [HA-16064]

■ **స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజి, నాదర్‌గుల్** ఆశోకలే ల్యాండ్, స్వరాజ్ మజ్దా బస్సులు నడుపుటకు హెవీ లైసెన్సు, బ్యాడ్జి నంబర్ గల డ్రైవర్లు కావలయును. IDPL, మెహిదీపట్నం, ECIL, రామంతాపూర్ JBS ప్రాంతముల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. భోజనం, PF, ESI, సదుపాయములు కలవు. ఫోన్: 9392119522, 9966631090. [HA-1594]

■ **ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు బేబి** ఆఫ్‌సెట్, డి.టి.పి ఆపరేటర్స్, బైయిండర్స్ వెంటనే కావలెను. మంచి జీతము+ రూం. సంప్ర:9000080273. [HA-4778]

■ **కూకట్‌పల్లి ఏరియాలో పని చేయుటకు మార్కెటింగ్** ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. Age: 25-32 సం॥ టూవీలర్ తప్పని సరిగా ఉండవలెను. జీ॥ 10,000/- ఇన్సెంటీవ్స్+ పెట్రోల్ అలవెన్స్. ఫోన్: 9100815098, 9502123162 [H-684302]

■ **అర్జెంటుగా సూపర్ వైజర్స్, క్యాషియర్స్,** Store incharge అకౌంట్స్, డెలివరీ బాయ్స్, ప్యాకింగ్ Scanning, సె॥గార్డ్స్ కావలెను. జీ॥ 9 to 18K All Areas. ఫోన్: 9290902902 [H-684263]

■ **జీ॥ 12000 to 20,000/- (Fixed) స్పాట్** జాయినింగ్ ప్రైవేట్ బ్యాంక్‌లలో 400 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కా॥ ఆల్ ఏరియాస్ P/F టైం Q: 10th - PG, Age: 18- 35. Ph: 9177282460, 9010129425 [HA-7145]

■ **సెక్యూరిటీ గార్డ్స్/ASOలు ప్రముఖ** హాస్పిటల్ పంజాగుట్ట, శివరాంపల్లి 9,000/- 8 గం॥/ W/o. ESI/PF ఫోన్: 9182044010/ 040-48512157 [HA-037]

■ **ప్రైవేట్ బ్యాంకు & Govt. Register Company** లలో ఖాళీ పోస్టుల కొరకు అభ్యర్థులు కావలెను. M/F జీతం: 12000/- to 20,000/-. Q: 10th to P.G. F/P, ఆల్ ఏరియాస్. 9866515853 [H-695480]

మీ వ్యాపార విస్తృతికి సాక్షి ఇస్తున్న బోనస్
Automobiles Goods Education Real Estate Services Wanted
3+3 3 ప్రకటనలకు చెల్లించండి, 3 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 6 ప్రకటనలకు రూ. 1995/- (4 లైన్లు)
ప్రతి అదనపు లైనుకు రూ. 510/-
SAKSHI MEDIA GROUP
www.sakshi.com
ఫోన్ : 9912225456
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

WANTED

■ **Hand Writing** వర్క్‌చేయుటకు స్త్రీ/ పురుషులు కావలెను. మీ పూర్తి Details Type చేయండి. మంచి జీతం కలదు. ఫోన్: 9492827042. [H-695374]

■ **MNC బ్యాంక్స్ DSA & BPO లలో** M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. 9000734626, 9951312464. [H-695770]

■ **డ్రైవర్లు కావలెను. సంప్రదించండి:** ఫోన్ నం. 8179266673. [H-694042]

■ **ఉద్యోగ అవకాశం. ప్రా॥కం॥లో Jobs. యువకులు** కా॥. Sal:12,000+ ఇన్సెంటివ్స్ (నోటార్గెట్) Q: 10th/ ఇంటర్ / డిగ్రీ. కన్సెల్టెన్సీ కాదు. A: 18-30, ఫ్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ. 7893393129. [H-684303]

■ **బ్యాంక్ DSAలలో స్పాట్ జాయినింగ్ జీ:** 19,000/- Exp/ Fresh కలెక్షన్ ఎగ్జి॥, రిసెప్షనిస్ట్, డెటాఎంట్రీ, M/F స్టాఫ్ కా॥. P/F టైం, Q:10th-PG, All Areas. 9100369963, 9100349964. [H-695327]

■ **గచ్చిబౌలి రామ్‌కీ టవర్స్ ప్రాంతంలో** పనిచేయుటకు హౌస్‌కీపింగ్ చేయుటకు స్త్రీలు కావలెను. మంచి జీతం+ ESI+ PF సౌకర్యం కలదు. ఫోన్:9059346289, 9030001313, 9963691552. [H-684455]

■ **పెద్ద వారికి సేవచేయుటకు యువతీ** యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ **స్టార్ హోటల్స్‌కై బాయ్స్/గర్ల్స్ డైలీ పేమెంట్.** పార్ట్‌టైం: 300, ఫుల్ టైం: 600, కం॥ల్లో హెల్పర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్, హౌస్ కీపింగ్. జీ॥ 8000-18000/- రూం+మీల్స్ ఫ్రీ. Ph: 9603149512. [H-684408]

■ **5 సం॥ల HMV లైసెన్స్ కలిగి అనుభవము గల** డ్రైవర్లు కావలెను & హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం బట్టి జీతభత్యం. సంప్ర: ఇండస్ యూనివర్సల్ స్కూల్. యాప్రాల్. 9000551051. [H-684010]

■ **ప్రముఖ స్టార్ హోటల్స్‌కై కిచెన్ క్లీనింగ్ బాయ్స్** వెంటనే కా॥. జీ: 9,500/- 8గం॥ 26 రో॥ ఉచిత భోజనం+ రూమ్ కల్పించ బడును. ఫోన్:9491282464, 9705248330. [HA-8769]

■ **ప్రముఖ సెక్యూరిటీ సంస్థ కొరకు హైదరాబాద్‌లో** పని చేయుటకు సె॥గార్డ్స్ (అనుభవం, వయస్సుతో పని లేదు) కావలెను. జీ॥ 7 వేలు, రూం+ భోజనం ఫ్రీ. సంప్ర॥ 9502445169, 9160352584 [H-695298]

■ **ఉప్పల్ వద్దగల మా మందుల కంపెనీకి** టూరింగ్ సేల్స్ రిప్రజంటేటివ్స్, కారు డ్రైవర్స్, ప్యాకింగ్ గర్ల్స్/ బాయ్స్ వెంటనే సంప్రదించండి:9848116652. [H-695478]

■ **ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్** ఎగ్జిక్యూటివ్స్ Male/Female కావలెను. Freshers ok Qly: 10th to డిగ్రీ above జీతం: 12,000/- no Target. Ph: 8019423999 [H-694036]

■ **నిరుద్యోగ యువతి, యువకులకు J&J Hot** Max (P) Ltd. వారి ఆధ్వర్యంలో DDU-GKY సహకారంతో ఉచిత శిక్షణ. ఫార్మసి అసిస్టెంట్ నందు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ఫోన్: 9347711224, 9346611224. [H-684209]

■ **మార్కెటింగ్ అంటే భయం వద్దు టైం వేస్ట్** చేయకుండా ట్యాలెంట్‌తో పని చేసే వారికి మంచి జీతం, మంచి కమీషన్. స్త్రీలు/ పురుషులు. ఫోన్: 9959000012, 9515124342 [H-684112]

REQUIRED FIELD EXECUTIVES
(Fixed Salary + Conveyance & Incentives)
(TEAM LEADER Min -2 yrs Experience)
For a Reputed Verification Agency
Walk-In-Interview
Add: 416,4th floor, Model House, Dwarakapuri Colony, Sai Baba Temple Road, Panjagutta, Hyderabad.
7396251366, 8326266934

■ **హోటల్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియ** న్ టిఫిన్స్ మరియు చైనీస్, టీ, బిర్యానీ, షోర్మా మాస్టర్స్, వేటర్స్ కావలెను. మంచి జీతం+ PF +ESI. Ph: 9704731479. [H-684019]

■ **మలేషియన్ టౌన్‌షిప్ డీమార్టు దగ్గర్లో** KPHB, నిజాంపేట చుట్టు ప్రక్కల నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్ కావలెను. ఫోన్:8885596717, 9989938855. [HA-939]

■ **ఫీజు లేదు! కూకట్‌పల్లిలోని ఆఫీసులో** పనిచేయుటకు (తెలుగు) లేడీ టెలికాలర్స్, అర్జెంటుగా కా॥. జీ: 6-9వేలు Exp./ ఫ్రెషర్స్. ఫోన్: 9866683003. [HA-8819]

■ **కొత్తగా ప్రారంభించబడిన ప్రముఖ సంస్థలో** పనిచేయుటకు టెలికాలర్స్, టీం లీడర్స్, HR మరియు మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. Age: 18 yrs. to 35. ఫోన్: 9666827586. [H-684458]

■ **5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/** గర్ల్స్ కావలెను. గర్ల్స్: 600-1200/-, బాయ్స్: 400-800/-. P/F టైం రూం+ మీల్స్, స్పాట్ పేమెంట్స్. ఫోన్: 8096038057, 9676283047. [H-684128]

■ **సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా ఏరియాలలో** బాచ్‌పల్లి, మియాపూర్, కొండాపూర్, రాయదుర్గం, మాదాపూర్ లలో పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ రూము కలదు. ఫోన్: 7981886053, 9949119704. [H-695597]

■ **స్పాట్ జాయినింగ్. Sal: 15-20K, ప్రైవేట్** బ్యాంక్ ఏజెన్సీలలో 550 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం, Q:10th-P.G., Age: 18-45. ఫోన్: 7097050128, 7661993243. [H-684266]

■ **Wanted 3 Years Exp. Accountant** for Reputed Real Estate Company English, Telugu, Hindi must at Ameerpet. Ph: 9912182727. [H-695526]

■ **Wanted Photoshop Designers** Exp. or Fresher Location Ameerpet & KPHB. Ph:9908767411, 040-66887411 (Direct Job Not Consultancy). [H-684552]

■ **Req. Recpt. cum Telecaller Good** Comm. Skills & Fluency in Eng., Tel., Hindi for Family Selon & SPA @ Banjarahills-12. Ph: 9959463588. [HA-10567]

■ **Secunderabad Urgently Required** Female Telecallers (50). Age below 30 Years Fixed Salary: 8,000+ incentives. 7093806007, 9346580020. [HA-1820]

■ **Req. Exp. Telecallers & Field** Executives for Reputed Bank Sector at Suchitra. Ph: 9182614977, 9676600147. [H-684258]

■ **Wanted Computer Operators (10 No.s)** Exp/ Fresh, (M/F) Telugu/ English/ Hindi Languages, Sal: 8K-15K & Lady Helpers. Contact: 8367463179, 9666271532. [H-684259]

■ **Wanted Marketing Executives:** Qly: SSC & Above Age: 19 Years above, G: M/F Sal: Rs.20K + Incentive+ Commis sion. Ph: 8341395703, 9703679201. [HA-918]

■ **Wanted Sales Executives for** Nirma Distribution work @ Kukatpally Near Metro Sal: 10,000/-+ Incentives 2 Wheeler Bike Must. Ph: 9704057575. [HA-3818]

■ **MNC Jobs & Any Degree Salary 10K** to 25K Above Telecallers 10th to P.G., Salary: 8K to 16K & Supervisors Sal: 10K to 20K. Ph: 8142888988, 7799601792. [H-695373]

■ **Wanted Candidates for Baggage Loading** Cleaning to work with Menzies bobba Ground Handling Service Pvt. Ltd. Age: 20 to 35 yrs. Should hold Passport & Year of issuance Should be After 2014 Walk in Interview on 8-1-18. Ph: 9248123084. (No Brokers Contact Direct) [HA-4324]

■ **Wanted Experienced Hardware** Engineer With Own Vehicle. Salary Depends On Experience. Contact RAVI: 9849224752. [HA-1461]

■ **Urgently Wanted Female** Telecallers for Nagole Area. Good Salary 6K-8K+ incentives. Call: 9346749346, 9676855347 [H-696448]

■ **Urgently Wanted Tele Callers and** Field Executives, Collections Executive for (DSA)Banking With good salary Plus Incentives. contact : 9059447573 [H-696447]

■ **Wanted Collection Executives for** Bank Recovery's at Dilsukh nagar, Uppal, Tarnaka & Ameerpet Area. Ph:8247013100, 6281506313. [H-679700]

TEACHERS / FACULTY

■ **Wanted Maths, Phy-Science, Social,** English, Hindi from V to X Class and Hindi, Eng, Dance from Nursery to IV Class, Nadergul, Kongara. 8790190846, 8099093579. [H-684178]

■ **Required Experienced Qualified** Social & English Teacher for Higher Classes Salary: 10K-15K at Old Safilguda SRKVN School. 9866368594. [H-684013]

■ **"Tendril My School" Wanted Exp.** Teachers & Admin Staff for Nursery to Primary with good communication Skills Gokul Plots, Kukatpally. Ph : 9642001040 / 9985689601 [H-694077]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అదే గ్యాంగ్.. మరో క్రైమ్!

- ఈసారి పాతబస్తీ బహదూర్‌పురలో పంజా విసిరిన వైనం
- బ్యాంకు నుంచి వస్తున్న వ్యక్తి నుంచి దోపిడీకి యత్నం
- తమిళనాడుకు చెందిన ముఠాగా అనుమానం
- రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు



ఎస్‌బీఐ బ్యాంక్‌లో అనుమానితుడు

సాక్షి, సిటీబ్యూరో/బహదూర్‌పుర: జూబ్లీహిల్స్‌లోని రోడ్ నెం.10లో బుధవారం పట్టపగలు కత్తులతో బెదిరించి వాహనం దోచుకెళ్లిన ముఠా గురువారం కూడా పంజా విసిరింది. చోరీ వాహనం పైనే సంచరిస్తూ పాతబస్తీలోని బహదూర్‌పుర ప్రాంతంలో మరో దోపిడీకి యత్నించింది. ఈ నేరమూ పట్టపగలే జరగడం గమనార్హం. ప్రాథమిక ఆధారాలను బట్టి తమిళనాడుకు చెందిన ముఠాగా అనుమానిస్తున్న పోలీసులు దుండగులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. జూబ్లీహిల్స్ ఉదంతం మాదిరిగానే బహదూర్‌పుర యత్నమూ ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం.

బుధవారం 'న్యూ'... గురువారం 'ఓల్డ్'...

బంజారాహిల్స్ రోడ్ నెం.12లో ఉన్న బాలాజీ డిస్ట్రిబ్యూటర్స్ కార్యాలయంలో ఆఫీస్ బాయ్‌గా పని చేస్తున్న యాదగిరి నుంచి ముగ్గురు దుండగులు బుధవారం ఉదయం బైక్, సెల్‌ఫోన్లు, పర్సు లాక్కెళ్లారు. ఈ ఉదంతం న్యూ సిటీలోని జూబ్లీహిల్స్ రోడ్ నెం.10లో చోటు చేసుకుంది. గురువారం ఇదే ముఠా ఓల్డ్ సిటీలో ఉన్న బహదూర్‌పు ప్రాంతంలో పంజా విసిరింది. అక్కడి ప్రధాన రహదారిపై ఉన్న ఎస్బీఐ వద్దకు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో అదే బైక్‌పై వచ్చిన దుండగుల్లో ఇద్దరు వాహనంతో బయటే వేచి ఉండగా... మరొకరు బ్యాంకు లోపలకు వెళ్లి నగదు లావాదేవీలు చేస్తున్న వారిని దాదాపు అర్ధగంటకు పైగా గమనించాడు. ఈ దృశ్యాలు బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

రూ.70 వేలు దోపిడీకి యత్నం...

రామ్నాస్‌పురాకు చెందిన విద్యార్థి అబ్దుల్లా రూ.70 వేల నగదు డిపాజిట్ చేసేందుకు బ్యాంకుకు వచ్చాడు. అప్పటికే బ్యాంక్‌లో డిపాజిట్లు స్వీకరించే సమయం మించి పోవడంతో అధికారులు నగదు తీసుకునేందుకు నిరాకరించారు. దీంతో అబ్దుల్లా డబ్బుతో తిరిగి వెళ్తుండగా, ఇతడి వెనుకే బ్యాంక్ నుంచి బయటకు వచ్చిన దుండగుడు మిగిలిన ఇద్దరినీ కలిశాడు. ముగ్గురూ కలిసి అబ్దుల్లాను వెంబడించారు. అక్కడి పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే మలుపు వద్ద అబ్దుల్లా బైక్‌ను అడ్డుకున్నారు. కత్తితో బెదిరించి నగదును లాక్కునేందుకు ప్రయత్నించగా, అబ్దుల్లా ప్రతిఘటిస్తూ గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకునే లోగా దుండగులు ఫలక్‌నుమ వైపు పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం సాయంత్రం కేసు నమోదు చేసుకున్నారు.

షెల్టర్, డబ్బు లేవా?

సిటీలో వరుస నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు ఇక్కడ షెల్టర్, వారి వద్ద నగదు లేకపోవచ్చునేని పోలీసులు భావిస్తున్నారు. రాత్రి రైల్వేస్టేషన్లు, బస్టాపుల్లో తలదాచుకుని పగటిపూట నేరాలకు పాల్పడుతున్నారని అంచనా వేస్తున్నారు. వీరు రెండు ఉదంతాల్లోనూ కేవలం డబ్బులు మాత్రమే డిమాండ్ చేయడాన్ని బట్టి వీరి వద్ద నగదు కూడా లేకపోవచ్చునని తెలిపారు. బుధవారం నేరుగా జూబ్లీహిల్స్ రోడ్ నెం.10 నేరం చేసిన తర్వాత వీరి కదలికలు రసూల్‌పుర చౌరస్తా వరకు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ తర్వాతి ప్రాంతం గోపాలపురం పోలీసుస్టేషన్ పరిధిలోకి వస్తుంది. అయితే బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయంతో ఆ ఠాణా పరిధిలోని సీసీ కెమెరాలు పని చేయలేదు. దీంతో వీరి కదలికలను పూర్తిగా కనిపెట్టలేకపోయారు. గురువారం పాతబస్తీ ఉదంతం నేపథ్యంలో ఆ పరిసరాల్లోని అన్ని సీసీ కెమెరాల ఫీడ్‌ను అధ్యయనం చేస్తున్నారు.

'గోప్యతే' వారికి కలిసి వస్తోందా?

ఈ గ్యాంగ్ నేరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. రెండు ఉదంతాలూ ఓ రోజు ఆలస్యంగానే వెలుగులోకి వచ్చాయి. ఇది కూడా దుండగులకు కలిసి వస్తున్న అంశంగా మారిందనే వాదన వినిపిస్తోంది. జూబ్లీహిల్స్‌లో దోపిడీ చేసిన వాహనంపై ముగ్గురు ప్రయాణిస్తూ బహదూర్‌పుర వరకు వచ్చారు. నిబంధనల ప్రకారం ట్రిపుల్ రైడింగ్ ఉల్లంఘనే అయినప్పటికీ కనీసం ట్రాఫిక్ పోలీసుల కంట్లోనూ వారు పడకపోవడం గమనార్హం. మొదటి నేరం జరిగినప్పుడే వాహనం వివరాలు, దుండగుల కవళికలు, వస్త్రధారణ, ప్రవర్తనలపై పోలీసులు విస్తృత స్థాయిలో ప్రచారం చేయడంతో పాటు ట్రాఫిక్ పోలీసులను అప్రమత్తం చేస్తే దుండగులు దొరకడమో, రెండో నేరం జరగక పోవడమో అయ్యేది. పోలీసుల గోప్యతను తమకు అనువుగా మార్చుకున్న ముఠా వరుసపెట్టి సవాల్ విసురుతోంది.

ఏఎన్‌పీఆర్ వ్యవస్థ అమలైతే...

ప్రస్తుతం ట్రాఫిక్ విభాగం ఐటీఎంఎస్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఏర్పాటు తుది దశలో ఉన్న ఈ వ్యవస్థలో ఆటోమేటెడ్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) విధానం కూడా ఉంది. సాఫ్ట్‌వేర్ ఆధారంగా పని చేసే ఇందులో ఓ వాహనం నెంబర్‌ను ఫీడ్ చేస్తే... నగరంలోని ఏ సీసీ కెమెరా ముందుకైనా ఆ వాహనం వస్తే తక్షణం గుర్తించి, కంట్రోల్ సెంటర్‌లోని సిబ్బందిని అప్రమత్తం చేస్తుంది. జూబ్లీహిల్స్ నేరం జరిగిన వెంటనే ఆ వాహనం నెంబర్‌ను ఇందులో పొందుపరిస్తే దుండుగుల ఎక్కడ సంచరించినా తెలిసే ఆస్కారం ఉంటుంది. ఐటీఎంఎస్ ఇంకా ఏర్పాటు దశలోనే ఉండటం సైతం ఈ నేరగాళ్ళకు కలిసి వచ్చే అంశంగా మారింది. ఇలాంటి అత్యాధునిక విధానాలు ప్రస్తుతం లేకపోవడం, నేరాలపై గోప్యత పాటించడంతో దుండగులు రెచ్చిపోతున్నా పోలీసులు చోద్యం చూడాల్సి వచ్చింది.

అదే బైక్.. అదే డ్రస్సు

ప్రాథమికంగా సేకరించిన సమాచారం, వారి ముఖ కవళిక ఆధారంగా దక్షిణాదికి చెందిన ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితులను విచారించగా, నిందితులు 'పైసే పైసే' అంటూ సైగలతో డబ్బు డిమాండ్ చేసినట్లు తెలిపారు. యాదగిరితో మాత్రం కొన్ని మాటలు మాట్లాడారు. తనకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు వచ్చని, దుండగులు విని యోగించింది ఈ మూడూ కాదని చెప్పాడు. దీంతో వీరు తమిళనాడుకు చెందిన గ్యాంగ్‌గా భావిస్తున్నారు. బుధవారం దోపిడీ సమయంలో దుండగులు ధరించిన వస్త్రాలే గురువారమూ ధరించారు. జూబ్లీహిల్స్‌లో దోపిడీ చేసిన ఎఫ్‌జెడ్ బైక్ (టీఎస్ 09 ఈడబ్ల్యూ 8970) బహదూర్‌పురలో వాడారు.

'ఐఏఎస్‌లకు డిపార్ట్‌మెంట్లు'

సాక్షి, సిటీబ్యూరో: ఇటీవల జీహెచ్ఎంసీకి బదిలీపై వచ్చిన ముగ్గురు ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు కేటాయించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి వారికి బాధ్యతలు అప్పగించారు. భారతి హొళికేరిని హౌసింగ్, నాలా ఆక్రమణల తొలగింపు, ఎస్సార్‌డీపీలో సహకారం బాధ్యతలను అప్పగించారు. సిక్తా పట్నాయక్, ముషారఫ్‌ఫరూఖిలను జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల అధిపతుల వద్దకు ఓరియెంటేషన్‌కు వెళ్లాలని సూచించారు.

సిక్తా పట్నాయక్, ముషారఫ్‌అలీ ఫరూఖిలకు ఓరియెంటేషన్

(Dwaraka) https://t.me/telugudailynews

సాక్షి హైదరాబాద్
Weekend
Saturday 6 January 2018
10-11

SHE IS సమ్‌థింగ్

ఆమెకు చిన్నప్పటి నుంచి ఆర్ట్ అంటే ఇష్టం. అమ్మ చీరలపై ఆర్ట్ వేస్తుంటే చూసి ఆశ్చర్యపోయేది. తానూ పెయింటింగ్ నేర్చుకొని 'ది బెస్ట్' అనిపించుకోవాలనుకుంది. అమ్మ స్ఫూర్తిగా మొదలైన ఆమె ప్రస్థానం.. నేడు గిన్నిస్ బుక్‌కి ఎక్కింది. ఆమే నగర యువతి జాహ్నవి మాగంటి.



హిమాయత్‌నగర్: మొదట నోట్ పుస్తకాలు, బ్లాక్ బోర్డులపై కొన్ని కాన్సెప్ట్‌లకు సంబంధించిన పెయింటింగ్స్ వేయడం అలవర్చుకుంది జాహ్నవి. అలా వేస్తూ వేస్తూ ఇప్పుడు ఏకంగా కాలితో పెయింటింగ్ వేసి గిన్నిస్ బుక్ రికార్డులో చోటు సంపాదించింది. మణికొండలోని ల్యాంకో హిల్స్‌లో నివసించే జాహ్నవి ప్రస్తుతం యూకేలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. ఆమె తల్లి జయశ్రీ డ్రెస్ మెటీరియల్స్‌పై డిజైన్స్ వేసేది. చీరలపై వేసిన పెయింటింగ్స్ చూసిన వారంతా జయశ్రీని కొనియాడేవారు. అదిచూసిన జాహ్నవి అమ్మలా మంచి పేరు తెచ్చుకోవాలనుకుంది. అలా పెయింటింగ్స్ వేయాలనే ఆలోచన ఆరేళ్ల ప్రాయంలోనే ఆమె మదిలో మెదిలింది.

'గ్లోబల్ ఆర్ట్ ఎక్స్‌పో'లో తొలి ప్రదర్శన

జాహ్నవి వేసే పెయింటింగ్స్‌కు స్కూల్‌లో మంచి ప్రశంసలు దక్కేవి. ఈ క్రమంలో 2014లో 9 దేశాలు ప్రాతినిధ్యం వహించే 'గ్లోబల్ ఆర్ట్ ఎక్స్‌పో'లో ఆమెకు అవకాశం వచ్చింది. ఇందులో దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం చిత్రాన్ని ప్రదర్శించింది. దీనికి ప్రశంసలు రావడంతో పాటు పదుల సంఖ్యలో అమ్ముడుపోయాయి. ఇక అప్పటి నుంచి దేశవిదేశాల్లో నిర్వహించిన ప్రదర్శనల్లో పాల్గొని మన్ననలు అందుకుంది.

ఆర్ట్ విత్ డ్యాన్స్

ఎప్పుడూ చేతితో పెయింటింగ్ వేయడమేనా? కాలితో వేస్తే ఎలా ఉంటుంది? అని ఆలోచించిన జాహ్నవి... ఓ నెల రోజులు అలా ప్రయత్నించింది. తర్వాత 'లోటస్' అనే ఒక కాన్సెప్ట్‌తో డ్యాన్స్ చేస్తూ పాదాలు, కాళ్ల వేళ్లతో పెయింటింగ్ వేసింది. ఈ వీడియోను తన ఫేస్‌బుక్ (స్ట్రోక్) పేజ్, యూట్యూబ్‌లలో అప్‌లోడ్ చేసింది. అదే విధంగా దీనిని గిన్నిస్ బుక్ ప్రతినిధులకు పంపగా, వారు అంగీకరించి తాము చెప్పిన విధంగా చేయాలని సూచించారు.

సేవా దృక్పథం..

అద్భుతమైన ఆర్టిస్ట్ అయిన జాహ్నవి సేవా హృదయురాలు. తన పెయింటింగ్స్‌ను ఎగ్జిబిషన్లలో ప్రదర్శించగా వస్తున్న డబ్బులను ఆమె సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇవి ఏడాదికి రూ.50–60 వేలు అవుతుండగా, వాటిని నగరంలోని విజయనగర్ కాలనీలోని 'గిల్డ్ ఆఫ్ సర్వీస్ సేవా సమాజం', విజయవాడలోని 'చిన్మయి విజయ' బాలికల అనాథాశ్రమాలకు నాలుగేళ్లుగా అందజేస్తున్నారు. వృత్తిని సేవగా ఎంచుకోవడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు జాహ్నవి.



కాలుతో పెయింటింగ్ వేస్తున్న జాహ్నవి

9 గంటలు.. 141 చదరపు మీటర్లు

అయితే పాదాలు, కాళ్ల వేళ్లతో కాకుండా కాలితో బ్రష్ పట్టుకొని డ్యాన్స్ చేస్తూ పెయింటింగ్ వేయాలని గిన్నిస్ బుక్ ప్రతినిధులు సూచించారు. దీనికి జాహ్నవి అంగీకరించింది. డిసెంబర్ 29న ల్యాంకోహిల్స్‌లోని క్లబ్‌హౌస్‌లో గిన్నిస్ బుక్ అధికారుల సమక్షంలో జాహ్నవి తన ప్రతిభను చాటింది. 'అక్రిలిక్' పెయింటింగ్‌ను 9 గంటల్లో 141.75 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వేసి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది.



తల్లి జయశ్రీతో

గ్యాంగ్.. బ్యాంగ్



'గ్యాంగ్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ రాయదుర్గంలోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా హీరో సూర్య డ్యాన్సులతో అదరగొట్టారు. హీరోయిన్ కీర్తిసురేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





నృత్య సృజన

నాంపల్లి: మూడురోజులు అలరించిన సృజన జాతీయ నృత్యోత్సవాలు శుక్రవారం ముగిశాయి. తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళా మందిరంలో నిర్వహించిన ముగింపు వేడుకలు ఆకట్టుకున్నాయి. సృజన సంస్థ అధ్యక్షురాలు అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.





చీరకట్టు అడ్డుకాదు..

నా జీవితం ఇంటికి పరిమితమైంది. నేనేమీ చేయలేనని నాన్నకు అభిప్రాయం ఏర్పడింది. ఎలాగైనా బైక్ రైడింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకున్నాను. నాన్నను ఇక్కడికి తీసుకొచ్చి నేను బైక్ నడిపి చూపించాను. ఇది నాలో కొత్త ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. స్కూటీ లాంటివి నేర్చుకోవడానికి చీరకట్టు అడ్డు కాదు. బైక్‌కు చుడిదార్ వేసుకుంటే సరిపోతుంది.
– స్వప్న, గృహిణి

అవకాశమే ఆయుధం..



అమ్మాయిలకు బైక్ నేర్చుకునే అవకాశం లేకపోవడంతోనే వారు వెనకబడిపోయారు. అవకాశం కల్పించి నేర్పిస్తే బాగా నేర్చుకుంటారు. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తారు. ఇందుకు ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలే ఉదాహరణ.
– జయభారతి, లేడీ బైకర్



అనిత

షాకయ్యారు..



మా ఇంట్లో పల్సర్, ఎఫ్‌జడ్ ఉన్నాయి. అయితే బైక్‌లు బరువుగా ఉంటాయని అన్నయ్యలు నన్ను నడపొద్దు అనేవారు. ఇక్కడ శిక్షణలో చేరాక ఓ రోజు బైక్ రైడ్ చేసి చూపించాను. అంతే అందరూ షాకయ్యారు. అమ్మ అయితే ఫుల్ హ్యాపీ. నాకు అవెంజర్ కొనివ్వమని ఇంట్లో డిమాండ్ చేస్తున్నాను. బైక్ నేర్చుకోవడం కష్టమేం కాదు. బ్యాలెన్సింగ్ రావాలంతే.
– శ్రుతి, డిగ్రీ ద్వితీయ సంవత్సరం

అబ్బాయిలకే పెద్ద బైకులా?

అమ్మాయిలకు చిన్న బైక్‌లు, అబ్బాయిలకు పెద్ద బైక్‌లు అనడం కరెక్ట్ కాదు. ధైర్యసాహసాలు అంటే మగవారి సొత్తుగా చిత్రీకరించారు. అమ్మాయిలందరూ బైక్ నడపాలి. అప్పుడే అన్ని బైక్‌లు అందరికీ అనే ఆలోచన వస్తుంది. – సత్యవేణి



SHE CAN రైడ్

ఏ వయసులోనైనా ఓకే..

మనకు నచ్చిన పని చేయడానికి వయసు ఎప్పుడూ అడ్డంకి కాదు. నేను 51 ఏళ్ల వయసులో బైక్ నేర్చుకొని నడపిస్తున్నాను. ఏ కారణాలతోనూ మన ప్యాషన్‌ను పక్కన పెట్టొద్దు. సరైన శిక్షణ తీసుకొని, భద్రతా ప్రమాణాలు పాటించాలి.
– అనిత, స్వచ్ఛంద సేవకురాలు



ఇంత పెద్ద సిటీలోనూ బైక్ నడిపించే అమ్మాయిల శాతం చాలా తక్కువే. ప్రముఖ కళాశాలల విద్యార్థినులను అడిగినప్పుడు చాలామంది తమకు బైక్ నడిపించడం రాదన్నారు. కారణమేంటని అడిగితే.. తల్లిదండ్రులు వద్దనడం, టీజింగ్, సేఫ్టీ తదితర చెప్పారు. అమ్మాయిలతో బైకథాన్ నిర్వహించాలనుకున్న 'తరుణి' స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు మమతా రఘువీర్, బైకర్నీ జయభారతిలకు ఇది ఆశ్చర్యం కలిగించింది. అప్పుడే అమ్మాయిలకు బైక్ నేర్పించాలనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు వీరు.
– సాక్షి, సిటీబ్యూరో

ఇదీ కోర్సు..

మొదటి బ్యాచ్‌లో గృహిణులు, ఉద్యోగినులు, విద్యార్థినులు శిక్షణ తీసుకున్నారు. ప్రతి శనివారం ఉదయం 7–9 వరకు 8 వారాలు శిక్షణ ఉంటుంది. మొదటి రెండు తరగతుల్లో లర్నింగ్ లైసెన్స్ సెషన్స్ నిర్వహించారు. శిక్షణలో డ్రైవింగ్ రూల్స్, లైసెన్స్ విధివిధానాలు, ఆర్టీఏ విభాగాలతో సెషన్స్ ఉంటాయి. శిక్షణకు బైక్‌లను హీరో మోటార్స్ సమకూరుస్తోంది. బైకర్నీ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణకు రూ.500 నామమాత్ర ఫీజు తీసుకుంటున్నారు. మొదటి బ్యాచ్‌కు వచ్చిన స్పందనతో మరిన్ని బ్యాచ్‌లకు శిక్షణనివ్వనున్నారు. వివరాలకు 'తరుణి' ఫేస్‌బుక్ పేజీని సంప్రదించండి.

www.facebook.com/Tharuni.org

సెల్ఫ్ డిఫెన్స్, మెడికల్ ఎమర్జెన్సీ, ట్రాఫిక్ రూల్స్, భద్రత, బాధ్యతాయుత డ్రైవింగ్.. ఇలా అన్నీ కలిపి ఒక కోర్సు తయారు చేసింది జయభారతి. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్, రవాణాశాఖ, హీరో మోటర్స్‌తో కలిసి బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లోని ట్రైనింగ్ పార్క్‌లో ఈ సెషన్ నిర్వహించారు. అమ్మాయిలు బైక్ నేర్చుకోవడానికి అడ్డంకిగా చూపుతున్న అన్నింటికీ ఈ శిక్షణతో సమాధానమిచ్చారు. ఇది మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. మొదటి బ్యాచ్‌లో 30 మంది విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకున్న మహిళలు 'సాక్షి'తో తమ అనుభవాలు పంచుకున్నారు.



ఇదో సాధికారత..

అమ్మాయిలు బైక్‌పై వెళ్తే భద్రత ఉండదని పేరెంట్స్ భయపడుతుంటారు. కానీ బైక్ ఉంటే ఎక్కువ సేఫ్. సమయం మన చేతిలో ఉంటుంది. ఎక్కడికైనా వెళ్లగలం. ఏదైనా సాధించగలమనే నమ్మకం వస్తుంది. మహిళ బైక్ నడుపుతుందంటే సాధికారత సాధించినట్లే. మహిళలకు సైకిల్స్ ఇవ్వడం, బైక్ రైడింగ్ నేర్పించడం ద్వారా వారిని సాధికారత సాధించేలా చేయాలన్నదే మా సంస్థ లక్ష్యం.
– మమత, 'తరుణి' నిర్వాహకురాలు

(Dwaraka) https://t.me/telugudailynews

హైదరాబాద్ | శనివారం
జనవరి | 6 | 2018
సాక్షి

(Dwaraka) https://t.me/telugudailynews

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్స్ డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.

రంగులు నింపండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.


పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



పూరించండి – జవాబు
Vampire Bat



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



శిక్షలు పడాల్సిందే!

వివిధ నేరాల్లో తప్పించుకుంటున్న నిందితులు



- శిక్షల శాతం పెంచడమే లక్ష్యంగా ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్
- వివిధ కేసుల దర్యాప్తులో దిశా నిర్దేశానికి ఏర్పాటు

సాక్షి, సిటీబ్యూరో: ఏదైనా ఓ నేరం జరిగినప్పుడు నిందితులు దొరకడంతో పాటు నేరగాళ్ళకు శిక్షపడితే బాధితుడికి పూర్తి న్యాయం జరిగినట్లు. అయితే అనివార్య కారణాల నేపథ్యంలో 2017కు సంబంధించి సిటీలో ఈ కన్విక్షన్ రేట్ కేవలం 29 శాతంగా నమోదైంది. కేసుల దర్యాప్తు తీరును మెరుగు పరచడం, శిక్షల శాతం పెంచడం లక్ష్యంగా నగర పోలీసు విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ (ఐఎస్‌సీ) సేవలు ఆన్‌లైన్‌లోనూ ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సిటీకి మాత్రమే సేవలు అందిస్తున్న దీని పరిధిని రాష్ట్ర స్థాయికి విస్తరించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

కేసుల దర్యాప్తుల్లో ఎన్నో అంశాలు..

ఏ నేరంలో అయినా ఉదంతం చోటు చేసుకోవడం... కేసు నమోదు చేయడం... సాక్ష్యాధారాలు సేకరించడం... నిందితుల్ని అరెస్టు చేయడం... న్యాయస్థానంలో అభియోగపత్రాలు దాఖలు చేయడం... ప్రధానంగా ఈ దశలే ఉంటాయి. అయితే ఒక్కో కేసులో ఒక్కో విధానాన్ని అవలంభించాల్సి ఉంటుంది. చోరీ జరిగినప్పుడు కొన్ని రకాలైన సాక్ష్యాధారాలు సేకరిస్తే, హత్య జరిగినప్పుడు మరికొన్ని రకాలైనవి సేకరించాల్సి ఉంటుంది. ఏఏ ఆధారాలు సేకరించాలి? వాటిని ఎలా భద్రపరచాలి? ఏ సమయంలో ఫోరెన్సిర్ పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపాలి? తదితర అంశాలు వేటికవే ఉంటాయి. ఈ అంశాల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, అనుభవరాహిత్యంతో నిర్వహించినా ఆ ప్రభావం కేసు విచారణపై ఉంటుంది. ఫలితంగా న్యాయస్థానంలో కేసులు వీగిపోవడంతో పాటు దోషులు సైతం నిర్దోషులుగా బయటకు వచ్చే ఆస్కారం ఉంది.

ఆ మూడే అత్యంత కీలకం...

ఏదైనా నేరం జరిగినప్పుడు ఘటనాస్థలి నుంచి ఆధారాలు సేకరించడం, దర్యాప్తు చేయడం నుంచి అభియోగపత్రాలు దాఖలు చేయడం వరకు మూడు కోణాలు అత్యంత కీలక భూమిక పోషిస్తుంటాయి. ప్రాథమికంగా పోలీసులకు సంబంధించిన మాన్యువల్ ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది. ఓపక్క దీన్ని అనుసరిస్తూనే చట్ట పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకుంటూ వాటిని పక్కాగా అమలు చేయాల్సిందే. ఈ రెంటికీ మించి ఘటనాస్థలి నుంచి సేకరించిన సాక్ష్యాధారాలను న్యాయస్థానం పరిగణలోకి తీసుకోవాలంటే దానికీ కొన్ని నియమనిబంధనల్ని పాటించాల్సిందే. ఇలా పోలీసు, లీగల్, ఫోరెన్సిక్... ఈ మూడు కోణాలను పరిగణలోకి తీసుకుంటూ దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. అయితే కేసుల దర్యాప్తు మధ్యలోకి వచ్చేసరికో, అభియోగపత్రాలు దాఖలు చేసేప్పుడో కేసు దర్యాప్తులో ఈ మూడింటికీ మధ్య పొంతన లేకపోవడంతో అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఇలాంటి సమస్యలకు పరిష్కారంగానే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ (ఐఎస్‌సీ) రూపుదిద్దుకుంది.

కాల్ సెంటర్ మాదిరిగా ప్రారంభమై...

నగర పోలీసు కమిషనరేట్ కేంద్రంగా పని చేస్తున్న ఐఎస్‌సీలో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు, నిపుణులే ఉన్నారు. పదవీ విరమణ చేసిన ఇద్దరు సీనియర్ పోలీసు అధికారులు, ఇద్దరు న్యాయ నిపుణులు, మరో ఇద్దరు ఫోరెన్సిక్/క్లూస్ ఎక్స్‌పర్ట్స్‌ను నియమించారు. ఒక్కో షిఫ్ట్‌లో ముగ్గురు చొప్పున రెండు షిఫ్టుల్లో 24 గంటలూ ఐఎస్‌సీలో అందుబాటులో ఉంటున్నారు. క్షేత్రస్థాయిలో ఉండే పోలీసు అధికారులు ఘటనాస్థలికి వెళ్ళినప్పటి నుంచి ఆ కేసులో అభియోగపత్రాలు దాఖలు చేసే వరకు ఏ దశలో, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే ఈ సెంటర్‌ను సంప్రదిస్తున్నారు. ఫోన్‌కాల్, వీడియో కాన్ఫరెన్స్, చాటింగ్‌ల ద్వారా ప్రస్తుతం రోజుకు 40 మంది వరకు ఐఎస్‌సీని సంప్రదిస్తున్నారు.

ఆన్‌లైన్‌లోకి విస్తరించిన ఐఎస్‌సీ సేవలు...

అన్ని సందర్భాల్లోనూ ఫోన్‌కాల్స్, వీడియో కాన్ఫరెన్స్ లేదా చాటింగ్ ద్వారా తమ సందేహాలను తీర్చుకోవడం క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు సాధ్యం కావట్లేదు. మరోపక్క దీనికీ కొంతసమయం పడుతోంది. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఉన్నతాధికారులు ఐఎస్‌సీ సేవల్ని ఆన్‌లైన్‌లోకి విస్తరించారు. కేసుల దర్యాప్తునకు సంబంధించి వివిధ దశల్లో వచ్చే సందేహాలుగా పరిగణించే 500 ప్రశ్నలు, వాటికి జవాబుల్ని రూపొందించారు. వీటితో ఏర్పాటు చేసిన డేటా బేస్‌ను హైదరాబాద్ కాప్ యాప్‌లో పొందుపరిచారు. ప్రతి పోలీసుస్టేషన్‌కు ఓ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయి అధికారులు తమకు వచ్చిన సందేహాన్ని యాప్‌లోని ఐఎస్‌సీ విభాగంలో ఎంటర్ చేస్తారు. ఆ ప్రశ్న డేటాబేస్‌లోని 500 ప్రశ్నల్లో ఒకటైతే వెంటనే సమాధానం వస్తుంది. కొత్త ప్రశ్న అయితే ఐఎస్‌సీలోని నిపుణులు దాన్ని పరిశీలించి కనిష్టంగా 3 నిమిషాల నుంచి గరిష్టంగా 12 గంటల్లో సమాధానం ఇస్తారు. ఇలా ఎదురైన కొత్త ప్రశ్నల్ని డేటాబేస్‌లో చేర్చుకుంటూ వెళ్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ప్రతి రోజూ 25 నుంచి 30 మంది ప్రశ్నల్ని సంధించి, సమాధానాలు తెలుసుకుంటున్నారు.

మార్చి 2 నుంచి 4 వరకు క్రెడాయ్ ప్రాపర్టీ షో..



క్రెడాయ్ ప్రాపర్టీ షో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జనార్దన్‌రెడ్డి తదితరులు

సోమాజిగూడా: దేశంలోనే హైదరాబాద్ నగరం అత్యంత మెరుగైన సదుపాయాలతో, రియల్ రంగంలో ప్రముఖ గమ్యస్థానంగా మారిందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ బి.జనార్ధన్‌రెడ్డి అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మార్చి 2 నుంచి 4వ తేదీ వరకు హైటెక్స్‌లో నిర్వహించనున్న క్రెడాయ్ ప్రాపర్టీ షో బ్రోచర్‌ను శుక్రవారం సాయంత్రం ఆయన కాకతీయ హోటల్‌లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ..గతంతో పోల్చుకుంటే నిర్మాణ అనుమతులు మరింత వేగవంతంగా ఇస్తున్నామన్నారు. అవినీతి, వేధింపులు గణనీయంగా తగ్గాయన్నారు. 2017 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. క్రెడాయ్ నగర అధ్యక్షులు ఎస్.రాంరెడ్డి మాట్లాడుతూ.. రూ.30 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు ధరల్లో నగరవ్యాప్తంగా పలు ప్రాపర్టీలు ప్రదర్శిస్తున్నామని..సుమారు 200కు పైగా కంపెనీలు ఇందులో పాల్గొంటున్నాయన్నారు. దీన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ కార్యదర్శి రాజేశ్వర్‌తోపాటు ఆనంద్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, బి.రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుల్లుగా గల్లా!

- 'మహా' సంస్థలకు కాసుల పంట
- ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా హెచ్‌ఎండీకు రూ.507 కోట్లు,
- జీహెచ్‌ఎంసీకి రూ.304 కోట్ల ఆదాయం

సాక్షి, సిటీబ్యూరో: లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్) ద్వారా హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీలకు కాసుల వర్షం కురుస్తోంది. ఈ రెండు సంస్థలకు కలిపి ఇప్పటికి దాదాపు రూ.847 కోట్ల ఆదాయం సమకూరింది. దీనిలో హెచ్‌ఎండీఏకు రూ.507 కోట్లు, జీహెచ్‌ఎంసీకి దాదాపు 340 కోట్ల ఆదాయం వచ్చిందని అధికారిక సమాచారం. ఇక నాలాల ఫీజు రూపంలో రూ.166 కోట్లు వచ్చి హెచ్‌ఎండీఏ ఖజానాలో చేరాయి. ఇప్పటివరకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు క్లియర్ అయిన వారిలో మరో 40 శాతం మంది ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు కట్టాల్సి ఉండటం, ఇప్పటికే పరిశీలనలో ఉన్న పది వేలకుపైగా దరఖాస్తులు క్లియర్ అయితే ఈ ఆదాయం మరో రూ.400 కోట్ల వరకు చేరుకునే అవకాశముందని హెచ్‌ఎండీఏ అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్వీకరణ, ఆమోదం అంతా ప్రత్యేకంగా తయారుచేయించిన సాఫ్ట్‌వేర్ సహకారంతో చేపట్టామని, అనుమతుల జారీ పక్కాగా.. పారదర్శకంగా జరుగుతుందని హెచ్‌ఎండీఏ కమిషనర్ టి.చిరంజీవులు తెలిపారు.

మరో రూ.400 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం...

హెచ్‌ఎండీఏ పరిధిలో అక్రమ లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు 2015 నవంబర్‌లో ప్రభుత్వం అవకాశం కల్పించింది. మళ్లీ 2016 డిసెంబర్‌లో 20 శాతం అధిక రుసుంతో మరోసారి క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇలా పాతవి, కొత్తవి కలిపి 1,75,612 దరఖాస్తులు వచ్చాయి. టైటిల్ క్లియరెన్స్, టెక్నికల్ స్క్రూటిని, సైట్ ఇన్‌స్పెక్షన్, ఫైనల్ ప్రాసెసింగ్ ఇష్యూ...ఇలా నాలుగు దశల్లో 84,705 దరఖాస్తులను ఆమోదించారు. ప్రభుత్వ భూములు, సీలింగ్, శిఖం, మాస్టర్ ప్లాన్ రోడ్స్ తదితర స్థలాల్లో ఉన్నాయనే వివిధ కారణాలతో 69,675 దరఖాస్తులను తిరస్కరించారు. సైట్ ప్లాన్, లే అవుట్ ప్లాన్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు...ఇలా వివిధ పత్రాలని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయని 1,091 మందికి షార్ట్‌ఫాల్ నోటీసులు పంపారు. ప్రారంభ ఫీజు కట్టనివి 9710 ఉండగా, ప్రాసెస్‌లో ఉన్న 9,906 దరఖాస్తులన్నీ మాస్టర్ ప్లాన్ విభాగంలోనే పెండింగ్‌లో ఉన్నాయి. వీటి క్లియరెన్స్‌కు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినా ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. సంక్రాంతిలోపు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయి. అయితే ఈ దరఖాస్తులు క్లియర్ అవడంతో పాటు ఇప్పటికే ఫీజు ఎస్‌ఎంఎస్ అందుకున్న వారు చెల్లిస్తే ఎల్‌ఆర్‌ఎస్ ఆదాయం రూ.900 కోట్లకు చేరుకోనుంది.

శివార్లలో ఊపందుకున్న అభివృద్ధి...

ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా వచ్చిన నిధులను నగర శివారు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పించేందుకు హెచ్‌ఎండీఏ వెచ్చిస్తోంది. తద్వారా శివార్లలో అభివృద్ధి వేగం పెరిగింది. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా హెచ్‌ఎండీఏకు ఇప్పటివరకు వచ్చిన రూ.507 కోట్ల ఆదాయాన్ని ప్రజల మౌలిక వసతులకు ఖర్చుబెడుతున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల స్థానిక సంస్థల నుంచి వస్తున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత అధికారులు అక్కడి అవసరాలకు అనుగుణంగా రోడ్ల విస్తరణ, మురుగు నీటి పారుదల, వీధి దీపాల ఏర్పాటు, సెంట్రల్ మీడియన్‌లు అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో బాగంగానే సంగారెడ్డి మున్సిపాలిటీలో రూ.10 కోట్లు, పటాన్‌చెరులో రూ.మూడు కోట్లతో రహదారుల విస్తరణ, డ్రైనేజీ, సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల వసతుల పనులు శరవేగంగా సాగుతున్నాయి. సంగారెడ్డి పట్టణంలో రూ.6.59 కోట్లతో రెండు కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ ఏర్పాటు, ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. రూ1.09 కోట్లతో 2.6 కిలోమీటర్ల మేర రిచ్–1 సెంట్రల్ మీడియన్ పనులను, రూ1.09 కోట్ల వ్యయంతో 2.6 నుంచి 5.4 కిలోమీటర్ల మేర రిచ్–2 సెంట్రల్ మీడియన్ పనులు చేస్తున్నారు. 5.5 కిలోమీటర్ల మేర సెంట్రల్ మీడియన్‌లో రూ1.34 కోట్లతో వీధి దీపాలు ఏర్పాటుచేస్తున్నారు. నందిగామ గ్రామంలో రూ.48 లక్షల వ్యయంతో 400 మీటర్ల డ్రైనేజ్ లైన్, 1.3 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు పనులు చేస్తున్నారు. రూ.3 కోట్ల 59 లక్షలతో అమీన్‌పూర్‌లో రోడ్ల పనులు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో భువనగిరి మున్సిపాలిటీల్లో సెంట్రల్ మీడియన్ నిర్మాణం, నాలుగు కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ.నాలుగు కోట్ల 20 లక్షలను హెచ్‌ఎండీఏ మంజూరు చేసింది. రంగారెడ్డి జిల్లాలో తొర్రూరులోని ఇంజాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి వై జంక్షన్ వరకు బీటీ రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.రెండు కోట్ల 95 లక్షలను మంజూరు చేసింది. భువనగిరి, తొర్రూరు పనులు తొందర్లోనే మొదలవుతాయని హెచ్‌ఎండీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు.

జీహెచ్‌ఎంసీకి మరింత పెరగనున్న ఆదాయం..

జీహెచ్‌ఎంసీలో చాలా మంది దరఖాస్తుదారులు చెల్లించాల్సిన పూర్తి ఫీజులు చెల్లించకపోవడంతో ఇంకా చాలా నిధులు రావాల్సి ఉంది. అందరూ చెల్లిస్తే మూడు నాలుగు రెట్ల ఆదాయం పెరిగే అవకాశం ఉంది. వచ్చిన నిధుల్ని జీహెచ్‌ఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సార్‌డీపీ, తదితర అభివృద్ధిపనుల కోసం వినియోగిస్తున్నారు.

హెచ్‌ఎండీఏకు ఆదాయం ఇలా...

వచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు: **1,75,612**
ఆమోదం: **84,705**, షార్ట్‌ఫాల్ **1091**, తిరస్కరణ **69,675**
ప్రాసెస్‌లో ఉన్నవి: **9906**, ప్రారంభ ఫీజు కట్టనివి **9710**, జీహెచ్‌ఎంసీకి బదిలీ అయినవి **525**
వచ్చిన ఆదాయం: రూ. **507** కోట్లు
నాలా ఆదాయం: నాలా రూ.**166** కోట్లు

జీహెచ్‌ఎంసీకి..
మొత్తం దరఖాస్తులు: **85,004**
అనుమతుల జారీ: **13,131**
షార్ట్‌ఫాల్స్: **38,097**
తిరస్కరించినవి: **3698**
ప్రాసెస్‌లో ఉన్నవి: **8291**
ప్రారంభ ఫీజు కట్టనవి: **13,332**
హెచ్‌ఎండీఏకు బదిలీ అయినవి: **595**
వచ్చిన ఆదాయం: రూ. **340** కోట్లు

(Dwaraka) https://t.me/telugudailynews

సాక్షి 24|7 మేడ్చల్ జిల్లా

శనివారం | జనవరి | 6 | 2018

14



ఫారెస్ట్ సెక్షన్ అధికారుల స్నాతకోత్సవం

సుభాష్‌నగర్: అటవీ సంపద పరిరక్షణలో సెక్షన్ అధికారుల పాత్ర ముఖ్యమైనదని రాష్ట్ర ప్రధాన అటవీ సంరక్షణ అధికారి మనోరంజన్ బాంజా పేర్కొన్నారు. శుక్రవారం దూలపల్లి ఫారెస్ట్ అకాడమిలో ఒకటో బ్యాచ్ ఫారెస్ట్ సెక్షన్ అధికారుల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 53 మంది సెక్షన్ అధికారులకు ఆయన సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. వీరిలో పది మంది వివిధ అంశాలలో గోల్డ్ మెడల్ సాధించారు. కార్యక్రమంలో అదనపు ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణ అధికారి పి.రఘువీర్, అకాడమి డైరెక్టర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న సెక్షన్ అధికారులతో రాష్ట్ర ప్రధాన అటవీ సంరక్షణ అధికారి మనోరంజన్ బాంజా

ఉరకలేస్తున్న ఉత్సాహం..

- హోరాహోరీగా క్రికెట్ పోటీలు
- సాక్షి ఎరీనా యూత్‌ఫెస్ట్ 2017



విజేతగా నిలిచిన ఐ క్లాస్ కళాశాల టీమ్



గెలుపొందిన లయోలా కళాశాల టీమ్

కీసర: కళాశాల స్థాయి విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను ప్రపంచానికి తెలియజేయడంతో పాటు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సాక్షి నిర్వహిస్తున్న ఎరీనా యూత్‌ఫెస్ట్ క్రీడా పోటీలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మేడ్చల్ జిల్లా కీసర మండలం భోగారం గ్రామంలోని హోలీమేరి ఇంజనీరింగ్ కళాశాల్లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ పి.భాస్కర్‌రెడ్డి, డీన్ మురళీమోహన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మారావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, కళాశాల ఏఓ దుర్గాప్రసాద్, శర్మ తదితరులు క్రీడాపోటీలను తిలకించగా, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు పర్యవేక్షించారు.

క్రికెట్ పోటీ విజేతల వివరాలు..

మొదటి మ్యాచ్‌లో తిరుమల కళాశాల టీమ్ హాజరుకాకపోవడంతో ఎస్‌వీఐటీ కళాశాల టీమ్‌ను విజేతగా ప్రకటించారు. రెండవ మ్యాచ్‌లో ఎంఆర్ఐటీ కళాశాల టీమ్, వేద డిగ్రీ కళాశాల టీమ్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందగా, దినేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇక మూడో మ్యాచ్‌లో లయోలా డిగ్రీ, పీజీ కళాశాల టీమ్, సెయింట్ మేరీ కళాశాల టీమ్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందగా, సంజయ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. నాల్గో మ్యాచ్‌లో ఐ క్లాస్ సీఈఆర్ జూనియర్ కళాశాల టీమ్, హిట్స్ డిప్లొమా కళాశాల టీమ్‌పై 9 వికెట్ల తేడాతో గెలుపొందగా, రోహిత్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

క్రీడాకారులకు ఉపయుక్తం



సాక్షి ఎరీనా యూత్‌ఫెస్ట్ మాలాంటి క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇందులో మా కళాశాల టీమ్ పాల్గొనడంతో మాకు, మా కళాశాలకు మంచి పేరు లభిస్తోంది.

– ప్రవీణ్, క్రికెట్ క్రీడాకారుడు

సత్తా చాటే అవకాశం...



సాక్షి ఎరీనా క్రీడా పోటీలతో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ కళాశాలకు చెందిన క్రీడాకారులంతా ఒక్క చోట చేరి తమ సత్తాను చూపించే అవకాశాన్ని సాక్షి ఎరీనా కల్పించింది. ముున్ముందు ఇలాంటి టోర్నమెంట్లు మరిన్ని నిర్వహించాలి.

–కార్తీక్‌రెడ్డి, క్రికెట్ క్రీడాకారుడు

మల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్‌కు ఉత్తమ అవార్డు



మేడ్చల్‌రూరల్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డికి గ్రేటర్ నోయిడాలోని బెన్నెట్ విశ్వవిద్యాలయం ఉత్తమ ప్రభావశీలి నాయకుడిగా అవార్డు దక్కింది. ఈ మేరకు శుక్రవారం ఐయుసీఈఈ ప్రతినిధి కృష్ణ వేదుల చేతుల మీదుగా ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అవార్డు అందుకున్నారు. ఇంజినీరింగ్ విద్యలో పరివర్తన అనే అంశంపై బెన్నెట్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయంగా ప్రఖ్యాతి గడించిన ఐయుసీఈఈ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ అంతర్జాతీయ సదస్సులో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డితో పాటు నలుగురు అధ్యాపకులు పాల్గొన్నారు. మల్లారెడ్డి కళాశాలలో 6 ఏళ్లుగా తీసుకున్న నిర్ణయాలు, పాఠ్యాంశాల రూపకల్పనలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు, పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఐయుసీఈఈ వారు తనను ఉత్తమ ప్రభావశీలి నాయకుడిగా ఎంపిక చేసి అవార్డు అందించడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. తనకు ఈ పురస్కారం రావడంలో యాజమాన్యం, సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. అంతర్జాతీయ సదస్సులో తమ బృందం 8 పరిశోధన పత్రాలను సమర్పించినట్లు ఆయన తెలిపారు.

పెరిగిన ధాన్యం సేకరణ

- ఖరీఫ్‌లో సేకరించినది 2,602 మెట్రిక్ టన్నులు
- రూ. 4.13 కోట్ల చెల్లింపు
- 691 మంది రైతులకు లబ్ధి

కీసరటౌన్: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పోయిన ఖరీఫ్ సీజన్‌తో పోల్చుకుంటే ఈసారి ఖరీఫ్‌లో వరి ధాన్యం సేకరణ పెరిగింది. గత ఖరీఫ్‌లో కేవలం 500 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించగా, ఈ సారి ఖరీఫ్‌లో 2,602 మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం సేకరించగలిగారు. తమకు కేటాయించిన లక్ష్యాన్ని మించి ధాన్యాన్ని సేకరించటంలో జిల్లా పౌరసరఫరాల శాఖ సఫలీకృతమైంది. కాగా పోయిన సీజన్‌లో కేవలం 103 మంది రైతుల నుంచే ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఈ శాఖ ఈ సారి 691 మంది రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించగలిగింది. ఇందుకు గాను రూ.4,13,59,166 కోట్లను రైతులకు మద్దతు ధర కింద చెల్లించింది.

మద్దతు ధర చెల్లించటమే లక్ష్యం...

రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లించే ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లాలో రైతుల నుంచి నేరుగా ధాన్యం సేకరించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మేడ్చల్ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో అక్టోబర్ నెలలో 7 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో, ఎదులాబాద్, ప్రతాప సింగారం, శామీర్‌పేట్, లక్ష్మాపూర్, కేశవరం, మేడ్చల్, కీసర ఉన్నాయి. జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమంలో రైతు సేవా సహకార సంస్థలు ముఖ్య పాత్ర పోషించాయి. సీజన్‌లో ముందుకు వచ్చిన రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించాయి. రైతులు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించటానికి ముందుకు రావటం విశేషం. దీంతో, ఈ సారి సీజన్‌లో ధాన్యం సేకరణ పెరిగింది.

రైతులకు పెరిగిన అవగాహన

జిల్లాలో ధాన్యం సేకరణ పోయిన ఖరీఫ్‌తో పోల్చుకుంటే ఈ సారి పెరిగింది. రైతుల్లో అవగాహన పెరుగటమే ఇందుకు కారణం. మద్దతు ధర లభిస్తుందన్న భరోసాతో పాటు డబ్బులు సకాలంలో అందుతాయన్న ధైర్యం కలుగటం వల్లే రైతులు ఈ కేంద్రాల్లో ధాన్య విక్రయించటానికి ముందుకు వచ్చారు. అదేవిధంగా తూకంలో తేడా ఉండదని వారు భావించారు. దీంతో ధాన్యం సేకరణ పెరిగింది.

నేడు టీఎన్జీవో జిల్లా 'ఈసీ' మీటింగ్

కీసరటౌన్: మేడ్చల్ జిల్లా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ ఈ నెల 6న మధ్యాహ్నం 2:00 గంటలకు కలెక్టరేట్‌లోని 'బి-బ్లాక్'లో ఉన్న జిల్లా కార్యాలయంలో జరుగుతుందని జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్ తెలిపారు. జిల్లాలోని టీఎన్జీవోస్ అన్ని శాఖల, ఫోరంల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

టార్గెట్.. రూ.108.12 కోట్లు

ఇప్పటి వరకు పన్ను వసూళ్లు రూ.43.27 కోట్లు • మిగతా మూడు నెలల్లో పంచాయతీలకు రోజు వారీ టార్గెట్

సాక్షి,మేడ్చల్ జిల్లా: పంచాయతీ రాజ్ శాఖ 2017–18 ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లపై నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించేందుకు అన్ని చర్యలకు సిద్ధమవుతున్నది. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి, నీటి, లైబ్రరీ పన్నులతో పాటు అద్దెలు, వేలం పాటలు, లైసెన్సు ఫీజులు తదితర అన్ని రకాల పన్నులు కలుపుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.108.12 కోట్లు వసూళ్ల లక్ష్యంగా జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ముందుకు సాగుతున్నప్పటికీ, ఇప్పటి వరకు రూ.43.27 కోట్ల పన్నులు మాత్రమే వసూలయ్యాయి. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్నప్పటికీ 40.02 శాతం మాత్రమే పన్నులు వసూలు కావటంతో.. మిగతా రూ.64.85 కోట్ల పన్ను వసూలుపై తగిన కార్యాచరణతో ముందుకు వెళ్లేందుకు జిల్లా పంచాయతీ శాఖ చర్యలు తీసుకుంటోంది.

చివరి మూడు నెలలు కీలకం...

గ్రామ పంచాయతీల్లో సాధారణంగా పన్నుల వసూళ్లకు చివరి మూడు నెలలు జనవరి, ఫిబ్రవరి, మార్చి కీలకం కావటంతో ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. ఈ మూడు నెలల కాలంలో పన్ను వసూళ్లకు గ్రామ పంచాయతీల్లో రోజు వారీగా టార్గెట్లను విధించటం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవాలని పంచాయతీ శాఖ యోచిస్తోంది. అందులో భాగంగా గ్రామ పంచాయతీలు వారీగా పెండింగ్ పన్నుల వివరాలను లెక్క గట్టి... 90 రోజులకు విభజించి... రోజువారీగా పన్నుల వసూళ్లపై దృష్టి సారిస్తున్నారు. పన్ను వసూళ్లపై మానిటరింగ్ చేయటానికి జిల్లా పంచాయతీ శాఖ తమ కార్యాలయంలో సిబ్బందిని నియమించింది. రెగ్యులర్‌గా ఈఓపీఆర్డీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామంలో రోజువారీగా వసూలు చేసిన పన్నుల వివరాలను సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పంచాయతీ కార్యాలయానికి అందించాల్సి ఉంటుంది. ఇక్కడి నుంచి ఒక రోజుల్లో వసూలైన పన్నుల సమాచారాన్ని రాష్ట్ర ఉన్నతాధికారులకు డీపీఓ కార్యాలయం చేరవేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

నిర్లక్ష్యం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు..

పన్నుల వసూళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించే గ్రామ కార్యదర్శులు, సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు కూడా వెనుకాడబోమని పంచాయతీ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. 2016–17 ఆర్థిక సంవత్సరంలో మేడ్చల్ జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న 77 గ్రామ పంచాయతీల్లో రూ.90 కోట్ల పన్ను వసూలు లక్ష్యంగా ఎంచుకున్న జిల్లా పంచాయతీ శాఖ.. టార్గెట్‌కు అనుగుణంగా రూ.90.58 కోట్లు వసూలు చేసింది. టార్గెట్‌ను అధిగమించి అదనంగా రూ.58 లక్షలు వసూలు చేసిన అనుభవంతో ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా టార్గెట్‌ను అధిగమించే దిశగా తగిన కార్యాచరణతో ముందుకు వెలుతోంది. అవసరమైతే పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని భావిస్తోంది.

జిల్లాలో పన్ను వసూళ్లు ఇలా...

మండలం	పన్ను వసూళ్ల టార్గెట్	వసూలైన పన్ను రుసుం
కుత్బుల్లాపూర్	రూ.54.37 కోట్లు	రూ.27.04 కోట్లు
శామీర్‌పేట్	రూ.12.64 కోట్లు	రూ. 6.05 కోట్లు
కీసర	రూ.14.60 కోట్లు	రూ. 3.12 కోట్లు
మేడ్చల్	రూ. 13.01 కోట్లు	రూ. 2.40 కోట్లు
ఘట్కేసర్	రూ.13.28 కోట్లు	రూ.4.65 కోట్లు
మొత్తం	రూ.108.10 కోట్లు	రూ.43.26 కోట్లు


(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

లక్ష్యాల సాధనకు దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం



బొమ్మనబోయిన శ్రీనివాస్,
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ



స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

పరిచయం: రాజ్యం మనుగడకు ప్రధాన ఆధారం.. రాజ్యాంగం. ప్రతి ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అత్యవసరం. ఒక దేశ ప్రభుత్వ యంత్రాంగ రథచక్రాలు సాఫీగా సాగేందుకు రాజ్యాంగ సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. రాజ్యాంగం అంటే.. దేశ పాలనా స్వభావం, లక్ష్యాల సాధన కోసం దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, ఆసక్తులు, ఆదర్శాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణాన్ని, రాజ్యాంగ సభ ఉద్దేశాలను, భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను ఈ పాఠం స్థూలంగా వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ అధ్యయనం ద్వారా విద్యార్థులు భారత రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుంటారు.

- బ్రిటీష్ సామ్రాజ్యవాద, వలసవాద పాలన నుంచి భారతదేశం 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అయితే స్వాతంత్ర్యానికి ముందే స్వతంత్ర భారత ప్రభుత్వ పాలనా విధానాల రూపకల్పన (రాజ్యాంగం) అవసరాన్ని గుర్తించారు. అందులో భాగంగా రాజ్యాంగ రచనకు 389 మంది మేధావులతో 1946, ఆగస్టులో రాజ్యాంగ సభ (పరిషత్తు) ఏర్పడింది. వీరిలో 292 మంది వివిధ రాష్ట్రాల నుంచి, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి, 4 గురు చీఫ్ కమిషనర్ (కేంద్రపాలిత) ప్రాంతాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో వివిధ వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో 26 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారితోపాటు 9 మంది మహిళలు కూడా ఉన్నారు. మెజార్టీ సభ్యులు మాత్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, తర్వాత స్థానంలో ముస్లింలీగ్ పార్టీకి చెందినవారు ఉన్నారు. అయితే 1947, ఆగస్టు 14న దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఆవిర్భవించింది. దాంతో పాకిస్తాన్‌కు చెందిన 90 మంది సభ్యులు తగ్గి, రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కు చేరింది. రాజ్యాంగ సభ సభ్యులంతా ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికవ్వలేదు. అయినప్పటికీ దేశ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరచాల్సిన వివిధ అంశాల అధ్యయనానికి కొన్ని కమిటీలను ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీ అతి ముఖ్యమైంది. దీన్ని 1947, ఆగస్టు 29న ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలోని 6 గురు సభ్యులు గల ఈ కమిటీ రాజ్యాంగ సభ సమావేశాల చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభతో ఆమోదం పొంది 1950, జనవరి 26 నుంచి పూర్తిగా అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా జనవరి 26న గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.
- ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉండగా, రాజ్యాంగం ఆమోదం పొందే సమయానికి 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. తర్వాత కాలంలో రాజ్యాంగానికి వివిధ సవరణలు చేయడంతో రాజ్యాంగ అధికరణల సంఖ్య 448కు, షెడ్యూళ్ల సంఖ్య 12కు చేరుకున్నాయి. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.
- ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అవి.. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ, అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ. ఇండియాలో మొదటి పద్ధతి అమల్లో ఉంది. రెండో తరహా వ్యవస్థకు అమెరికా మంచి ఉదాహరణ.
- ఏకీకృత విధానం (ఏకకేంద్ర), సమాఖ్య విధానమనే రెండు రకాల రాజ్యాంగ రూపాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం.. సమాఖ్య లక్షణాలతోపాటు ఏకీకృత లక్షణాలు కూడా కలిగుంది. భారతదేశ రాజ్యాంగంలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాల్లో ఉన్న మంచి సమాఖ్య లక్షణాలు లేవు. అదే సమయంలో బ్రిటన్‌లో ఉన్న పూర్తి ఏకీకృత లక్షణాలు కూడా లేవు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించారు.
- పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల ప్రకారం రాజ్యాంగాన్ని సవరించొచ్చు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం, లౌకికత్వం, సమగ్రత' పదాలను చేర్చారు. ఇది రాజ్యాంగ ప్రవేశికకు చేసిన ఏకైక సవరణ.
- కేశవానంద భారతి వర్సెస్ కేరళ (1973) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సూత్రాల గురించి ప్రస్తావించింది. వీటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

4 మార్కుల ప్రశ్న

1. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలుంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?
(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం)

జ: పై వ్యాఖ్యతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఏ దేశ రాజ్యాంగంలోఅయినా కొన్ని మౌలిక సూత్రాలుంటాయి. అవి.. రాజ్యాంగ స్వరూపాన్ని, ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన మౌలిక సూత్రాల లక్ష్యాలకు అనుగుణంగా వ్యవస్థలో మార్పులు రావాలి. దీంతోపాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజలు రాజ్యాంగ పద్ధతిలో వ్యవస్థతో తలపడినప్పుడే ఈ సామాజిక మార్పు సాధ్యమవుతుంది. నేను ఈ వాస్తవాలతో ఏకీభవించడానికి కారణాలు..

- దేశ సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. ప్రజలే పాలకులు, ప్రజల కోసం ప్రజలే చట్టాలు చేసుకుంటారు. ప్రజలతో కూడిందే వ్యవస్థ. ఇలాంటి వ్యవస్థలో అభివృద్ధి పూర్వక మార్పులకు ప్రజలు సిద్ధపడాలి.
- లౌకిక, సామ్యవాద సూత్రాలు జాతీయ సమైక్యతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తాయి. పాలనా వ్యవస్థ వీటిని అమలు చేయాలి. ప్రజలు జాగరూకులై అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. పాలనా వ్యవస్థ ప్రజల కోరికలు, ఆకాంక్షలను పట్టించుకోనప్పుడు ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.
- రాజ్యాంగ సూత్రాల ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించాలి. అలాగే పౌరుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలి. వీటి ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో ఫలప్రదమైన మార్పులు సంభవిస్తాయి. తద్వారా సామాజిక మార్పును ఆశించవచ్చు.
- రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాలనా వ్యవస్థ విస్మరించినప్పుడు ప్రజలు సమూహంగా ఏర్పడి సామాజిక వ్యవస్థలో మార్పు కోసం ప్రజాప్రతినిధులతో కూడిన పాలనా వ్యవస్థతో తలపడాల్సి వస్తుంది. రాజ్యాంగం కూడా దీన్నే కోరుకుంటుంది. పాలనా వ్యవస్థకు సామాజిక వ్యవస్థే ఆధారం.

2 మార్కుల ప్రశ్నలు

1. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు ఎలాంటి స్వయంప్రతిపత్తి కల్పించారో తెలపండి.
(సమాచార సేకరణ నైపుణ్యం)

జ: భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 40వ ప్రకరణ.. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు, గ్రామాలకు స్వయం పాలనాధికారాల గురించి ప్రస్తావించింది. దానికి అనుగుణంగా పార్లమెంట్ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ.. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. దీంతోపాటు గ్రామ స్వయంపాలనకు అవసరమైన అధికారాలు, విధులు, బాధ్యతలను పంచాయతీ వ్యవస్థలకు కల్పించింది. వాటిలో ముఖ్యమైనవి.. గ్రామసభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్, మూడంచెల వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు, నిర్దేశిత పదవీకాలం తదితరాలు.

2. భారత్, అమెరికా సమాఖ్య వ్యవస్థల మధ్య ముఖ్య భేదాలను పేర్కొనండి. *(విషయావగాహన)*

జ: అమెరికా, ఇండియాల్లో సమాఖ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ దేశాల్లో అనుసరిస్తున్న సమాఖ్య విధానాల్లో స్పష్టమైన తేడాలున్నాయి. అవి..
భారత సమాఖ్య వ్యవస్థ: 1. ఏక పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ఏక న్యాయ వ్యవస్థ, 2. సివిల్, క్రిమినల్ చట్టాల్లో సారూప్యత, ఏక విధానం, 3. అఖిల భారత సర్వీసులు.
అమెరికా సమాఖ్య వ్యవస్థ:
1. ద్వంద్వ పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థలు. 2. చట్టాల్లో సారూప్యత, ఏక విధానం లేదు 3. ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసులు.

3. అధ్యక్ష తరహా, పార్లమెంటరీ తరహా వ్యవస్థల మధ్య తేడా ఏమిటి?

జ: అధ్యక్ష తరహా వ్యవస్థ: దేశ పరిపాలనాధికారాలన్నీ అధ్యక్షుడి చేతిలోనే ఉండే ప్రభుత్వ వ్యవస్థ. అధ్యక్షుణ్ని ప్రభుత్వాధినేత, దేశాధినేత అని కూడా పిలుస్తారు. అధ్యక్షుడు ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు. **ఉదా:** అమెరికా
పార్లమెంటరీ తరహా వ్యవస్థ: పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సీట్లు పొందిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలను మంత్రిమండలి నిర్వర్తిస్తుంది. ఈ విధంగా శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖల అధికారాల సమన్వయంతో కూడిన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ అంటారు. మంత్రిమండలి నాయకుడిని ప్రధానమంత్రి అంటారు. ఆయనే ప్రభుత్వాధినేతగా ఉంటారు. ఆయన సలహాలు, సూచనల మేరకే దేశాధినేత అయిన అధ్యక్షుడు (రాష్ట్రపతి) నడుచుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో వాస్తవ కార్యనిర్వాహణాధికారి ప్రధానమంత్రి.
ఉదా: బ్రిటన్, ఇండియా

1 మార్కు ప్రశ్నలు

1. రాజ్యాంగ ముసాయిదా సంఘం అంటే ఏమిటి? దాని చైర్మన్ ఎవరు?
జ: రాజ్యాంగ సభ నియమించిన వివిధ కమిటీల నివేదికలపై రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయాల సారాంశం ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించే మేధావుల బృందం (కమిటీ). భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్. అంబేద్కర్.

2. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?
జ: రాజ్యాంగ స్థూల స్వరూపాన్ని క్లుప్తంగా పరిచయ వాక్యాలతో చెప్పే పత్రమే రాజ్యాంగ ప్రవేశిక. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతోంది. దీన్ని రాజ్యాంగానికి దర్పణంగా, ముందుమాటగా కూడా పేర్కొంటారు.

3. ఏకీకృత విధానం, సమాఖ్య విధానం మధ్య ప్రధానమైన తేడా ఏమిటి?
జ: ఏకీకృత విధానం: దేశ పాలనాధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండటం. ఇది ఏకకేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ముఖ్య లక్షణం. **ఉదా:** బ్రిటన్.
సమాఖ్య విధానం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజితమై ఉండటం.
ఉదా: అమెరికా, ఇండియా మొదలైనవి.

4. ఉమ్మడి జాబితా అంటే ఏమిటో తెలపండి.
జ: ఉమ్మడి జాబితా: కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడిగా గల అధికారాలను తెలిపే అంశాల జాబితాను ఉమ్మడి జాబితా అంటారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య చట్టాలు చేసే అధికారాలు విభజితమై ఉంటాయి. **ఉదా:** భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో 47 అంశాలను పేర్కొన్నారు.

5. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?
జ: రాజ్యాంగబద్ధంగా దేశ మౌలిక రాజ్యాంగంలో చేసే అవసరమైన మార్పునే రాజ్యాంగ సవరణ అంటారు. సవరణ అంటే రాజ్యాంగంలో అప్పటికే ఉన్న అధికరణలను తొలగించవచ్చు లేదా మార్చవచ్చు, కొత్తవాటిని చేర్చవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టసభలు ఆమోదిస్తాయి.



'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'

(Dwaraka) https://t.me/telugudailynews



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ
కళాశాల, నల్లగొండ





మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లోరెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒబ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ పయిస్
4) పోప్ 5వ పయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రష్యన్ల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్త దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీనియన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్' పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యెట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) అగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. 'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లోరెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జొరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ప్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్' అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం

57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం


58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జ్ వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find General Essays,
General Knowledge and Jobs
సాక్షి SAKSHI EDUCATION
Get it on GOOGLE PLAY
Available for Windows Phone
www.sakshieducation.com



(Dwaraka) https://t.me/telugudailynews

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

GEMINI

07.00 సకల సిద్ధి
07.30 అనుగ్రహం
08.00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి
08.30 **మనసున్న మారాజు (సినిమా)**
12.00 **శ్రీ ఆంజనేయం (సినిమా)**
15.00 **మురారి (సినిమా)**
18.30 **పటాస్ (సినిమా)**
21.30 కిర్రాక్ కబడ్డీ
22.30 **మనసున్న మారాజు (సినిమా)**

maa

06.30 సిల్వర్ స్క్రీన్
07.00 హరహర మహాదేవ
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 జానకి రాముడు
09.00 **రఘువరన్ బీటెక్ (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 అగ్నిసాక్షి
13.00 కుంకుమపువ్వు
13.30 చూపులు కలిసిన శుభవేళ
14.00 కార్తీకదీపం
14.30 **వీడొక్కడే (సినిమా)**
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 అగ్నిసాక్షి
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 కార్తీకదీపం
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 సుందరకాండ
21.30 **సినిమా చూపిస్త మావ (సినిమా)**

Z తెలుగు

07.30 శ్రీకరం శుభకరం
08.00 డ్రామా జూనియర్స్ 2
09.00 ప్రభాస్ వి-కేర్
09.30 అనూస్ బ్యూటీ
10.00 **అవును 2 (సినిమా)**
12.00 **దోర (సినిమా)**
14.00 డ్రామా జూనియర్స్-2 గ్రాండ్ ఫైనల్
18.00 పక్కింటి అమ్మాయి
18.30 రామా... సీత...
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్-2
21.30 బెస్ట్ ఆఫ్ జీ గోల్డెన్ అవార్డ్స్

భక్తి TV

06.00 శ్రీ విష్ణు సహస్రం
06.30 గోవింద నామాలు
07.00 అర్చన
07.30 శ్రీ వేంకటేశ్వర స్తోత్రం
08.00 త్యాగయ్య (డాక్యుమెంటరీ)
08.30 శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు లైవ్
11.00 ధర్మసందేహాలు
16.30 పుణ్యక్షేత్రం
17.00 శ్రీ విష్ణు సహస్రం
17.30 శ్రీ వేంకటేశ్వర స్తోత్రం
18.00 హనుమాన్ చాలీసా
19.00 భక్తి విశేషాలు
19.30 శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు
21.00 దుర్గా సప్తశతి
21.30 మహాభారత పాత్రలు
22.00 ధర్మసందేహాలు
22.30 భక్తి విశేషాలు
23.00 గోదామృతం

STAR SPORTS 1

19.00 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
19.20 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: లైవ్ చెన్నై స్మాషర్స్ × అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్

STAR SPORTS 2

13.50 ఐ-లీగ్ 2017/18: లైవ్
17.05 క్రికెట్ ఆల్ రౌండర్: రోహిత్‌శర్మ
17.20 ఐ-లీగ్ 2017/18: లైవ్
19.30 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
19.50 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీ వర్సెస్ ఎఫ్‌సీ గోవా లైవ్
22.00 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: పోస్ట్ షో లైవ్
23.00 సూపర్‌స్టార్స్

TEN 1

05.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: బోస్టన్ వర్సెస్ మిన్నెసొటా లైవ్
13.00 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్: లైవ్
14.00 ఇండియా టూర్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా 2018:1వ టెస్ట్ డే2 లైవ్
21.00 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్: లైవ్

SONY SIX

05.00 ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 3 లైవ్
13.30 కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: మెల్‌బోర్న్ స్టార్స్ వర్సెస్ మెల్‌బోర్న్ రెనెగడ్స్ లైవ్
20.30 కతర్ ఎక్సాన్‌మొబిల్ ఓపెన్ 2018: ఫైనల్స్ లైవ్




టెన్-1
మ.02.00: ఇండియా టూర్ ఆఫ్ సౌతాఫ్రికా 2017/18: 1వ టెస్ట్ డే 2 లైవ్




సోనీ సిక్స్
ఉ.05.00: ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 3 లైవ్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2




హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2:ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఒక్క క్షణం:
ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.1.40, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.30, సా.4.35, రా.7.30, 10.35; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, సా.4.40, రా.10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.00, సా.4.15, రా.10.45; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.15, మ.2.10, రా.7.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, సా.4.20, రా.7.30; సినీపొలిస్ (కూకట్‌పల్లి) ఉ.10.20, మ.1.45, రా.7.40; సినీపొలిస్ (అత్తాపూర్) మ.1.50, రా.7.40, 10.50; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.25, రా.10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.10, రా.10.10; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.00, 2.30, 6.00, 9.30; మల్లికార్జున (కూకట్‌పల్లి) మ.1.15, రా.8.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.1.45, రా.7.15; ప్రశాంత్ (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.15, సా.4.30, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.30, సా.5.15, రా.11.00; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; రాజ్యలక్ష్మి కాంప్లెక్స్ (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, సా.4.35, రా.7.35; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, సా.6.00; షెహన్‌షా (చింతల్) మ.2.45; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, సా.6.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.00, సా.4.30, రా.10.50; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.10, రా.7.20; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, సా.6.00;



హలో: అర్జున్ (కూకట్‌పల్లి) 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.40, సా.4.45, రా.7.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, సా.4.50, రా.7.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.50; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.45, రా.7.15, 10.00; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.40, రా.8.00; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) సా.4.15, రా.7.10; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.7.40, 10.15; సినీపొలిస్ (కూకట్‌పల్లి) సా.4.15; సినీపొలిస్ (అత్తాపూర్) మ.3.50; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.50, రా.7.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.10; జ్యోతి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.45, సా.6.30, రా.9.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.4.30; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) ఉ.10.30, మ.1.10, రా.8.10, 10.45; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.40, రా.10.30; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.20, రా.8.10, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.45, రా.8.10; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.50; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.50, రా.7.40; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; షెహన్‌షా (చింతల్) మ.2.30, రా.9.30; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, రా.9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) సా.6.15;



2 కంట్రీస్:
ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.30, రా.10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.30; జ్యోతి (ఐడీపీఎల్ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) సా.6.15, రా.9.45; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీనివాస (ఉప్పల్) మ.2.30, సా.6.30, రా.9.30; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; శివపార్వతి (కూకట్ పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్ నగర్) మ.2.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) రా.9.15; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00;



MCA (మిడిల్ క్లాస్ అబ్బాయి):
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.35, మ.1.40, రా.7.40, 10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, సా.4.40, రా.7.35, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.50, రా.7.20; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.30, మ.1.50, సా.4.40, రా.7.30, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.45, 10.45; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, రా.7.35, 10.15; సినీపొలిస్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.15, రా.7.10, 10.10; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.45, మ.1.10, 3.55, రా.7.55, 10.15; సినీపొలిస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.12.55, సా.6.35, రా.9.30; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.15, రా.8.00, 10.30; మహేశ్వరి (మహేశ్వరం) 11.00, 2.00, 6.00, 9.00; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; మంజు (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.5.10, రా.8.00, 10.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.25, సా.4.20, రా.7.00; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, మ.2.40, సా.6.20, రా.9.30; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.15, మ.1.00, 3.45, సా.5.15, రా.8.35, 11.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.45, రా.7.35, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.35, సా.4.25, రా.7.45, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.50, రా.7.35, 10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, మ.1.10, సా.4.50, రా.7.55, 11.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, మ.1.40, రా.7.20, 10.35; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.30, సా.6.30; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మీకళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ ఉ.11.00, మ.2.00, రా.9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) 11.30, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.15, సా.6.15; శివరంజని (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత 11.15, 2.15, 6.00, 9.00; వెంకటేశ్వర సినీస్క్వేర్ (పటాన్‌చెరువు) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానా గ్రౌండ్స్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.40, 10.50; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 6.00, 9.15;

శ్రీ చిలుకురు బాలాజీ:
దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 6.00, 9.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీనివాస (ఉప్పల్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) ఉ.11.30;

ప్రాజెక్ట్ జెడ్:
లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.40; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) మ.2.15;

మాతంగి:
అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) మ.2.30, సా.6.00, రా.9.00; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15;

అమెజాన్ ఓబీజాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.40, సా.4.40; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00;

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: సప్తగిరి (చిక్కడపల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఇన్సిడియస్-ద లాస్ట్ కీ: శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00;

హిందీ



టైగర్ జిందా హై:
ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) రా.10.20; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.30, రా.7.40, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.35, రా.7.40, 10.30;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.30, మ.1.00, సా.4.30, రా.7.15; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) మ.1.25, రా.7.00, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.35, సా.4.25, రా.10.20; సినీపొలిస్ (కూకట్‌పల్లి) మ.1.30, రా.7.15, 10.30; సినీపొలిస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.1.15, సా.4.30, రా.7.45, 11.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.00, సా.4.45, రా.7.30, 11.00; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.50, రా.9.50; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10, మ.1.10, 1.55, సా.4.00, రా.7.30, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.10, 11.35, మ.12.55, సా.4.30, రా.7.15, 9.30, 10.00; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; ప్రసాడ్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) ఉ.10.30, మ.1.35, సా.4.40, రా.7.45, 10.50; ప్రసాడ్స్ లార్జ్ స్క్రీన్ సా.5.10, రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, మ.1.10, రా.7.35, 10.10; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.05, సా.4.00, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, 11.15, మ.2.20, సా.4.45, రా.7.05, 10.30; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.30, మ.1.15, సా.4.45, రా.7.25, 11.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.30, సా.4.30; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, మ.2.15, రా.9.15;

(Dwaraka) https://t.me/telugudailynews

హిందీ

అమెజాన్ ఓభీజాన్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) రా.10.25; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.4.35; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.40; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.40; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) 12.00, 3.00, 7.00, 10.00; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) సా.6.00, రా.9.00;

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్:
రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15;

హసీనా: పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) ఉ.11.30, మ.2.30; ప్రియ (మల్లేపల్లి) మ.12.00, మ.3.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) ఉ.11.30, మ.2.30; యాదగిరి 11.30, 2.30, 6.00, 9.00;

ఇంగ్లిష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్:




బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00, సా.5.00, రా.7.40, 10.20; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.11.30, మ.2.00, సా.5.05, రా.10.00; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.10, మ.1.45, సా.4.35, రా.10.10; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.30, మ.2.10, సా.5.00, రా.10.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, మ.1.20, సా.4.50, రా.7.20, 10.50; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.20, మ.1.55, రా.7.45, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, మ.1.45, రా.7.15, 10.45; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.35, రా.11.00; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.10.00, మ.2.40; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.05, మ.1.45, రా.7.30, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.30, సా.4.25, రా.7.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.4.55, రా.7.50, 10.30;

పిచ్ పర్‌ఫెక్ట్ 3:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.55, సా.4.40, రా.10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.30; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) మ.12.05, సా.5.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.45, రా.10.30; సినీపోలీస్ (కూకట్‌పల్లి) సా.4.50; సినీపోలీస్ (అత్తాపూర్) మ.12.15, రా.8.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.30, రా.8.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.05, రా.8.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.30, రా.9.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.30, రా.8.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.12.25, 2.00, రా.8.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.1.55, రా.8.05; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.45, రా.9.30;

వండర్:
పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.10;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.5.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

ఆల్ ద మనీ ఇన్ ద వరల్డ్:



సినీపోలీస్ (అత్తాపూర్) సా.4.30, రా.10.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.10, మ.2.10, రా.7.40, 10.40; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ మ.2.35, రా.7.10, 10.20;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.10; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.4.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;

శేష్ నారాయణ్ సస్పెండ్

కార్యదర్శిని తప్పించిన హెచ్‌సీఏ కార్యవర్గం


హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్‌తో శేష్ నారాయణ్ (ఫైల్)

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో మరో అనూహ్య పరిణామం...దాదాపు తొమ్మిది నెలల క్రితం కలిసి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన వ్యక్తుల మధ్య తీవ్ర విభేదాలు...చివరకు కార్యదర్శి శేష్ నారాయణ్‌పై వేటు! అసోసియేషన్ నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనేది శేష్‌పై ప్రధాన ఆరోపణ. ఆయనను కార్యదర్శి పదవి నుంచి తప్పిస్తున్నట్లు అధ్యక్షుడు జి.వివేకానంద్ శుక్రవారం ప్రకటించారు. హైదరాబాద్‌కు సంబంధించిన వేర్వేరు జట్ల ఎంపికలో సెలక్టర్ల పనిలో జోక్యం చేసుకోవడంపై పాటు ఇతరత్రా కూడా ఆయనపై అనేక ఆరోపణలు ఉన్నాయని వివేక్ చెప్పారు. హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌కు వ్యతిరేకంగా ఆయన పలు అంశాల్లో కల్పించుకున్నారని కూడా ఆయన వెల్లడించారు. అంబుడ్స్‌మన్ నరసింహా రెడ్డి పర్యవేక్షణలో శేష్ నారాయణ్‌పై విచారణ కూడా కొనసాగుతుందని కూడా వివేక్ స్పష్టం చేశారు. అయితే తనను సస్పెండ్ చేయడం ఏమాత్రం చెల్లదని శేష్ నారాయణ్ వివరణ ఇచ్చారు. స్వయంగా అధ్యక్షుడే లోధా కమిటీ సిఫారసులకు వ్యతిరేకంగా పదవిలో కొనసాగుతున్నారని...ఆయనపై కోర్టు ధిక్కార కేసును సుప్రీం కోర్టులో వేయనున్నట్లు శేష్ చెప్పారు. 2017 మార్చి చివరి వారంలో వివేకానంద్, శేష్ నారాయణ్ ఒకే జట్టుగా హెచ్‌సీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపికయ్యారు. ఆ తర్వాత ఇద్దరికీ పడకపోవడంతో అసోసియేషన్‌లో కొత్త వివాదాలు మొదలయ్యాయి.

8 నుంచి బాక్సింగ్ టోర్నమెంట్

సాక్షి, హైదరాబాద్: డెన్నిస్ స్వామి స్మారక బాక్సింగ్ చాంపియన్‌షిప్ ఈనెల 8 నుంచి 12 వరకు జరుగనుంది. ఆర్టి సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జరుగుతోన్న ఈ టోర్నీలో 10 వెయిట్ కేటగిరీల్లో పోటీలను నిర్వహిస్తారు. ఈఎంఈ సెంటర్, ఎంఈజీ సెంటర్ బెంగళూరు, బీఈజీ సెంటర్ కిర్కీ పుణే, ఆర్టీ సెంటర్ హైదరాబాద్, ఎంఆర్‌సీ సెంటర్ వెల్లింగ్టన్, మార్థాలీ రెజిమెంటల్ సెంటర్ బెల్గామ్, ఆర్టీ సెంటర్ నాసిక్ రోడ్‌కు చెందిన ఆర్మీ జట్లు ఈ టోర్నమెంట్‌లో తలపడనున్నాయి. ప్రతీ వెయిట్ విభాగంలో విజేతలుగా, రన్నరప్‌లుగా నిలిచిన బాక్సర్లకు నగదు పురస్కారాన్ని అందజేస్తారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం 95734, 07007, 98490 04556 నంబర్లలో సంప్రదించవచ్చు.

అక్కాచెల్లెళ్ల ఘనత

జాతీయ బాక్సింగ్ పోటీలకు రూహి, జూహియా



రూహి


జూహియా

సాక్షి, హైదరాబాద్: నగరానికి చెందిన అక్కాచెల్లెళ్లు రూహీ సమీహా, జూహియా ఆఫ్రీన్ బాక్సింగ్ క్రీడలో సత్తా చాటుతున్నారు. స్కూల్ స్థాయి, యూనివర్సిటీ స్థాయి, జిల్లా స్థాయిల్లో నిలకడగా విజయాలు సాధిస్తూ ఆకట్టుకున్న ఈ అక్కాచెల్లెళ్లు జాతీయ స్థాయిలో రాణించేందుకు సిద్ధమయ్యారు. ముఫకంజా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో బిటెక్ మూడో సంవత్సరం చదువుతోన్న రూహి... తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ టోర్నీలో విజేతగా నిలిచి పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో జాతీయ ఎలైట్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. నేటి నుంచి రోహ్‌తక్‌లో ఈ పోటీలు జరుగుతాయి. నవంబర్‌లో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లోనూ రూహీ తన పంచ్ పవర్‌ను చూపించింది. ఆ పోటీల్లోనూ ఆమె స్వర్ణాన్ని సాధించి ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఓయూకు ప్రాతినిధ్యం వహించింది. మరోవైపు ఆమె చెల్లెలు జూహియా ఆఫ్రీన్ అక్కను మించి క్రీడల్లో తన ప్రతిభను ప్రదర్శిస్తోంది. నాసర్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతోన్న ఆఫ్రీన్‌కు బాక్సింగ్‌తో పాటు స్విమ్మింగ్‌లోనూ మంచి పట్టుంది. జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లోనూ పాల్గొన్న ఆమె నాసర్ స్కూల్ స్పోర్ట్స్ కెప్టెన్ కూడా. స్విమ్మింగ్‌తో పాటు బాక్సింగ్‌లోనూ జూహీ పతకాలను కొల్లగొడుతోంది. గతేడాది జరిగిన జాతీయ స్కూల్‌గేమ్స్‌లో కాంస్యంతో సత్తా చాటింది. నవంబర్‌లో పెద్దపల్లిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ టోర్నీ అండర్–19 విభాగంలో పసిడిపతకాన్ని కైవసం చేసుకుంది. దీంతో ఈనెల 19న మహారాష్ట్రలో జరుగనున్న జాతీయ అండర్–19 బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. గతేడాది వరకు తమ తండ్రి షేక్ నానే సాహెబ్ కోచింగ్‌లోనే బాక్సింగ్ మెళకువల్ని నేర్చుకున్న ఈ అక్కాచెల్లెళ్లు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడమే తమ లక్ష్యమని చెబుతున్నారు.

రాష్ట్ర బేస్‌బాల్ జట్ల ప్రకటన

సాక్షి, హైదరాబాద్: జాతీయ జూనియర్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాలబాలికల జట్లను శుక్రవారం ప్రకటించారు. బాలుర జట్టుకు కెప్టెన్‌గా మణికంఠ, బాలికల జట్టుకు కెప్టెన్‌గా భవిష్య ఎంపికయ్యారు. ఎం. శ్రీకాంత్, కె. సాయికుమార్ కోచ్‌లుగా వ్యవహరించనున్నారు. ఈ జట్లు గుజరాత్‌లో రేపటి నుంచి గురువారం వరకు జరుగనున్న జాతీయ స్థాయి టోర్నీలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

జట్ల వివరాలు

బాలురు: మణికంఠ (కెప్టెన్), హర్షిక్, కరణ్‌జిత్, వంశీ గౌడ్, టిమోన్, శివ కుమార్, ఎం. బాలరాజ్, విష్ణు వర్ధన్, కిరణ్, వెంకటేశ్, జి. వినేశ్, మహేందర్, రోహిత్, శశికాంత్, రవి, హేమంత్, పి. లవుడు (మేనేజర్), ఎం. శ్రీకాంత్ (కోచ్).


బాలికలు: భవిష్య (కెప్టెన్), బి. కోమలిక, మౌనిక, ప్రవిక, శ్రావణి, జె. ప్రియాంక, టి. దివ్య, బి. శిల్ప, శ్రుతి, శ్రావ్య, పి. భాగ్య శ్రీ, నైమా కౌసర్, ప్రీతి, సుష్మా, శిల్ప, యశస్విని, హేమబాయి (మేనేజర్),సాయి కుమార్ (కోచ్).

ఏసీబీకి చిక్కిన జీహెచ్‌ఎంసీ ఫీల్డ్ అసిస్టెంట్..



మోతీనగర్: లంచం తీసుకుంటూ జీహెచ్‌ఎంసీ శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ జి.లింగయ్య ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అల్లాపూర్ డివిజన్‌లో పనిచేస్తున్న ఈయన స్థానికంగా కొనసాగతున్న చెత్త ఆటోలను తొలగిస్తానని ఆటోరిక్షా కార్మికులను కొంతకాలంగా వేధిస్తున్నాడు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. శుక్రవారం సాయంత్రం 5.15 గంటలకు అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ ప్రధానరహదారిపైనున్న మైఫిల్ హోటల్‌లో బాధితుల్లో ఒకరైన కొండప్ప నుంచి రూ.1.80 లక్షలు నగదు తీసుకుంటున్న సమయంలో అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు వలపన్ని అతన్ని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ అశోక్‌కుమార్,ఎస్‌ఐలు వెంకటేశ్వర్, రాజేష్ ఇతర సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు. విచారణ చేపట్టి రిమాండ్‌కు తరలించారు.

తనిష్క్‌కు కాంస్యం



సాక్షి, హైదరాబాద్: జాతీయ జూనియర్ ట్రాక్ సైక్లింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ కుర్రాడు ఎం. తనిష్క్ ఆకట్టుకున్నాడు. న్యూఢిల్లీలో జరగుతోన్న ఈ టోర్నీలో అతను కాంస్య పతకాన్ని సాధించాడు. శుక్రవారం జరిగిన సబ్ జూనియర్ బాలుర 5 కి.మీ స్క్రాచ్ రేస్ ఈవెంట్‌లో తనిష్క్ మూడో స్థానంలో నిలిచాడు.

రేపు త్రోబాల్ సెలక్షన్స్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ త్రోబాల్ సంఘం ఆధ్వర్యంలో గురువారం సెలక్షన్స్ జరుగనున్నాయి. అల్వాల్‌లోని పల్లవి మోడల్ స్కూల్ వేదికగా సాయంత్రం 4 గంటలకు పురుషులు, మహిళల విభాగాల్లో ఈ ఎంపిక పోటీలను నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు సౌత్‌జోన్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్లకు ఎంపికవుతారు. తమిళనాడులోని చెన్నైలో ఈనెల 13, 14 తేదీల్లో సౌత్‌జోన్ త్రోబాల్ చాంపియన్‌షిప్ జరుగుతుంది.

క్రైస్తవులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం



వేదికపై మంత్రులు నాయిని, రాజయ్య, మేయర్ రామ్మోహన్ తదితరులు


రాంగోపాల్‌పేట్: క్రైస్తవులు శాంతి కాముకులని వారిని ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి నాయిని నరసింహారెడ్డి అన్నారు. శనివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నేషనల్ ప్రేయర్ డే నిర్వహించారు. అమెరికాకు చెందిన ఏంజల్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక డైరెక్టర్ ఆనీ గ్రెహం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ క్రైస్తవులను ప్రేమించడం మనందరి ధర్మమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ క్రైస్తవులను ఆదుకునేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. మెదక్ డయాసిస్ బిషప్ సాల్మన్‌రాజు మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిష్టియన్ భవనాన్ని జన సంచారం లేని ప్రాంతంలో నిర్మించి ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎమ్మెల్సీ రాజేశ్వర్, ఎంపీ మల్లారెడ్డి, రాజయ్య, ఎమ్మెల్యేలు జీ సాయన్న, శ్రీనివాసగౌడ్, మేయర్ బొంతు రామ్మోహన్, సీసీటీ చైర్మన్ ఆనీ డానియేల్, ప్రతాప్ కుమార్, విద్యా శ్రవంతి పాస్టర్లు, పాధర్లు, బిషప్ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.4°/13.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

సమాచారం

రేపు 'నీట్' ఉచిత శిక్షణ తరగతులు

చిక్కడపల్లి: 21 సెంచరీ మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో 'నీట్'ఉచిత శిక్షణ తరగతులను ఈ నెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు నల్లకుంటలోని విడ్‌సర్ ప్లాజాలో నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ కృష్ణప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక శాస్త్రంలోని న్యూటన్ గమన నియమాలు అంశాన్ని ఉస్మానియా మెడికల్ కళాశాలకు చెందిన సీనియర్ డాక్టర్లు బోధిస్తారని తెలిపారు. వివరాలకు 99488 39137 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'వినికిడి సమస్యకు ప్రెజర్ పాయింట్ థెరపీ చికిత్స'

పంజగుట్ట: వినికిడి సమస్యతో బాధపడుతున్న వారికి మందులు, శస్త్రచికిత్స అవసరం లేకుండా ప్రెజర్‌పాయింట్ థెరపీ ద్వారా చికిత్స చేయనున్నట్లు సాయి అన్వి క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ హన్స్ పాటిల్ తెలిపారు. ఈ నెల 9, 10వ తేదీల్లో బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని తమ క్లినిక్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు కూడా చేయనున్నట్లు వెల్లడించారు. సమస్య ఉన్న వారు ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి 1 గంట వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం 80088 62455 నంబర్‌లో సంప్రదించవచ్చు.

రాష్ట్రపతిని కలసిన దైవజ్ఞశర్మ



హిమాయత్ నగర్: సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను చెప్పి కొద్దిసేపు రాష్ట్రపతితో ముచ్చటించారు. అనంతరం ఆయనకు గౌతమ్‌బుద్ధ ఫొటోఫ్రేమ్‌ను అందజేశారు.

రేపు ఇస్కాన్ ఆధ్వర్యంలో రథయాత్ర



మాట్లాడుతున్న విదేశీ భక్తురాలు నిత్యకిశోర్ మాతాజీ

పంజగుట్ట: ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన 9వ వార్షిక రథయాత్ర ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ కూకట్‌పల్లి మేనేజర్ శ్రీ మహా శృంగదాస స్వామి తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూకట్‌పల్లి హైదర్‌నగర్ మైసమ్మ దేవాలయం వద్ద మధ్యాహ్నం 1:25 రథయాత్ర ప్రారంభమవుతుందని, జేఎన్‌టీయూ, హౌసింగ్‌బోర్డు, వివేకానందనగర్, కూకట్‌పల్లి మెట్రో షాపింగ్‌మాల్ మీదుగా సాయంత్రం 6:30కి మెట్రో మార్వెల్ గార్డెన్‌కు చేరుకుంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇస్కాన్ వ్యవస్థాపకులు ఆచార్య ప్రభుపాదస్వామి జీవిత చరిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా, అమెరికా, బ్రెజిల్, రష్యా నుంచి 20 మంది భక్తులతో పాటు దక్షిణ భారతదేశం నుంచి పలువురు హాజరు కానున్నట్లు తెలిపారు. సాయంత్రం 8:15 నుండి మహాహారతి, చప్పన్ బోగ్ జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన భక్తులు జీవనాథ్ దాస్, నిత్యకిశోర్ మాతాజీ, గిరి గోవర్ధన్ దాస్, నిత్యానంద ప్రభు, గోవింద వల్లభ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేష్

రాయదుర్గం: ప్రైవేటు ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గచ్చిబౌలి వార్డు కమిటీ సభ్యులు దారుగుపల్లి నరేష్ నియమితులయ్యారు. ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి శుక్రవారం నరేష్‌కు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, ఆర్గనైజర్ రాజేష్‌రెడ్డి, ఎల్లంనాయుడు, శివకుమార్, జగదీష్ పాల్గొన్నారు.

'కేథలిక్ ఎపార్కీ ఆఫ్ శంషాబాద్' బిషప్‌గా రాఫెల్ తట్టల్



హిమాయత్‌నగర్: కేరళ ప్రాంత క్రైస్తవుల కోసం శంషాబాద్‌లో 'ఎపార్కీ ఆఫ్ శంషాబాద్' పేరుతో క్యాథలిక్ డయోసిస్ హెడ్‌క్వార్టర్‌ను ప్రారంభిస్తున్నట్లు 'క్యాథలిక్ డయోసిస్ ఇన్ ఇండియా'ఫాదర్ ఫ్రాన్సిస్ తెలిపారు. ఇది 23 రాష్ట్రాలకు హెడ్ క్వార్టర్‌గా ఉంటుందన్నారు. ఈ హెడ్ క్వార్టర్‌కి బిషప్‌గా 'రాఫెల్ తట్టిల్'ను అభిషేకిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 7న బాలాపూర్‌లోని సీకేఆర్, కేటీఆర్ ఫంక్షన్ హాల్‌లో అభిషేక కార్యక్రమం జరుగుతుందన్నారు. రోమ్ దేశానికి చెందిన తమ సంస్థ మేజర్ ఆర్చ్ బిషప్ 'బిటిట్యూడ్ మార్ జార్జ్ కార్డినల్ అలంచెర్రీ'విచ్చేస్తారని తెలిపారు. అభిషేక సభకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసఫ్, ఏసీబీ మాజీ డైరెక్టర్ ఏకే ఖాన్ హాజరవుతారన్నారు. సమావేశంలో ఫాదర్స్ జోసఫ్ పులవెలి, థామస్, బాబీ మైఖల్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నేడు

- 'గుడ్ డాడీ బ్యాడ్ డాడీ' కామెడీ ప్రోగ్రాం
  రాత్రి. 7 గంటలకు, బిర్లాసెంటర్
- పంచరత్న క్రితిస్ గ్రూప్ సింగింగ్ ప్రోగ్రాం
  ఉ. 11.30 గంటలకు,
  ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఖైరతాబాద్
- త్యాగరాజ ఆరాధన మ్యూజిక్ ఫెస్టివల్
  సా. 6 గంటలకు,
  ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఖైరతాబాద్
- స్నేహలత కూచిపూడి నృత్య ప్రదర్శన
  సా. 5 గంటలకు,
  ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఖైరతాబాద్
- కిస్సగో థియేటర్ ప్రోగ్రాం
  రాత్రి. 8 గంటలకు, లామకాన్, బంజారాహిల్స్
- బాలీవుడ్ బొనాంజా మ్యూజిక్ ప్రోగ్రాం
  రాత్రి. 7 గంటలకు, లామకాన్, బంజారాహిల్స్
- ఫాల్తూబాత్ కామెడీ షో
  సా. 5.30 గంటలకు, లామకాన్, బంజారాహిల్స్
- ఫొటోగ్రఫీపై ఔట్‌డోర్ వర్క్‌షాప్
  సా. 4 గంటలకు, హుస్సేన్‌సాగర్ లేక్

నేడు ఇబ్రహీం చెరువు వద్ద కైట్ ఫెస్టివల్

హిమాయత్‌నగర్: తారామతి బరాదరి చెరువును అభివృద్ధి చేసేందుకు 'కైట్ ఫెస్టివల్' ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు సునీల్ చక్రవర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘకాలంగా చెరువు అభివృద్ధికి నోచుకోక స్థానికులకు ఇబ్బంది కలుగుతోందన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ఈ చెరువు వద్ద కైట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొంటారన్నారు. ఫెస్టివల్‌లో పాల్గొనదలిచిన వారు 88975 66667 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

రాంగోపాల్‌పేట్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోని అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి డీజీఎం రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సమగ్ర సమాచారంతో డైరీ రూపొందించడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు సుక్కయ్య, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, ఉప ప్రధాన కార్యదర్శి వీ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 'నేమ్ అండ్ షేమ్'



సాక్షి, సిటీబ్యూరో: రుణగ్రహీతల నుంచి మొండి బకాయిలు(ఎన్‌పీఏ) రికవరీ చేసేందుకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు శుక్రవారం 'నేమ్ అండ్ షేమ్' కార్యక్రమాన్ని నిర్వహించింది. చీఫ్ రీజనల్ మేనేజర్ శివకుమార్ చతుర్వేది నేతృత్వంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లచ్చయ్య, ఆదర్శనగర్ జనరల్ మేనేజర్ వి.రామమూర్తి, బషీర్‌బాగ్ మేనేజర్ వహీదుల్లా తదితరులు రుణ ఎగవేతదారులైన శ్రీనగర్‌కాలనీ లోని టీసీఐ కన్‌స్ట్రక్షన్ వద్ద ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రుణం తీసుకున్న సొమ్ము తిరిగి చెల్లించాలని నినాదాలు చేశారు.

నీళ్లివ్వకుంటే ఓట్లడగం

- 24 గంటల కరెంట్, ఇంటింటికీ నీళ్లిస్తున్న సర్కార్ మాదే..
- తాగునీటి స్టోరేజీ రిజర్వాయర్ల ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

సాక్షి,సిటీబ్యూరో/ఎల్బీనగర్/మలక్‌పేట్/చాదర్‌ఘాట్: నల్లాల ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేయకుంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లడగబోమని చెప్పిన ధీశాలి, ధైర్యశాలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మున్సిపల్ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది చివరినాటికి ఔటర్ రింగ్‌రోడ్డు లోపలున్న 190 గ్రామాల్లో రూ.700 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టి దాహార్తిని సమూలంగా తీరుస్తామన్నారు. తమ ప్రభుత్వం కరెంట్, తాగునీటి కష్టాలకు శాశ్వతంగా చరమగీతం పాడిందన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో 35 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఏడు భారీ స్టోరేజీ రిజర్వాయర్లను సాహెబ్‌నగర్ రిజర్వాయర్ వద్ద ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రేటర్‌లో విలీనమైన 11 శివారు మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో రూ.1900 కోట్లతో చేపట్టిన పనులను గడువుకు మూడు నెలల ముందే పూర్తి చేశామన్నారు. పనులను సకాలంలో పూర్తిచేసిన జలమండలి ఎండీ దానకిశోర్‌ను ఆయన అభినందించారు.



దివ్యాంగులనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రులు, అధికారులు


ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతున్న మంత్రులు నాయిని, మహమూద్ అలీ, కేటీఆర్

24 గంటల కరెంట్ ఘనత మాదే..

రానేరాదన్న కరెంట్‌ను 24 గంటల పాటు ఇస్తూ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపామని మంత్రి అన్నారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌ను వెనక్కునెట్టి 3 వేల మెగావాట్ల సౌర విద్యుదుత్పత్తితో మన మొదటిస్థానంలో ఉందన్నారు. రాష్ట్రం సాకారమైనప్పుడు 4,370 మెగావాట్ల విద్యుదుత్పత్తి ఉండగా.. ప్రస్తుతం 14 వేల మెగావాట్లకు చేరిందన్నారు. పరిశ్రమలు, గృహాలకు 24 గంటలపాటు విద్యుత్ ఇచ్చేందుకు రూ.12 వేల కోట్లు ఖర్చుచేసి సదుపాయాలు కల్పించినట్టు చెప్పారు. తమకు ఢిల్లీలో బాసులు లేరని.. ప్రజలే తమకు అధిష్టానమన్నారు. గతంలో వేసవి వస్తే కరెంట్, మంచినీళ్ల సమస్యల భయంతో అసెంబ్లీ సమావేశాలను నిర్వహించేందుకు ప్రభుత్వాలు భయపడేవని..ఇప్పుడా పరిస్థితిని తమ ప్రభుత్వం సమూలంగా మార్చివేసిందన్నారు.

'లక్ష' లక్ష్యం పూర్తి చేస్తాం..

జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిచి తీరుతామని మంత్రి కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఈ ఇల్లు విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.30 లక్షలు ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 800 గురుకులాలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై ఏటా రూ.1.20 లక్షలు ఖర్చుచేసి వసతి, విద్య, ఆహారాన్ని కార్పొరేట్ స్థాయిలో అందిస్తున్నామన్నారు.

రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రు ల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశా మని..గర్భిణులకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, తీగల కృష్ణారెడ్డి, జలమండలి ఎండీఎం.దానకిశోర్ పాల్గొన్నారు.

జూన్ 2 నాటికి ఎల్బీనగర్ మెట్రో పూర్తి

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి ఎల్బీనగర్–అమీర్‌పేట్ మార్గంలో మెట్రో సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. నగరంలో చేపట్టిన స్కైవాక్‌లు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లలో కొన్నింటిని జూన్‌లోను, మరికొన్నింటిని ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. గ్రేటర్ శివార్లలో మురుగు కష్టాలను తీర్చేందుకు రూ.3100 కోట్ల వ్యయంతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధంచేసి డ్రైనేజీ మాస్టర్‌ప్లాన్ అమలుకు ఈ ఏడాదిలోనే శ్రీకారం చుడతామన్నారు.

ఇండోర్ స్టేడియం ప్రారంభం

మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో నిర్మించిన షటిల్ ఇండోర్ స్టేడియాన్ని కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి కేటీఆర్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, హోంమంత్రి నాయిని జట్టుగా,ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల జట్టుగా కొంత సేపు షటిల్ ఆడారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, స్థానిక కార్పొరేటర్ సునరితారెడ్డి, బేవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జడ్సీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీ విజయ భాస్కర్, ఎస్ఈ శంకర్‌లాల్ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లలో 3 శాతం దివ్యాంగులకే: కేటీఆర్

జనాభాలో మూడు శాతం ఉన్న దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ పథకంలో 3 శాతం ఇళ్లను కేటాయించాలని నగర కమిషనర్‌కు మంత్రి కేటీఆర్ సూచించారు. దివ్యాంగులకు దేశంలోనే ప్రత్యేక అవసరాల ఉద్యానవనాన్ని మన నగరంలో ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. శుక్రవారం మలక్‌పేట పరిధి లోని నల్గొండ చౌరస్తాలో జాతీయ దివ్యాంగుల పార్కును మంత్రి ప్రారంభించారు. నగరంలోనే కాక రాష్ట్రంలోని మరో ఆరు కార్పొరేషన్‌లలో దివ్యాంగుల పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు విద్య ఇన్ఫోటెక్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఐటీ పార్కు ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడారు. జాతీయ దివ్యాంగుల ఉద్యానవనంగా తీర్చిదిద్దడంలో జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి కీలకపాత్ర వహించారని మంత్రి కేటీఆర్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ప్రత్యేకంగా ఆయనున్న అభినందించారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినందుకు జరిమానా..

మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ మూసారంబాగ్ చౌరస్తా నుంచి స్టేడియం వరకు, స్టేడియం సమీపం ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై మేయర్ రామ్మోహన్ జీహెచ్ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. వీటిని ఏర్పాటు చేయించిన స్థానిక కార్పొరేటర్ సునరితారెడ్డికి రూ.50 వేలు, మాజీ కార్పొరేటర్ అస్లాంకు రూ.25 వేలు ఫైన్ విధించారు. చేసేది లేక వారు అంత మొత్తం చెల్లించారు.

నుమాయిష్.. లేడీస్ స్పెషల్

అబిడ్స్: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న నుమాయిష్‌కు శుక్రవారం మహిళలకు మాత్రమే ప్రవేశం కల్పించారు. దాదాపు 5వేలమంది మహిళలు ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ప్రతి స్టాల్ వద్దా.. ఎమ్యూజ్‌మెంట్ విభాగం, చుక్‌చుక్ రైల్లోనూ వారే సందడి చేశారు. ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు పలు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్టాళ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని, త్వరలోనే పూర్తవుతుందని సొసైటీ ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి చార్యులు తెలిపారు.


ఎగ్జిబిషన్‌లో మహిళల సందడి..



మృత్యువుతో పోరాటం..
బతకాలని ఆరాటం

సాక్షి, సిటీబ్యూరో: ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్న ఈయన పేరు ఉమాశంకర్. మెదక్ జిల్లా, కొడపాక గ్రామం స్వస్థలం. తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో తల్లి కూలి పనులకెళ్లి పిల్లలను చదివించింది. ఉమాశంకర్, అక్క సంతోషి, తల్లితో కలిసి బదుకుదెరువుకోసం నగరానికి వచ్చాడు. ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగంలో చేరాడు. తల్లి, అక్కతో కలిసి సికింద్రాబాద్‌లోని రెజిమెంటల్ బజార్‌లో నివాసం ఉంటున్నారు. ఉమాశంకర్ మూడు నెలల క్రితం విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా సికింద్రాబాద్‌లోని ఇస్కాన్ ఆలయం సమీపంలో లారీ ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలయ్యాయి. యశోద ఆస్పత్రిలో చేర్పి చికిత్స చేశారు. ఇప్పటికే ఒకసారి సర్జరీ కూడా అయింది. కానీ ఆరోగ్య పరిస్థితి మాత్రం మెరుగుపడలేదు. తలలో నరాలు చిట్లిపోయాయని, ఇందుకు మరోసారి సర్జరీ చేయాల్సి ఉందని వైద్యులు స్పష్టం చేశారు. ఇందుకు మరో రూ.ఐదు లక్షలు ఖర్చవుతుందని చెప్పారు. ఇప్పటికే ఉన్న ఆస్తులన్నీ అమ్మి రూ.ఏడు లక్షల వరకు బాధితుని బంధువు లు చెల్లించారు. ప్రస్తుతం ఆయన వద్ద పైసా కూడా లేదు. దీంతో కుటుంబ సభ్యులకు ఏం చేయాలో పాలుపోలేని స్థితి. ఎవరైనా దాతలు సహాయం చేస్తే తన సోదరుడిని కాపాడుకుంటామని సంతోషిణి వేడుకుంటోంది. సాయం చేయదలచిన దాతలు 95059 82448, 99081 31499 నంబర్లలో సంప్రదించవచ్చు.


చికిత్స పొందుతున్న ఉమాశంకర్

(Dwaraka) https://t.me/telugudailynews

సాక్షి
హైదరాబాద్
శనివారం | జనవరి | 6 | 2018
6
కూకట్‌పల్లి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కూకట్‌పల్లి:	97053 48167
బాలానగర్:	92905 93520
మూసాపేట:	90100 14344
కేపీహెచ్‌బీ కాలనీ:	97058 57777
మలేసియా టౌన్‌షిప్:	90101 13337
ఆల్విన్‌కాలనీ:	90102 02317
మోతీనగర్:	99083 62320
భాగ్యనగర్ కాలనీ:	90100 13692
ఓల్డ్ బోయిన్‌పల్లి:	97053 47205



ఎస్సీ వర్గీకరణకు బీజేపీ సహకరించాలి

కూకట్‌పల్లి: ఎస్సీ వర్గీకరణకు బీజేపీ సహకరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావుకు వినతి పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో బిల్లు పెట్టే విధంగా కేంద్ర నాయకత్వంతో ఒప్పించి బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 23 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటం గుర్తించాలని విన్నవించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కౌన్సిల్ మెంబర్ కేశపాగ రాంచందర్ మాదిగ ఆధ్వర్యంలో నేతలు మాధవరం కాంతారావును కలిశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కుమారస్వామి, మత్యపాగ శ్రీనివాస్ మాదిగ, అస్లాముద్దీన్, శ్రీను, సంజీవ్ మాదిగ పాల్గొన్నారు.

మాధవరం కాంతారావుకు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి



కాంతారావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

సాయినాథుని లీలలు
నాగేంద్రుని ఆశీసులు

భక్తుల పాలిట కల్పతరువు శ్రీసాయి నాగేంద్ర స్వామి ఆలయం
కోరిన కోర్కెలు తీరుతాయంటున్న భక్తులు
పుట్ట నుంచి ఆలయం వరకు అభివృద్ధి

కొన్ని సంవత్సరాల క్రితం అదొక పుట్ట. కానీ ఓ వ్యక్తి ఆలోచనతో పుట్ట నుంచి ఆలయంగా అభివృద్ధి చెందింది. సాయినాథుని లీలలు, నాగేంద్రుని ఆశీస్సులతో భక్తుల పాలిట కొంగు బంగారంగా మారింది. శ్రీసాయి నాగేంద్రాయలయం నాడు 66 గజాల్లో ప్రారంభమై.. నేడు 600 గజాల్లో విస్తరించింది. ఆలయం తరుఫున సేవా కార్యక్రమాలు సైతం చేపడుతూ.. పేదలకు అండగా నిలుస్తోంది ఆలయ కమిటీ.



ఆలయంలో పూజలు అందుకుంటున్న శ్రీ సాయిబాబా, నాగేంద్రస్వామి వారు..

బాలానగర్: డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో ఉన్న శ్రీ సాయి నాగేంద్రాలయం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కోర్కెలు తీర్చే నిలయంగా విరాజిల్లుతుంది. భక్తుల పట్ల కరుణ చూపే నాథుడిగా సాయి, నాగేంద్రులు కీర్తి గడించారు. ఆలయ ప్రారంభంలో 66 గజాల్లో ఉండగా.. భక్తుల సహకారంతో కేవలం 111 రోజుల్లోనే 600 గజాల్లో విస్తరించడం విశేషం. ఆలయంలోకి అడుగు పెట్టగానే నాగేంద్రుడు, సాయినాథుడి విగ్రహాలు దర్శనమిస్తాయి. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పూజలు నిర్వహిస్తారు.

ఆలయ నిర్మాణం జరిగింది ఇలా...

సాయినగర్‌లో 1991 సంవత్సరంలో శ్రీ సాయి నాగేంద్రాలయానికి శంకుస్థాపన జరిగింది. స్థానికంగా నివాసం ఉండే అంబటి ప్రసాదరావు పక్క స్థలంలో చిన్న పుట్ట ఉండేది. ఆయన రోజు ప్రార్థించడం మెదలు పెట్టారు. అక్కడే ఆలయం కట్టాలనే తలంపుతో తన స్నేహితుడు సహకారంతో ఆ స్థలాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే సాయిబాబా భక్తుడైన ఆయన శ్రీసాయి నాగేంద్రాలయాన్ని నిర్మించారు. ఆలయంలో నాగేంద్రునితో పాటు సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్టించారు.

సేవా కార్యక్రమాలు...

చదువుకునే అనాథ పిల్లలకు ఫీజులు కట్టటం, చలి కాలంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేయటం వంటి కార్యక్రమాలను ఆలయ కమిటీ వారు చేస్తుంటారు. ఇక్కడే ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలోని ఆరెకపూడి గాంధీ ఫంక్షన్ హాలులో కేవలం 5 వేల రూపాయలకే శుభకార్యాలకు అద్దెకు ఇస్తారు. అంతేకాకుండా ఉదయం వేళల్లో ఉచితంగా యోగాను నేర్పుతున్నారు. పేదల ఆరోగ్యం కోసం ఆలయ ప్రాంగణంలోనే ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు.

స్వామి వారిని పూజించిన తరువాతే..



ఆలయ నిర్మాణం ప్రారంభించేటప్పుడు నా వద్ద అంతగా నగదు లేదు. ఆ స్వామి పైనే భారం వేసి ప్రారంభించాను. భక్తుల అండదండలతోనే ఆ ఆలయాన్ని పూర్తి చేశాం. నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతి రోజు ఆ స్వామిని పూజించిన తరువాతనే ఏ కార్యక్రమమైనా ప్రారంభిస్తాను.

– అంబటి ప్రసాదరావు, ఆలయ ఫౌండర్

లాభాపేక్ష లేకుండా సేవ..



ఇక్కడ నిర్వహించే దైవ కార్యక్రమాలు అన్నీ పేద ప్రజల సంక్షేమానికే ఉపయోగపడుతున్నాయి. లాభాపేక్ష లేకుండా సేవ చేస్తున్నాము. సాయి తత్త్వమే ఎంతో గొప్ప తత్త్వం. 'భగవంతుడు ఎక్కడో లేడు. మానవుని యందే ఉన్నాడు' అనే సూక్తిని ఆచరించి పేదలకు సేవచేయాలన్న తలంపుతోనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

– హరిచంద్, ఆలయ కమిటీ చైర్మన్

న్యూస్ బాక్స్

నియామకం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి మున్నూరు కాపు యూత్ ఇంచార్జీగా కె.మహేష్ కుమార్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ నియామక పత్రం అందజేశారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్‌కు, ఇతర నాయకులకు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జైలు

భాగ్యనగర్‌కాలనీ: డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన 28 మంది వాహనదారులకు శుక్రవారం మియాపూర్ కోర్టు జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. అయిదుగురికి ఒక రోజు, మరో అయిదుగురికి రెండు రోజులు జైలు శిక్ష, 18 మందికి రూ. 35,500 జరిమానా విధించినట్లు కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ సత్తయ్య తెలిపారు.

నాలా పనులు మొదలుపెడతాం..

మోతీనగర్: గత కొన్ని సంవత్సరాలుగా విస్తరణకు నోచుకోని ఓపెన్ నాల పనులను మొదలు పెడతామని కార్పొరేటర్ సబిహా బేగం తెలిపారు. డీసీ దశరథ్, ప్రాజెక్టు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలా వెడల్పు పనులను చేపట్టే ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. విస్తరణలో భాగంగా భూమి కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వటానికి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లామని కార్పొరేటర్ చెప్పారు. ఆమె వెంట మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, అధికారులు రవీందర్, జాకీర్, శివకృష్ణ, మల్లిఖార్జున రావు, అశోక్, శ్రీకాంత్ ఉన్నారు.

'మననగరం' ఏర్పాట్ల పరిశీలన

మియాపూర్: నగరవ్యాప్తంగా కాలనీల్లో సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే 'మన నగరం' కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, అధికారులు శుక్రవారం పరిశీలించారు. శనివారం మియాపూర్‌లోని విశ్వనాథ్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హాజరుకానున్నారు.



ఉర్సు ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బాలానగర్: ప్రజలు అందరూ కలసి మెలసి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ సూచించారు. డివిజన్ పరిధిలోని గౌతంనగర్‌లోని అరబ్‌షా దర్గాలో 91వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సతీష్‌గౌడ్ పూలు, చాదర్‌ను సమర్పించారు. మత పెద్దలు ప్రార్థన నిర్వహించారు. దాదాపు 2000 మంది పైబడి ప్రార్థనల్లో పాల్గొన్నారని కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు సల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో పూలు, చాదర్‌ను సమర్పిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

శ్మశానవాటిక పరిశీలన

ఆల్విన్ కాలనీ: ఎల్లమ్మబండలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికలలో నెల కొన్న సమస్యలను పరిష్కరించేందుకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానికులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన.. ఆల్విన్‌కాలనీ: వెంకటేశ్వరనగర్‌లోని 35వ బ్లాక్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎం.లక్ష్మీబాయి పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు ఆమె సూచించారు. ఏఇ హేమూనాయక్, వార్డు సభ్యులు వెంకటస్వామి సాగర్, రేణుక, శ్రావణ్‌రెడ్డి నాయకులు క్రాంతికుమార్, రాము, దుర్గాప్రసాద్, కొండల్‌రావు, భాస్కర్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.



శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాయి

జన్మదిన వేడుకలు



చిన్నారుల మధ్య కేక్ కట్ చేస్తున్న గౌసుద్దీన్, కార్పొరేటర్ సబిహాబేగం



మహ్మద్ గౌసుద్దీన్‌ను గజమాలతో సన్మానిస్తున్న టీఆర్ఎస్ నేతలు

మోతీనగర్: టీఆర్ఎస్ మైనార్టీ సెల్ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్ జన్మదిన వేడుకలు డివిజన్ పరిధిలోని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా బేగం, నాయకులు వీరారెడ్డి, మహ్మద్ అబ్దుల్ రహీం, సయ్యద్ ఫెరోజ్, సయ్యద్ రియాజ్, మహ్మద్ జావిదొద్దీన్, రాజు, సంపత్‌రెడ్డిలతో పాటు ఏరియా, వార్డు కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీల వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా అయ్యప్ప పూజలు



మియాపూర్: డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్‌లో శబరి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ మేకా రమేష్ ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారం



కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని భువన విజయం గ్రౌండ్స్ వద్ద ఎంఐజీ రహదారిలో డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి శుక్రవారం పరిష్కరించారు. డ్రైనేజీ పొంగిపొర్లుతున్న విషయాన్ని స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లటంతో సంబంధిత అధికారులతో మాట్లాడి ఎయిర్ టెక్ మెషిన్ తెప్పించి డ్రైనేజీ క్లీన్ చేయించారు. పగిలిన డ్రైనేజీ పైపులైన్‌లు, మ్యాన్‌హోల్స్ నిర్మించటానికి జీహెచ్ఎంసీ అనుమతుల కోసం పంపించామని, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తులసిరెడ్డి, శోభ, ఏరియా కమిటీ సభ్యుడు రాజిరెడ్డి, నాయకులు మల్లికార్జున్, సరళ, ప్రమోద్, తుల్జ, కోటేశ్వరరావు, రాములు ఉన్నారు.

కరపత్రం విడుదల.. కేపీహెచ్‌బీకాలనీ టీఆర్ఎస్ కార్యాలయంలో 'స్త్రీ శక్తి ఒక రోజు' ప్రదర్శన కరపత్రాన్ని కార్పొరేటర్ కావ్యరెడి విడుదల చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలపై అవగాణ సదస్సు నిర్వహించనున్నారు. ఏడో తేదీ ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు ముగ్గుల పోటీలు, సాయంత్రం 4నుంచి 8గంటల వరకు దాండియా (కోలాటం) కార్యక్రమాలు ఉంటాయని, ఎంట్రీ ఫీజు లేదని ఆమె తెలిపారు. స్త్రీ శక్తి సంస్థ సభ్యులు టి.అనురాధ, సుశీల, సుప్రియ, మహిళ మండలి సెక్రటరి కుమారి సుగుణ పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శిబిరం



కళ్లజోళ్లను అందజేస్తున్న భిక్షపతి యాదవ్

ఆల్విన్‌కాలనీ: డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కమ్యూనిటీ హాలులో సందయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. స్ఫూర్తిదాత తన తండ్రి సందెయ్య చూపిన మార్గంలో నడుస్తూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడుకునేలా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతియాదవ్ తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 600 మందికి ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు కళ్ల జోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజలకు సేవ చేయటమే తన లక్ష్య మన్నారు. నాయకుల అమ్రేష్ గౌడ్, ఏకాంత్‌గౌడ్, లింగం, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌గౌడ్, రాజుయాదవ్, దండె శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు మాతృవియోగం



రాములమ్మ (ఫైల్)

మూసాపేట: మూసాపేటలోని పంచశీల స్కూల్స్ అధినేత డి.శ్రీనివాస్‌కు మాతృవియోగం కలిగింది. డి.రాములమ్మ (84) శుక్రవారం తెల్లవారుజామున నిద్రలోనే స్వర్గస్తులయ్యారు. మధ్యాహ్నం మూసాపేటలోని శ్మశానవాటికలో దహనసంస్కరాలు నిర్వహించారు. కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, కూకట్‌పల్లి టీఆర్ఎస్ ఇంచార్జీ గొట్టిముక్కల పద్మారావు, వైఎస్సార్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడకజగదీశ్వర్‌గుప్తా, నేతలు పి.హరీష్‌రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, బాబురావు, నపారిచంద్రశేఖర్, అంబటిశ్రీనివాస్, స్థానిక నేతలు, పలు పాఠశాలలకు చెందిన చైర్మన్లు రాములమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు.

మాదాపూర్‌లో 5కే రన్



మాదాపూర్:

మాదాపూర్‌లోని డెల్ ఐటీ కంపెనీ వద్ద శుక్రవారం ఈఎంసీ సంయుక్తంగా 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. తోటి మానవులని కాపాడుకునేందుకు ఆర్గానిక్ విరాళం అతి ముఖ్యమన్నారు. ఆర్గానిక్ విరాళంపై అవగాహన లేకపోవడంతో అవయవదాతలు ఆసక్తి చూపడంలేదని చెప్పారు. డూ కార్యక్రమం అనే పేరిట అవగాన కల్పించేందుకు 5కె రన్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు వంశీ, సతేష్ తెలిపారు.

హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా నరేందర్‌రావు

సనత్‌నగర్: జంటనగరాల హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా బేగంపేటకు చెందిన డీవీ నరేందర్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఆయనను కలిసి సన్మానించారు. నరేందర్‌రావు మాట్లాడుతూ హోంగార్డ్స్ సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో నాయకులు దయానంద్, చంద్రశేఖర్, సిద్దారెడ్డి, దశరథ్, రామకృష్ణ, రవీందర్, శివ, రాజు, జితేందర్, లాలూ, వెంకటేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ బ్రాండెడ్ దుస్తుల అమ్మకం

ముంబయి, బెంగళూరు, పూణే మరియు దుబాయిలలో అమోఘమైన విజయం సాధించిన తరువాత-ఇప్పుడు హైదరాబాద్‌లో ప్రథమంగా

కొలను రాఘవరెడ్డి గార్డెన్ (A/C)

నిజాంపేట్ రోడ్, నారాయణ్‌రెడ్డి హాల్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్ వద్ద నిర్వహించబడుతుంది. అమ్మకం 2 రోజుల కొరకు మాత్రమే, 90% వరకు తగ్గింపు

పొంగల్ కొరకు సరికొత్త స్టాక్

హైదరాబాద్: గత అమ్మకం ముగించబడిన రోజునుంచే మరోసారి ఇదే రకమైన అమ్మకాన్ని నిర్వహించమని హైదరాబాద్ ప్రజలనుంచి మెస్సేజ్‌లు, మెయిల్స్ వెల్లువలా వారికి వచ్చాయని అమ్మకం నిర్వాహకులు తెలియజేస్తున్నారు. నగరంలో సెప్టెంబర్ నెలలో జరిగిన తమ గత సీజన్ అమ్మకం అమోఘమైన విజయం సాధించిన తరువాత అంతర్జాతీయ బ్రాండెడ్ దుస్తుల అమ్మకం హైదరాబాద్‌కు మరోమారు 2 రోజుల కొరకు తిరిగి విచ్చేసింది. ఈసారి కస్టమర్ల కొరకు తగినంత పార్కింగ్ స్థలంతో హైదరాబాద్ ప్రజానీకానికి సౌకర్యవంతంగా షాపింగ్ చేసేందుకు మెట్రో స్టేషన్‌కు అతి చేరువలో ట్రాఫిక్ ఫ్రీ జోన్‌లో ఇది నిర్వహించబడుతుంది. ఈ అమ్మకం 100% అథెంటిక్ మరియు బ్రాండెడ్ దుస్తులపై 90% వరకు తగ్గింపును అందిస్తోంది. పురుషుల కలెక్షన్‌లో బ్రాండెడ్ జీన్స్, ట్రౌజర్స్ & షర్ట్స్ తోపాటు, మహిళలకు అందమైన కుర్తీలు మరియు లెగ్గిన్స్ గొప్ప ఆకర్షణగా నిలుస్తాయి. అదే విధంగా, ఈ సీజన్ పిల్లలకు, యువతకు అందమైన, ఫ్యాషనబుల్ కలెక్షన్ తీసుకువచ్చింది. 30000పైగా ఐటమ్‌లు ప్రదర్శించబడుతున్నాయి. వాటి నుండి ఎంచుకునేందుకు పూర్తిగా ఫ్రెష్ స్టాక్ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. పురుషులు మరియు మహిళలకు బ్రాండెడ్ వేర్ ఖర్చు వాస్తవానికి వేలాది రూపాయలలో ఉండగా అవి కేవలం రూ. 300 నుంచి రూ. 800కే లభిస్తున్నాయి. అదే విధంగా బ్రాండెడ్ కిడ్స్ వేర్ రూ. 150 నుండి రూ. 400 శ్రేణిలో ఉన్నాయి. దర్శించండి: రాఘవరెడ్డి గార్డెన్ (A/C), నిజాంపేట్ రోడ్, నారాయణ్‌రెడ్డి హాల్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్. సమయం ఉ. 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు. అన్ని కార్డుల చెల్లింపులు అంగీకరించబడును. అమ్మకం 2 రోజుల కొరకు మాత్రమే.

సాక్షి మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912225462

సాక్షి క్లాసిఫైడ్స్ రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9912220570

శబరిమలకు అయ్యప్ప స్వాములు



దీక్ష పూర్తిచేసుకున్న అయ్యప్ప స్వాములు జనప్రియనగర్ నుంచి శుక్రవారం శబరిమలకు బయలుదేరారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పి.రామారావు వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

– పి.రామారావు, జనప్రియనగర్ (అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)



మూసాపేటకు చెందిన పవన్ పంతులు శుక్రవారం శబరిమలకు బయలుదేరారు. జనతానగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం వద్ద ఇరుముడి కట్టుకుని బృంతంతో కలిసి వెళ్లారు.

– పవన్ పంతులు, జనతానగర్ (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

వావ్.. గోవా..



మూసాపేటకు చెందిన నపారి చంద్రశేఖర్ గోవా ట్రిపుకు వెళ్లి వచ్చారు. స్నేహితులతో కలిసి జాలీగా గోవాకు వెళ్లామని, గోవా అందాలు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు.

– నపారి చంద్రశేఖర్, మూసాపేట (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)



ఎమ్మెల్సీతో..

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో హోటల్ వన్‌ప్లేస్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రామచంద్రరావు హాజరయ్యారు. హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నేతలు అరుణ్, కేశవరావులో ఆయనను ప్రత్యేకంగా కలిసి సెల్ఫీ దిగారు.

– అరుణ్, భాగ్యనగర్‌కాలనీ (హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

పైప్‌లైన్ పనులు పూర్తి చేసి.. ప్యాచ్ వర్క్ మరిచారు





కూకట్‌పల్లి సర్కిల్ జగద్గిరిగుట్ట పాపిరెడ్డినగర్‌లో రాజధాని హైస్కూల్‌లో రహదారి గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసి ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలివేయడంతో రాళ్లు తేలి ప్రయాణికులు తిప్పలు పడుతున్నారు. మరమ్మతులు చేయాలి.

– రాజు యాదవ్, స్థానికుడు (వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

జన్మదిన శుభాకాంక్షలు

నటుడు సాయి శ్రీనివాస్ బర్త్‌డే



సినీనటుడు సాయి శ్రీనివాస్ (అల్లుడు శ్రీను ఫేమ్) హీరో పుట్టిన రోజు వేడుకలు ఫిల్మ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు బాలానగర్‌కు చెందిన సెయింట్ స్కూలు ప్రిన్సిపల్ సురేష్ హాజరయ్యారు.

– సురేష్ (బాలానగర్ వాట్సప్ గ్రూప్)

సృజన్, శ్రీతన్‌ల బర్త్‌డే



ఆల్విన్‌కాలనీ ధరణి నగర్‌కు చెందిన గంగరాజు కవల కుమారులు సృజన్, శ్రీతన్‌ల మొదటి పుట్టిన రోజు వేడుకలు కూకట్‌పల్లిలోని వెంకట్రావునగర్ కమ్యూనిటీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై వారిని ఆశీర్వదించారు.

– రామకృష్ణ గౌడ్, ఆల్విన్‌కాలనీ, (ఆల్విన్‌కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్)



కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేశ్ జన్మదినం సందర్భంగా గురువారం రాత్రి మూసాపేట డివిజన్ అధ్యక్షుడు చున్ను పాషా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

– చున్ను పాషా, మూసాపేట. (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)



టీఆర్ఎస్ మైనార్టీ సెల్ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్ బర్త్‌డే సందర్భంగా కే.శ్రీనివాస్ శాలువా, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

– కే.శ్రీనివాస్, పర్వత్‌నగర్ (అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)



టీఆర్ఎస్ అల్లాపూర్ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కే.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మహ్మద్ గౌసుద్దీన్ జన్మదిన వేడుకలు నిర్వహించి సన్మానించారు. కళ్యాణ్‌నాయక్, భద్రినాయక్, పులియా నాయక్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

– గోపాల్‌నాయక్, జనప్రియనగర్ (అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

రక్తదాన శిబిరం



జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ కళాశాల ఆవరణలో ఎస్ఎస్ఎస్ యూనిట్ తరపున శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 150 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.సమ్మూలాల్, ఎన్ఎస్ఎస్ అధికారి ప్రసన్న, వాలంటీర్లు లలిత, అభిరామ్, మణిరత్నం, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

(కేపీహెచ్‌బీకాలనీ)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...
మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

(Dwaraka) https://t.me/telugudailynews

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
అల్వాల్: 95539 55674
మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674
మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713



డివిజన్ల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావులు
- ద్వారకాపురి కాలనీలో యూజీడీ పనులు ప్రారంభం



యూజీడీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు తదితరులు

అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ ద్వారకాపురి కాలనీలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టనునున్న యూజీడీ పనులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావులు ప్రారంభించారు. నియోజకవర్గంలోని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్పొరేటర్ జితేందర్‌నాథ్, టీఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, డీఈ ప్రసాద్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

వెంకటాపురం కమ్యూనిటీహాలులో మల్కాజిగిరి నియోజకవర్గంలోని 127 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావులు శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు చేయూతనివ్వడానికి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు, ఏరియా సభ్యులు, ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్లు సరళ, అశోక్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సిద్ధమవుతోంది

- రూ.1కోటి నిధులు..పనులు ప్రారంభం
- ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులు





ప్రారంభమైన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పనులు

నేరేడ్‌మెట్: ఎట్టకేలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి పునాది పడింది. ఆలస్యంగానైనా నిర్మాణ పనులు మొదలు కావడంతో మల్కాజిగిరిలో ఎమ్మెల్యే 'క్యాంప్ ఆఫీస్' త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నది. దాంతో ఇటు శాసన సభ్యులు ప్రజలకు మరింత చేరువకానున్నారు. అటు నేతలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటారనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

ఇబ్బందులు దూరం

సమావేశాలు, సమీక్షలు, ప్రజలు కలుసుకోవడానికి స్థానికంగా ఎమ్మెల్యేలకు ఇబ్బందులు తలెత్తేవి. ఎమ్మెల్యేల నివాసాలు ఇతర ప్రాంతాల్లో ఉండేవి. అక్కడికి అధికారులు ,నేతలు, కార్యకర్తలు సమావేశాలకు వెళ్లడానికి అసౌకర్యంగా ఉండేది. ఇలాంటి ఇబ్బందులను దూరం చేయాలనే యోచనతో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఎమ్మెల్యేకు నియోజకవర్గంలో రెసిడెన్సీతోపాటు క్యాంప్ కార్యాలయాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఎన్నికలు సమీస్తున్నందున చాలాచోట్ల స్థలాల కేటాయింపులు, అభ్యంతరాలు, వివాదాల నేపథ్యంలో మొదలు కాని క్యాంప్ కార్యాలయాల పనులు ఇప్పుడిప్పుడే గాడిలో పడుతుండటం గమనార్హం.

క్యాంప్ ఆఫీస్ రాకతో...

ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిత్యం అందుబాటులో ఉండటం. తద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై పరిశీలనకు ఆస్కారం కలుగుతుందనేది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల నిర్మాణాల్లో ప్రభుత్వం ముఖ్యోద్దేశం. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అందుబాటులోకి రావడంతో వివిధ శాఖల అధికారులతో నిధులు వినియోగం, సమస్యల పరిష్కారం, పథకాల అమలు తీరు తదితర అంశాలపై స్థానికంగానే సమీక్షలు, కార్పొరేటర్లతో సమావేశాలతో నియోజకవర్గ అభివృద్ధికి ,ప్రణాళికల రూపకల్పనకు ఆస్కారం కలుగనున్నది. ఇందులో భాగంగా మల్కాజిగిరిలోని కృపా కాంప్లెక్స్ సమీపంలో ఎమ్మెల్యే రెసిడెన్సీ, క్యాంప్ కార్యాలయాన్ని ప్రభుత్వం నిర్మిస్తున్నది. గత ఏడాదే పూర్తి కావాల్సినప్పటికీ ఆర్అండ్‌బీ అధికారులు ఇటీవల పనులను ప్రారంభించారు. ఈ ఏడాది జూన్ నాటికి పనులు పూర్తి అవుతాయని అధికారులు 'సాక్షి'తో చెప్పారు.

గ్రౌండ్‌ఫ్లోర్‌లో క్యాంప్ ఆఫీస్...

సుమారు 700ల చదరపు గజాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు క్యాంప్ కార్యాలయానికి కేటాయించారు. దాదాపు రూ.1కోటి నిధులతో ఈ పనులు రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. ఇక్కడ విశాలమైన సమావేశ గదులు, ఎమ్మెల్యే ఛాంబర్, ఇతర గదులను నిర్మిస్తున్నారు. ఇక మొదటి అంతస్తులో ఎమ్మెల్యే ఇంటిని నిర్మిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అధికార పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశాలకూ, ఇక స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలతో అత్యవసర పరిస్థితులో ఎమ్మెల్యే చర్చించడానికి క్యాంప్ కార్యాలయం దోహదపడనున్నది.

కూకట్‌పల్లిలో స్థల పరిశీలన..

జిల్లాలోని కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి స్థల పరిశీలన జరుగుతోంది. ఉప్పల్‌లో ఈ పనులు తుదిదశలో ఉండగా..ఘట్‌కేసర్, కుత్బుల్లాపూర్‌లో త్వరలో పనులు మొదలు కానుండగా, మల్కాజిగిరిలో పనులు ప్రారంభమయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు.

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్లికార్జుననగర్ ప్రాంతంలో శనివారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రుల్లో శనివారం చిన్న పిల్లలకు టీకాలు, దంతపరీక్షలు, జనరల్ చికిత్సలు, కంటి పరీక్షలు నిర్వహిస్తారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం



బ్యాంక్ కాలనీలో పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు

నేరేడ్‌మెట్: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావులు పేర్కొన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కె.శ్రీదేవితో కలిసి డివిజన్‌లోని బ్యాంక్ కాలనీలో రూ.30లక్షలతో నిర్మించనున్న ఆర్‌సీసీ పైప్‌లైన్ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుల నర్సింగ్‌రావు, నాయకులు జీకే హన్మంతరావు,శంకర్‌రావు,శ్రీను, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబురావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఓపెన్ నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలు

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని జ్యోతినగర్, గోపాల్‌నగర్ కల్వర్టు తదితర ప్రాంతాల్లోని ఓపెన్‌నాలాల్లో చెత్తచెదారం పేరుకుపోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. పట్టించుకునే నాధుడే కరువయ్యాడని తెలిపారు. గత కొంతకాలంగా ఓపెన్‌నాలాలో వ్యర్థాలను తొలగించకపోవడంతో కాలువ నిండిపోయిందని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పేదలకు ఉచిత వైద్యసేవలు

బీజేపీ రాష్ట్ర నేత గోపు రమణారెడ్డి



రేణుకానగర్‌లో మందులు పంపిణీ చేస్తున్న గోపురమణారెడ్డి

నేరేడ్‌మెట్: పేదలకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు తనవంతు సహకారం అందిస్తానని బీజేపీ మాజీ సైనికోద్యోగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోపు రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్ రేణుకానగర్‌లో ఓపెన్ ఎన్‌జీవో,పాలోమి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు రక్తపోటు, మధుమేహం తదితర వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లలేని పేద,మధ్యతరగతి వర్గాలకు కోసం ఉచిత శిబిరాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.కార్యక్రమంలో నాయకులు పంకజ్ శ్రీనివాసన్, నర్సింహగౌడ్, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, మహేష్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్లు లేక..



సాయినగర్ చౌరస్తాలో బస్సు కోసం రోడ్డుపై నిలబడి ఉన్న విద్యార్థులు (ఫైల్)

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వయోవృద్ధులు పడుతున్న అవస్థలు వర్ణణాతీతమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాలలో ఇదే పరిస్థితి. గత కొన్ని సంవత్సరాల నుండి ఎండకు ఎండుతు వర్షానికి తడుస్తూ ఉండాల్సిన దుస్థితి దాపురించిందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు



కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జలమండలి అధికారులు

యాప్రాల్: భరత్‌నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీల్లో వచ్చే రానున్న వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ జల మండల డిప్యూటి జనరల్ మేనేజర్ రజిని తెలిపారు. శుక్రవారం కౌకూర్, భరత్‌నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీల్లో నెలకొన్న మంచి నీరు, వివిధ సమస్యలపై జలమండలి అధికారులు స్థానిక బీజేపీ నాయకులతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలను మంచి నీటి సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ, జలమండలి సిబ్బంది, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

అభివృద్ధి పనులు ప్రారంభం



బీటీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింగరావు

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఐసీసీ కాలనీలో రూ.17 లక్షలతో బీటీ రోడ్డు, వసంతపురి కాలనీలో రూ.8 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభమయ్యాయన్నారు. డివిజన్ పరిధిలోని కాలనీల్లో యూజీడీ పనులు పూర్తి అయిన చోట రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో ఏఈ స్వాతి, నరేష్‌కుమార్, నవీన్‌యాదవ్, జంగరాజు,రామ్మోహన్ పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ సీజ్



సెంటర్‌ను తనిఖీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్‌లోని ఓ ఆధార్ సెంటర్‌ను సీజ్ చేసినట్టు మల్కాజిగిరి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు తీసుకుంటున్నట్టు ఫిర్యాదులు వస్తుండటంతో శుక్రవారం జిల్లా అధికారులతో ఆర్‌ఐ నేరేడ్‌మెట్‌లో కొనసాగుతున్న ఆధార్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆర్‌ఐ మాట్లాడుతూ ఆధార్ నమోదుకు రూ.25లకు బదులు ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నందున కేంద్రాన్ని సీజ్ చేశామన్నారు. తహసీల్దార్ అశ్ఫాక్ అహ్మద్ ఆదేశాల మేరకు త్వరలో మీసేవా కేంద్రాల్లోనూ తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని ఆర్‌ఐ హెచ్చరించారు.

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి: చిరు వ్యాపారుల సంఘం



బిల్లులను చూపుతున్న సభ్యులు

మౌలాలి: చిరు వ్యాపారుల సంఘం పేరిట తప్పుడు బిల్లులు తయారుచేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాంబవ్, యాదగిరిలు డిమాండ్ చేశారు. శుక్రవారం మౌలాలి డివిజన్‌లోని సాయినాథపురం కాలనీలో గల సంఘం కార్యాలయంలో వారు మాట్లాడారు. వెంటనే ఇలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఉపేందర్, రేణు, ఆశాదేవి, జగమ్మ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న శిరీషారెడ్డి

గౌతంనగర్: డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ శిరీషారెడ్డి అన్నారు.గౌతంనగర్‌లో రూ.30 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్‌లో మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జితేందర్‌రెడ్డి, వెంకన్న, కాటంరాజు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మంచి అలవాట్లతో.. సంపూర్ణ ఆరోగ్యం

గాంధీ వైద్యురాలు స్రవంతి



చిన్నారులకు విటమిన్ డ్రాప్స్ వేస్తున్న దృశ్యం

చిలకలగూడ: మంచి అలవాట్లతోనే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి గైనకాలజీ విభాగ వైద్యురాలు స్రవంతి సూచించారు. న్యూఢిల్లీ చిల్డ్రన్స్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రతినిధి రమేష్ నేతృత్వంలో చిలకలగూడ చింతబావి కమ్యూనిటీ హాలులో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మంచి ఆహారపు అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత, స్నేహపూర్వకతత్వం, వ్యాయామం వంటివాటితో ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందన్నారు. జంక్‌ఫుడ్‌తో అనేక రకాల అస్వస్థతలకు గురవుతారని వివరించారు. చిన్నారులకు మంచి అలవాట్లు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. రోగ నిరోధకశక్తి, విటమిన్ లోపాలతో వచ్చే రుగ్మతలను వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యా ఆహార నియమాలు దోహదపడతాయని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ అన్నారు. అనంతరం సుమారు వందమంది చిన్నారులు, విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందు, విటమిన్ ఏ డ్రాప్స్ వేశారు. ఆరోగ్య కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఎన్‌డీసీహెచ్‌ఆర్‌సీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల హెడ్ రమేష్, ప్రతినిధులు చంద్రరేఖ, దీప్తి, స్థానిక కార్పొరేటర్ హేమ, చింతబావి మహిళ మండలి ప్రతినిధులు విమలానాయుడు, తులసీబాయి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం శ్రమించేవారికి సముచిత గౌరవం



కేక్ కట్ చేస్తున్న ఆంజనేయులుగౌడ్

బౌద్ధనగర్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడే నాయకులకు ప్రజల్లో మంచి గౌరవం లభిస్తుందని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. శుక్రవారం బౌద్ధనగర్ డివిజన్ టీఆర్ఎస్ కోశాధికారి గంగపురం ఆంజనేయులుగౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బౌద్ధనగర్ కార్పొరేటర్ ధనుంజనగౌడ్, సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, తార్నాక కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ మరిన్న జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పవన్‌కుమార్ గౌడ్ , కందినారాయణ, ఆలకుంట హరి, కరాటేరాజు, ఖుషికుమార్ గౌడ్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

గౌతంనగర్: రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను టీసీడీయూ అధ్యక్షుడు ప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం టీఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, సైదులు, నాగేష్‌గౌడ్, ఫరూక్, సాయి, రవి పాల్గొన్నారు.

నేడు లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి:

ధనుర్మాస పూజల్లో భాగంగా ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు తెలిపారు. ఉదయం తిరుప్పావై సేవ, పుబ్బా నక్షత్రం సందర్భంగా గోదాదేవి, మహాలక్ష్మి అమ్మవార్లకు అభిషేకం,అర్చన, గాజుల అలంకరణ జరుగుతుందన్నారు.

9వ వర్ధంతి



మంచికి మారుపేరుగా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా... మీ మధుర జ్ఞాపకాలు నిత్యం మా మదిలో మెదులుతూనే ఉంటాయి. మీరు చూపిన దారిలో నడుస్తూ మీ ఆశయ సాధనకై కృషి చేస్తాము.. మీ పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ... బాధతప్త హృదయాలతో...

భార్య : కీ॥శే॥ శ్రీమతి ఆదం సుజాత

తమ్ముళ్ళు - మరదలు
శ్రీ ఆదం నరేందర్ - శ్రీమతి ఆదం శీల
శ్రీ ఆదం మహేందర్ -
చెల్లెళ్ళు - బావలు
శ్రీమతి పూర్ణంశెట్టి ప్రమీల - శ్రీ పూర్ణంశెట్టి రవీందర్
శ్రీమతి సూరం లలితాకుమారి - శ్రీ సూరం శ్రీనివాస్‌రావు
కుమారులు - కోడళ్ళు
ఆదం సాయినాథ్ - ఆదం శ్రావణి
ఆదం కార్తిక్ కుమార్ - ఆదం అర్చన
కుమార్తెలు - అల్లుండ్లు
శ్రీమతి తేళ్ళ ప్రీతి పటేల్ - శ్రీ తేళ్ళ శశికాంత్ పటేల్
శ్రీమతి మాచర్ల కీర్తి - మాచర్ల రోహిత్
కుమార్తె: ఆదం రూప
మనుమండ్లు : ఆదం రాజీవర్ధన్, ఆదం సుజిత్ రాజ్, ఆదం రాజ్ వంశ్
మనుమరాండ్రు : తేళ్ళ తక్షిత పటేల్, తేళ్ళ త్రిపద పటేల్, ఆదం స్పజన

కీ॥శే॥ ఆదం రాజు గారు (రాజు సేర్)
మరణం: 06-01-2009

ఆదం కుటుంబ సభ్యులు

అడ్రస్ : ఇ.నెం. 17-35/1, జ్యోతినగర్, లాలాగూడ, సికింద్రాబాద్.
అన్నదానం : నేడు (06-01-2018 శనివారం) మ॥ 12 గం॥లకు శ్రీరామ మందిరం రైల్వే క్వార్టర్స్ దగ్గర, నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్ - 17.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220571

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9505507562

సాక్షి
హైదరాబాద్
శనివారం | జనవరి | 6 | 2018
6
మేడ్చల్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

మేడ్చల్:	98491 37477
మేడ్చల్ రూరల్:	99125 61272
కీసర:	98480 45565
ఘట్‌కేసర్:	92462 08881
ఘట్‌కేసర్ టౌన్:	93900 05133
శామీర్‌పేట్:	96669 22234
జవహర్‌నగర్:	97053 47206



కొనసాగుతున్న రెడ్‌మార్క్ స్థలాల రీ సర్వే

ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: కాప్రా తహసీల్దార్

జవహర్‌నగర్: పేద ప్రజలకు న్యాయం చేయడానికే జవహర్‌నగర్‌లో 249 రెడ్‌మార్క్ స్థలాలో రీ సర్వే చేస్తున్నట్లు కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రెండో రోజు శ్రీరాంనగర్, శివాజీనగర్ కాలనీలలో రీ సర్వే కొనసాగింది. జవహర్‌నగర్‌లోని 249 రెడ్‌మార్క్ స్థలాలకు గాను ఇప్పటి వరకు 60 రెడ్‌మార్క్‌లను గుర్తించామని తహసీల్దార్ తెలిపారు. మరో నాలుగు రోజుల్లో సర్వే పూర్తి చేసి నివేదికను జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి అందజేస్తామన్నారు. ప్రజలు ఎలాంటి వందంతులను నమ్మొద్దన్నారు.



శివాజీనగర్‌లో రీ-సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

రోడ్డు విస్తరణ పూర్తయ్యేనా..?

- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్డు విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం
- అడ్డుగా ఉన్న స్తంభాలను తొలగించకుండా రోడ్డు మధ్యలోనే వదిలేసిన వైనం
- పొలాల సమీపంలో కల్వర్టులు నిర్మించాలని రైతుల డిమాండ్
- పట్టించుకోని సంబంధిత అధికారులు



రోడ్డు మధ్యలో వదిలేసిన భారీ పైప్





రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

శామీర్‌పేట్: శామీర్‌పేట నుంచి ఉషార్‌పల్లి వరకు రూ.16 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్ల అలసత్వం కారణంగా తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం పరుగులు పెడుతుంటే అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. ఉషార్‌పల్లి, ఉద్దమర్రి, ఆద్రాస్‌పల్లి, పొన్నాల్, బొమ్మరాశిపేట్ గ్రామాల నుంచి నగరానికి నిత్యం వేల సంఖ్యలో చిరు ఉద్యోగులు, గ్రామాల్లో పండించే పంటలను రైతులు నగరానికి చేరవేస్తుంటారు. ఈ రోడ్డు నిర్మాణం ఆలస్యం అవుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు తెలుపుతున్నారు. కల్వర్టుల నిర్మాణానికి ఉపయోగించిన భారీ పైపులు పనులు పూర్తి అయినా వాటిని రోడ్డు మధ్యలోనే వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి పనులు వేగవంతం చేయాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

కల్వర్టులు నిర్మించాలి



రోడ్డు విస్తరణలో మా పొలాలు క్రిందకి అయ్యాయి. ఒక వేల పొలాల సమీపంలో కల్వర్టు నిర్మించకపోతే అత్వెల్లి చెరువు నిండి అలుగు పారి మా పొలాలు నీట మునుగుతాయి. సమీపంలో కల్వర్టు నిర్మించాలని కాంట్రాక్టర్‌లకు, అధికారులకు విన్నవించినా నిర్మించడంలేదు. అవసరం లేని చోట కల్వర్టులు నిర్మిస్తూ ప్రజాధనం వృథా చేస్తున్నారు. అధికారులు స్పందించి మా పొలాలు నీట మునగకుండా కల్వర్టు నిర్మించాలని కోరుతున్నాం.

– పోతారం కుమార్, ఉద్దమర్రి గ్రామ రైతు

నిత్యం ప్రమాదాలే...



నేను తూంకుంటలో పనికి రోజూ ఇదే రోడ్డులో ప్రయాణిస్తుంటా. రోడ్డుపై వాహనం వెళ్లిందంటే దుమ్ము లేవడంతో వెనక ఉండే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కంకర ఉండటంతో ద్విచక్ర వాహనాలు జారిపడుతున్నాయి. రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభాలు తొలగించకపోవడంతో రాత్రి సమయాల్లో అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

– వెంకటేష్, ప్రయాణికుడు

సమస్యలు పరిష్కరిస్తాం

వివరాలు తెలుసుకొని కల్వర్టుల నిర్మాణానికి చర్యలు చేపడతాం. రోడ్డు పూర్తి అయ్యేలోపు కల్వర్టు నిర్మిస్తాం. విద్యుత్ స్తంభాలు తొలగించుటకు సంబంధిత శాఖ అధికారులను ఎస్టిమేషన్ కోరాం. త్వరలోనే వాటిని కూడా తొలగించడానికి చర్యలు తీసుకుంటాం

– శంకర్ జేఈ, శామీర్‌పేట

ప్రారంభమైన జాతీయ సాంకేతిక సదస్సు



సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని నల్లా నర్సింహారెడ్డి కళాశాలలో రెండు రోజుల పాటు జరుగనున్న జాతీయ విద్యార్థుల సాంకేతిక సదస్సును జేఎన్టీయూ ఉప కులపతి వేణుగోపాల్‌రెడ్డి, జగదీష్, సునితారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి జాతీయ సాంకేతిక సదస్సులను నిర్వహించాలన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్స్, క్విజ్, సాఫ్ట్‌వేర్ సీ పోగ్రామింగ్ కాంటెస్ట్ తదితర కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత నల్లా నర్సింహారెడ్డి, డైరెక్టర్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జనార్దన్‌రాజు, పలు బ్రాంచ్‌ల హెచ్‌ఓడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



జ్యోతికాలనీలో స్థానికులకు ఎనర్జీ పొడర్‌ను పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

జవహర్‌నగర్: మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సొసైటీ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్ పవర్ ఎలివేషన్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రసిడెంట్ రొయ్యూరు అన్నారు. శుక్రవారం జ్యోతికాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లయన్స్‌క్లబ్ ఇంటర్‌నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో పలు కాలనీవాసులకు ఎనర్జీ పొడర్ (టాంగ్)ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, లయన్స్ క్లబ్ సభ్యులు ఇన్నారెడ్డి, కృష్ణారెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు స్వెటర్ల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేస్తున్న జంగయ్య

కీసర:

కీసర గ్రామ పంచాయతీకి చెందిన 32 మంది పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం గ్రామ ఎంపీటీసీ సభ్యుడు మచ్చాని జంగయ్యయాదవ్ స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సభ్యుడు రమేష్‌గుప్తా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ మేడిపల్లి మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో శనివారం 104 వైద్యసేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

నేడు ప్రమాణ స్వీకారోత్సవం

కీసర: జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్‌గా తటాకం రమేశ్ ఈనెల 6న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నర్సింహామూర్తి తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు దేవాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, ట్రస్టు సభ్యులు హాజరుకావాలన్నారు.

ఎంపీటీసీ, వార్డు సభ్యులకు హైకోర్టు నోటీసులు

మేడ్చల్: పన్నులు చెల్లించని గుండ్లపోచంపల్లి ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేయాలని గ్రామ సర్పంచ్ ఈశ్వర్ జిల్లా పంచాయతీ అధికారులు కోరినా పట్టించుకోలేదు. దీంతో ఆయన వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో గ్రామానికి చెందిన ఎంపీటీసీలకు, వార్డు సభ్యులకు హైకోర్టు నోటసులు జారీ చేసింది. ఎంపీటీసీ సభ్యులు మోహన్ రెడ్డి, శ్రీనివాస్, ఉపసర్పంచ్ దేవేందర్ ముదిరాజ్, వార్డు సభ్యులు చిన్న కృష్ణ, విజయారెడ్డి, అనిల్‌కూమార్, పోచమ్మ, అరుణలకు నోటీసులు జారీ అయ్యాయి.

7న మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం

మేడ్చల్: ఈనెల 7వ తేదిన మండల మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు ఎం.ఈశ్వరయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి ఆకుల సురేష్‌పటేల్ తెలిపారు. పట్టణంలోని ఓం శివసాయి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమ్మేళనంకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ హాజరవుతారని చెప్పారు. మండల మున్నూరుకాపులు అందరూ హాజరుకావాలని కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

నియామకం


నియామక పత్రం అందుకుంటున్న ఆంజనేయులుగౌడ్

ఘట్‌కేసర్‌టౌన్: బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఘట్‌కేసర్‌కు చెందిన గుండ్ల ఆంజనేయులుగౌడ్ నియమితులయ్యారు. నగరంలోని ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహయాదవ్, ఉపాధ్యక్షుడు సదానంద్‌ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆంజనేయలుగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి బాధ్యతలను అప్పగించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నీలకంఠరాజు, కాలేరు రామోజీ, రాములు, నర్సింగ్‌రావ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

కీసర: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై కీసర మీదుగా ఈసీఐఎల్ వెళ్తుండగా కీసర చర్చ్ సమీపంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్టుకు ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన భాస్కర్‌రెడ్డిని 108లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర పోలీసులు తెలిపారు.

వంద శాతం అక్షరాస్యత సాధించాలి


పుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌటిల్యారెడ్డి

శామీర్‌పేట్: నిరక్ష్యరాసులు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని డీఆర్‌డీఏ పీడీ కౌటిల్యారెడ్డి గ్రామ కోఆర్డినేటర్లకు సూచించారు. శుక్రవారం సాక్షరభారత్ అభ్యాసకులకు పాఠ్యపుస్తకల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని సీఎం దత్తత గ్రామమైన మూడుచింతలపల్లి గ్రామంలో పర్యటించారు. వయోజన విద్యా కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జ్యోతి, సెక్రటరీ బాలకిషన్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్‌టౌన్: మండలంలోని కాచివానిసింగారం, నారపల్లి, కొర్రెముల్, పోచారం తదితర గ్రామాల్లో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ, శ్మశానవాటిక ప్రహరీ, నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మినరల్ వాటర్ ప్లాంట్ పనులకు శుక్రవారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామన్నారు. హామీవ్వని మిషన్ కాకతీయ, వాటర్‌గ్రిడ్ భగీరథ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, జెడ్పీటీసీ సంజీవరెడ్డి, సర్పంచ్‌లు నాగరాజు, లక్ష్మీనారయణ, జాదవ్ శేషారావ్, పావని, విత్తన సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రేసు లక్ష్మారెడ్డి, స్వామికురుమ, కొండల్‌రెడ్డి, కుమార్‌ముదిరాజ్, ఎంపీటీసీలు మంకర రవి, మమతరాణి, రమేష్, ఎంపీడీఓ అరుణరెడ్డి, మండల విస్తరణ అధికారి సునంద, తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సేల్స్‌ఫోర్స్ సర్టిఫికెట్‌తో ఉద్యోగ అవకాశాలు

ఘట్‌కేసర్‌టౌన్: సేల్స్ ఫోర్స్ సర్టిఫికేట్‌తో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయని డిప్యూటీ డైరెక్టర్ జి.విష్ణుమూర్తి, డైరెక్టర్ కేవీఎస్ రావు అన్నారు. అనూరాగ్ విద్యాసంస్థలో జరిగిన సేల్స్ ఫోర్స్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన 61 మంది విద్యార్థులకు సూపర్ బ్యాడ్జీలు, సర్టిఫికెట్లను అందజేశారు. సేల్స్‌ఫోర్స్‌లో మనీష్‌శర్మ శిక్షణ ఇవ్వగా రవీంద్రనాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.


సేల్స్‌ఫోర్స్ సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్స్

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

ఘట్‌కేసర్‌టౌన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఉద్యమాల పేరుతో గద్దెనెక్కిన టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పట్టించుకోవడం లేదన్నారు. దీంతో చదువు పూర్తి అయినా ఫీజులు చెల్లించలేదనే కారణంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, వినోద్, నాగజ్యోతి, రాజు, సాయి, హరి, అరవింద్, పవన్, రాము, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

395 గ్రాముల గంజాయి స్వాధీనం

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఒరిస్సా రాష్ట్రానికి చెందిన హేమంత్‌చంపతీ(51) మేడ్చల్ పారిశ్రామికవాడలోని టిన్ సిటీ కాస్టిక్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తూ కంపెనీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. అదే కంపెనీలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్న బీరేందర్ మేడ్చల్ పట్టణంలోని ఉమానగర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా వీరిద్దరు నగరంలోని పాతబస్తీలో గంజాయి కొనుగోలు చేసి మేడ్చల్‌లో విక్రయిస్తున్నారు. సమాచారం రావడంతో మేడ్చల్ పోలీసులు గురువారం మధ్యాహ్నం మేడ్చల్ చెక్‌పోస్ట్‌లోని గోయల్ పెట్రోల్ బంక్ సమీపంలో హేమంత్‌ను పట్టుకోగా బీరేందర్ అప్పటికే పరారయ్యాడు. నిందితుడి వద్ద నుంచి 397 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న బీరేందర్ కోసం తమ సిబ్బంది గాలిస్తున్నారని మేడ్చల్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.


నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

ఎమ్మార్పీఎస్ నాయకుల మౌన దీక్ష

మేడ్చల్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ కేంద్ర కార్యాలయంలో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఆయన అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల బట్టలు కట్టుకుని, నల్లబ్యాడ్జీలతో మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరుశరాం, భానుచందర్, బాల నర్సింహ, రమేష్, సుధాకర్, నర్సింగ్, స్వామి పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రీటింగ్ కార్డుల పంపిణీ

మేడ్చల్: మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలల్లో విద్యార్థులు శుక్రవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఎస్ఎఫ్ఐ రూపొందించిన గ్రీటింగ్ కార్డులను ఒకరికొకరు పంచుకుని విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్, సద్దాం, శ్రావణి నాయకులు పూర్ణచంద్, పల్లవి, జంపం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


గ్రీటింగ్ కార్డులు అందజేస్తున్న శ్రావణి





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టివీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
శివ 9912220387

(Dwaraka) https://t.me/telugudailynews

కుత్బుల్లాపూర్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కుత్బుల్లాపూర్:	97053 47192
జగద్గిరిగుట్ట:	95530 22224
సుభాష్‌నగర్:	79893 83158
దుండిగల్:	93908 40390
సూరారం:	98493 50144
గాజులరామారం:	99516 16081
చింతల్:	98666 59286
జీడిమెట్ల:	99085 05819
రంగారెడ్డినగర్:	98666 59286
నిజాంపేట్:	97053 48167



పార్కుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు

కుత్బుల్లాపూర్: పార్కుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని, ఇందుకు స్థానిక సంక్షేమ సంఘాల భాగస్వామ్యం కావాలని సికింద్రాబాద్ నార్త్ జోన్ కమిషనర్ శంకరయ్య అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని స్ప్రింగ్ ఫీల్డ్, మీనాక్షి, వైష్ణోయ్ ఎన్‌క్లేవ్ పరిధిలో ఉన్న పార్కులను శుక్రవారం పరిశీలించారు. ఆహ్లాదాన్ని పంచే పార్కుల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. వైష్ణోయ్‌లో 3,800 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ స్థలాన్ని ఆట స్థలంతో పాటు, వాకింగ్ ట్రాక్, వర్మీ కంపోస్ట్, ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో నిర్మాణాలు పూర్తి కాగానే బీటీ, సిమెంట్ రోడ్లను వేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని డీసీ సుధాంశ్‌ను ఆదేశించారు. పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డీఈ రామ్మోహన్‌కు సూచించారు. హార్టికల్చర్ మేనేజర్ పద్మారావు, సూపర్‌వైజర్లు కిరణ్, వినాయక్, సంక్షేమ సంఘం ప్రతినిధులు రాజేష్, రాజేందర్ సింగ్, నాగరాజు తదితరులు ఉన్నారు.



వైష్ణోయ్ ఎన్‌క్లేవ్‌లో పార్క్ స్థలాన్ని పరిశీలిస్తున్న నార్త్ జోన్ కమిషనర్ శంకరయ్య తదితరులు

అక్రమ నిర్మాణాలు నేలమట్టం

- 'సాక్షి' కథనానికి స్పందించిన రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు

కుత్బుల్లాపూర్: అధికారులు ఎట్టకేలకు స్పందించారు. వివాదాస్పదంగా ఉన్న ఓ స్థలంలో వెలిసిన నాలుగు గదులను, ప్రహరీ నిర్మాణాలను కూల్చి వేశారు. శుక్రవారం ఉదయమే అధికారులు అక్కడికి చేరుకుని జేసీబీతో నిర్మాణాలను నేలమట్టం చేశారు. తహసీల్దార్ భూపాల్ నేతృత్వంలో ఆర్ఐ సుధాకర్, వీఆర్వో విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. అసైన్డ్ స్థలంలో 2000వ సంవత్సరంలో లే అవుట్ రూపుదిద్దుకోగా అప్పట్లో ఈ స్థలం వివాదంలో చిక్కుకుంది. ఈ స్థలంలో అక్రమంగా నాలుగు నిర్మాణాలు వెలిసినా అధికారులు చోద్యం చూస్తున్న విషయంపై ఈ నెల 3న 'సాక్షి'లో 'దర్జాగా అక్రమ నిర్మాణాలు' అన్న కథనం ప్రచురితమైంది. దీంతో మండల రెవెన్యూ అధికారులు, సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి నోటీసులు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వివాదంగా మారిన ఈ నిర్మాణాన్ని కూల్చివేశారు.



ప్రహరీ, గదులను కూల్చి వేసిన అధికారులు..



దర్జాగా అక్రమ నిర్మాణాలు

ఈ నెల 3న 'సాక్షి'లో ప్రచురితమైన కథనం

17 ఏళ్ల నుంచి కొనసాగుతున్న వివాదం..

కొన్ని సంవత్సరాల నుంచి ఈ స్థల వివాదంలో ఉంది. 38 గుంటల అసైన్డ్ స్థలంతో పాటు హెచ్ఎంటీ సంస్థకు చెందిన స్థలం సైతం ఆక్రమణకు గురైందని 2000వ సంవత్సరంలో అప్పటి పాలక మండలి కౌన్సిలర్లు తీవ్రంగా ఆక్షేపించారు. దీంతో అప్పటి మున్సిపల్ చైర్మన్ బి.లింగంగౌడ్ ఇక్కడ నిర్మాణాలు చేపట్టకుండా తీర్మానం చేశారు. ఏకంగా 17 సం.లుగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా వస్తూవున్నా ఇక్కడ నిర్మాణదారులు నెల రోజుల వ్యవధిలో ఓ అధికారి కనుసన్నల్లో నిర్మాణాల తతంగం పూర్తి చేశారు. ఇంతలో ఈ విషయం ఆ నోటా.. ఈ నోట స్థానిక ప్రజా ప్రతినిధులు, బస్తీ వాసులకు తెలియడంతో పలువురు 'సాక్షి'కి తెలిపారు. ఆక్రమణకు గురైన స్థల వివరాలతో కూడిన కథనాన్ని ప్రచురించడంతో అధికారులు కళ్లు తెరిచారు. టౌన్ ప్లానింగ్ అధికారి సంగీత నోటీసులు జారీ చేయగా రెవెన్యూ అధికారులు శుక్రవారం తెల్లవారుజామునే అక్కడికి చేరుకుని కూల్చివేతలు చేపట్టారు.

న్యూస్ బాక్స్

నేడు అయ్యప్ప స్వాములకు భిక్ష

సూరారం: అయ్యప్ప స్వామి మాలధారులకు షాపూర్‌నగర్ రైతు బజారు సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నేత ఎల్‌పీ రమణ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం జరిగే ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై భిక్షను ప్రారంభిస్తారని తెలిపారు. స్వాములు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

'చలో నేరెళ్లను విజయవంతం చేయండి'

జగద్గిరిగుట్ట: చలో నేరెళ్లను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసురత్నం అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్టలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం నేరెళ్ళకు పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారని అన్నారు. కుత్బుల్లాపూర్ నుంచి కూడా దళితులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో దళితులపై దాడులు పెరిగాయని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలయ్య ఆరోపించారు.

ప్రతినెలా 15 లోగా రేషన్ సరుకుల పంపిణీ

దుండిగల్: గండిమైసమ్మ –దుండిగల్ మండల పరిధిలోని రేషన్ దుకాణాల్లో ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు మాత్రమే రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని తహసీల్దార్ మల్లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా 16 నుంచి 18 తేదీ లోపు డీలర్లు తప్పనిసరిగా మీ సేవా కేంద్రాలో డీడీలు చెల్లించాలని సూచించారు. సకాలంలో రేషన్ దుకాణాలను తెరవకున్నా, సరుకులను పంపిణీ చేయకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అన్ని ప్రాంతాలకు నీటిని అందిస్తాం

కుత్బుల్లాపూర్: కొంపల్లి గ్రామసభ రసాభాసగా సాగింది. మంచినీటి సమస్యపై ప్రజలు గళమెత్తారు. ఉన్నత వర్గాలు ఉండే కాలనీలకు ఒక విధంగా, మురికివాడలకు మరో విధంగా నీటిని విడుదల చేస్తున్నారని ఆరోపిస్తు ఆందోళనకు దిగారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ నాగమణి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ సన్న కవిత హాజరై మాట్లాడారు. గ్రామంలో ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, కాలనీల్లో ఎల్ఈడీ దీపాలు, వీఐటీఐఎస్ విల్లా నుంచి వెంకటేశ్వర స్వామి గుడి వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, అన్ని ప్రాంతాలకు గోదావరి జలాలు, పార్కులకు ఫెన్సింగ్ ఏర్పాటు, గ్రామంలో కూలీలకు అడ్డా ఏర్పాటు, ఏకోల స్కూల్ వద్ద మినీ ట్యాంక్ తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రెండు నెలల్లో గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ ద్వారా నీటిని అందిస్తామని సర్పంచ్ ప్రకటించారు. వివిధ సమస్యలపై టీఆర్ఎస్ యువజన విభాగం నేత రావల్‌కోల్ సాయికిరణ్‌గౌడ్ వినతి పత్రం అందజేశారు. అదే విధంగా దేవేందర్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలని కందాడి సుదర్శన్‌రెడ్డి కోరారు. గ్రామ కార్యదర్శి ఇ.శ్రీనివాస్, వీఆర్ఓ ఉన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ నాగమణి

హెచ్ఎంటీ డైరీ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్: రోజువారి అనుభవాలను డైరీలో పొందుపరిచే అలవాటు ఉన్నవారికి.. జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని వక్తలు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలో ఉన్న హెచ్ఎంటీ (హిందుస్థాన్ మిషన్ టూల్స్) ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 2018 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హెచ్ఎంటీ హైదరాబాద్ జనరల్ మేనేజర్ రాజేందర్ పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో ఎందరో ప్రముఖులు నిత్యం డైరీని రాసే అలవాటు ఉన్నవారేనని గుర్తు చేశారు. అధికారులు హరిప్రసాద్, డా.సురేష్, బీవీఎస్ఎస్ ప్రసాద్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఉపాధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరించిన జీఎం రాజేందర్

కాటికాపరులు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి

జగద్గిరిగుట్ట: కాటి కాపరుల సమస్యల పరిష్కారానికి అందరు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ బ్యాగరి, కాటికాపరుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకుడు ఎత్తప్ప కేశవులు అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్టలో కాటి కాపరుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశవులు మాట్లాడుతూ ప్రతి నెలా కాటి కాపరుల సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గ్రేటర్ అధ్యక్షుడు సురేందర్, రాజ్‌కుమార్, లింగమ్మ, యాదమ్మ, దుర్గయ్య, మహేష్, రాజు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కాటికాపరులు

రేషన్ కోసం పడిగాపులు

సూరారం: రేషన్ దుకాణం సమయానికి తెరుచుకోకపోవడంతో లబ్ధిదారులు పడిగాపులు కాసారు. సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని ఓ రేషన్ షాపు ఉదయం 10.45 వరకు కూడా తెరుచుకోలేదు. అప్పటికే అక్కడికి చేరుకున్న లబ్ధిదారులు షాపు ఎదురుగా డీలర్ కోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. మరి కొంతమంది ఆఫీసులకు టైమ్ కావడంతో వెళ్లిపోయారు.



దుకాణం ముందు లబ్ధిదారుల నిరీక్షణ

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నేడు నారాయణ క్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు

సుభాష్‌నగర్: పాస్టర్ ఎన్. జాన్ రత్నాకర్ మొదటి మెమోరియల్ సర్వీస్ (వర్ధంతి) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ పరిధి పద్మానగర్ ఫేస్–2 నారాయణ క్షేత్రం వీధిలో సాయంత్రం ప్రార్థనా కార్యక్రమాలు ఉంటాయమని పాస్టర్ విల్సన్ తెలిపారు.

7న జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు

సుభాష్‌నగర్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని దూలపల్లిలో ఈ నెల 7న జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా మహిళా సెక్రటరీ యండమూరి లక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం దూలపల్లిలోని ఎస్‌బీహెచ్ బ్యాంక్ ఎదురు గల్లీలో, 60 గజాల్లో ఉదయం 10 గంటలకు ఈ పోటీలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికి బహుమతులు ఉంటాయన్నారు. భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశామన్నారు. వివరాలకు సెల్: 9666655682లో సంప్రదించవచ్చు.

శివాలయనగర్‌లోని సమస్యలు పరిష్కరించండి



కార్పొరేటర్‌కి వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

జీడిమెట్ల: శివాలయ నగర్‌లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ప్రతినిధులు సుభాష్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ దేవగారి శాంతిశ్రీకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. రోడ్లు, డ్రైనేజీ, మురికి కాలువలు అధ్వానంగా ఉన్నాయని, మౌలిక వసతులు కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. సుభాష్, సంతోష్‌గౌడ్, సురేష్ గుప్త, యాదగిరి తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

జగద్గిరిగుట్ట: బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్‌లోని అరుణోదయ మల్టీస్పెషాలిటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం మల్లంపేట్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రెండు రోజుల పాటు శిబిరం కొనసాగుతుందని డాక్టర్ రామారావు తెలిపారు. శుక్రవారం బీపీ, షుగర్ వ్యాధులకు ఉచిత వైద్యం అందజేశామని, శనివారం స్త్రీ సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐక్యతతో కాలనీలను అభివృద్ధి చేసుకోవాలి



ఎమ్మెల్యే వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పద్మానగర్ ఫేజ్–2 కమిటీ సభ్యులు

చింతల్: కాలనీల్లో సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత సంక్షేమ సంఘాలపై ఉందని, ఐకమత్యంతో కాలనీలను అభివృద్ధి పర్చుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్–2 నూతన సంక్షేమ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎమ్మెల్యేను మార్యదపూర్వకంగా కలిసి తమ కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అధ్యక్షుడు జి.వి.భాస్కర్‌రాజు, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్‌గౌడ్, కె.సంజీవకుమార్, డి.శ్రీనివాస్, ఎం.నాగేశ్వరరావు, గణేష్ ఉన్నారు. అదే విధంగా క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణాలో శుక్రవారం పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రార్థనలకు తరలివెళ్లనున్న బస్సులకు శుక్రవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులు జెండా ఊపారు. జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు సన్న శ్రీశైలం యాదవ్, నాగరాజుయాదవ్, శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు. చింతల్ డివిజన్ ఎస్సీ మినీ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు.

మూణ్ణాళ్లకే.. మూతపడుతున్న టాయిలెట్లు..!

చింతల్: నగరంలోని ప్రధాన రోడ్లపై పలు చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్లు మూణ్ణాళ్లకే మూత పడుతున్నాయి. టాయిలెట్ల వద్ద సిబ్బంది కొరత ఒక కారణం అయితే.. నిర్వహణ లోపంతో మరొకారణం. సిబ్బంది లేక ఉదయం వేళల్లో తెరిచి సాయంత్రం వేళల్లో తాళాలు వేస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రంగారెడ్డినగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన టాయిలెట్ అప్పుడప్పుడు తాళం వేసి ఉంటోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము అవస్థలకు గురవుతున్నామని తెలిపారు.



రంగారెడ్డినగర్ చౌరస్తాలో..

కొనసాగుతున్న సొరంగం పనులు

సుభాష్‌నగర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గోదావరి పైపులైన్ పనుల్లో భాగంగా మొట్టమొదటి సారిగా సూరారంలో సొరంగం పనులు జరుగుతున్నాయి. తెలుగు తల్లి నగర్‌లో కడుతున్న రిజర్వాయర్ కోసం సూరారం ప్రధాన రహదారి కిందగా సొరంగం చేసి 1,200 డయా పైపులైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 16 పైపులను అమర్చుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 15న ఈ పనులు ప్రారంభం కాగా 70 శాతం మేర పనులు పూర్తి అయ్యాయని, మధ్యలో బండరాళ్లు రావడంతో పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, వారం రోజుల్లో పనులు పూర్తి అవుతాయని సిబ్బంది తెలిపారు.



సూరారంలో కొనసాగుతున్న పైప్‌లైన్ల పనులు

అసోసియేషన్ భవనం ప్రారంభం



అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు పత్రం అందజేస్తున్న డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ

చింతల్: అసోసియేషన్ భవనాలు స్థానిక సమస్యలను చర్చించి పరిష్కరించుకోవడానికి దోహద పడతాయని ఎస్ఐ పాండు అన్నారు. శుక్రవారం చింతల్ డివిజన్ రోడామేస్త్రీనగర్–బి అసోసియేషన్ భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులకు గుర్తింపు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహ్మద్‌రఫీ, నాయకులు ఉన్నారు.

ఎంవీఐ యాక్ట్‌ను వెంటనే ఆపివేయాలి



ఎంవీఐ యాక్ట్‌కు వ్యతిరేకంగా జీడిమెట్ల డిపో వద్ద ధర్నా చేస్తున్న టీఎంయూ నాయకులు

జీడిమెట్ల: రాజ్యసభలో ప్రవేశ పెడుతున్న మోటార్ వెహికల్ యాక్ట్‌ను వెంటనే ఆపి వేయాలని జీడిమెట్ల డిపో టీఎంయూ నాయకులు అన్నారు. శుక్రవారం జీడిమెట్ల డిపో గేటు ఎదుట ఆర్టీసీ కార్మికులతో కలసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో డిపో సెక్రటరీ టి.వి.రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ యూనియన్లు మోటార్ వెహికల్ యాక్ట్‌కు వ్యతిరేకమని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి పి.రాజేందర్, ప్రెసిడెంట్ ఎం.రాజు, జోనల్ సెక్రటరీ రమేష్, చీఫ్ అడ్వైజర్ కె.భాస్కర్, గ్యారేజ్ సెక్రటరీ మదన్‌రావు పాల్గొన్నారు.

The LORD gave and the LORD has taken away; may the name of the LORD be praised." Job.1:21

1st Anniversary
MEMORIAL SERVICE
Date of Service : 06.01.2018 at 6.00 pm
Venue: Plot no:488, Near Narayana Kshetram Ring Road, Padma Nagar Phase II, HMT Chintal, Hyd-55. Ph : 8096483388, 9441256880



Pastor. N. JOHN RATHNAKAR (MHOP)
S/o.Late N.Krupa Rao, Parimala Sugandam
DOB : 16.01.1978. DOR : 06.1.2017

Wife : N. Meenakshi, Son: N. Samuel David, Pastor N. Wilson & MHOP Church Elders
Family Members : N.Dharma Rao, N. Veeriah, C. Paul Venkatesh, A. Naresh Kumar.



అంతర్జాతీయ బ్రాండెడ్ దుస్తుల అమ్మకం
ముంబయి, బెంగళూరు, పూణే మరియు దుబాయిలలో అమోఘమైన విజయం సాధించిన తరువాత-ఇప్పుడు హైదరాబాద్‌లో ప్రథమంగా
కొలను రాఘువరెడ్డి గార్డెన్ (A/C)
నిజాంపేట్ రోడ్, నారాయణ్‌రెడ్డి హాల్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్ వద్ద నిర్వహించబడుతుంది. అమ్మకం 2 రోజుల కొరకు మాత్రమే, 90% వరకు తగ్గింపు
పొంగల్ కొరకు సరికొత్త స్టాక్

హైదరాబాద్: గత అమ్మకం ముగించబడిన రోజునుంచే మరోసారి ఇదే రకమైన అమ్మకాన్ని నిర్వహించమని హైదరాబాద్ ప్రజలనుంచి మెస్సేజ్‌లు, మెయిల్స్ వెల్లువలా వారికి వచ్చాయని అమ్మకం నిర్వాహకులు తెలియజేస్తున్నారు. నగరంలో సెప్టెంబర్ నెలలో జరిగిన తమ గత సీజన్ అమ్మకం అమోఘమైన విజయం సాధించిన తరువాత అంతర్జాతీయ బ్రాండెడ్ దుస్తుల అమ్మకం హైదరాబాద్‌కు మరోమారు 2 రోజుల కొరకు తిరిగి విచ్చేసింది. ఈసారి కస్టమర్ల కొరకు తగినంత పార్కింగ్ స్థలంతో హైదరాబాద్ ప్రజానీకానికి సౌకర్యవంతంగా షాపింగ్ చేసేందుకు మెట్రో స్టేషన్‌కు అతి చేరువలో ట్రాఫిక్ ఫ్రీ జోన్‌లో ఇది నిర్వహించబడుతుంది. ఈ అమ్మకం 100% అథెంటిక్ మరియు బ్రాండెడ్ దుస్తులపై 90% వరకు తగ్గింపును అందిస్తోంది. పురుషుల కలెక్షన్‌లో బ్రాండెడ్ జీన్స్, ట్రౌజర్స్ & షర్ట్స్ తోపాటు, మహిళలకు అందమైన కుర్తీలు మరియు లెగ్గిన్స్ గొప్ప ఆకర్షణగా నిలుస్తాయి. అదే విధంగా, ఈ సీజన్ పిల్లలకు, యువతకు అందమైన, ఫ్యాషనబుల్ కలెక్షన్ తీసుకువచ్చింది. 30000పైగా ఐటమ్‌లు ప్రదర్శించబడుతున్నాయి. వాటి నుండి ఎంచుకునేందుకు పూర్తిగా ఫ్రెష్ స్టాక్ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. పురుషులు మరియు మహిళలకు బ్రాండెడ్ వేర్ ఖర్చు వాస్తవానికి వేలాది రూపాయలలో ఉండగా అవి కేవలం రూ. 300 నుంచి రూ. 800కే లభిస్తున్నాయి. అదే విధంగా బ్రాండెడ్ కిడ్స్ వేర్ రూ. 150 నుండి రూ. 400 శ్రేణిలో ఉన్నాయి. దర్శించండి: రాఘువరెడ్డి గార్డెన్ (A/C), నిజాంపేట్ రోడ్, నారాయణ్‌రెడ్డి హాల్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్. సమయం ఉ. 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు. అన్ని కార్డుల చెల్లింపులు అంగీకరించబడును. అమ్మకం 2 రోజుల కొరకు మాత్రమే.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220366

సాక్షి క్లాసిఫైడ్స్
రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9951602997

సాక్షి
హైదరాబాద్
శనివారం | జనవరి | 6 | 2018
6
ఉప్పల్



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఉప్పల్:	97053 48172	నాచారం:	97054 44097
ఏఎస్‌రావునగర్:	99511 36595	కుషాయిగూడ:	98482 67088
కాప్రా:	99487 88266	మల్లాపూర్:	90100 15503
బోడుప్పల్:	97053 47203	హబ్సిగూడ:	9849460939
రామంతాపూర్:	90102 00203	మేడిపల్లి:	90100 15963

టీ మాస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

కుషాయిగూడ: టీ మాస్ చర్లపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కుషాయిగూడలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం పేదలకు నిర్మించి ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని కమిటీ కన్వీనర్ రఫూల్ తెలిపారు. అలాగే రేషన్ దుకాణాల్లో బియ్యం, ఉప్పు తప్ప పూర్తిస్థాయిలో సరుకులు అందుబాటులో ఉంచడం లేదన్నారు. ఫింఛన్లు సకాలంలో అందడం లేదని, అర్హులైన వారికి ఫింఛన్లు అందడం లేదని ప్రజలు వాపోతన్నట్లు తెలిపారు.

22న కలెక్టరేట్ ఎదుట ధర్నా..


ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుకు నోచుకోక పోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 22న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. అలాగే ఈ నెల 17 నుంచి 19 వరకు కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. టీ మాస్ కమిటీ సభ్యులు జి. శ్రీనివాసులు, ఝూన్సీ, జగదేవి, విజయ, జ్యోతి, మరియమ్మ, అరుణ పాల్గొన్నారు.



ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న టీమాస్ చర్లపల్లి ప్రతినిధులు

1864 ఇళ్లు ఏ మూలకు?

కుషాయిగూడ: నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన 1864 డబుల్‌బెడ్ ఇళ్లు ఏ మూలకు సరిపోతాయని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ చైతన్యనగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సకల జనుల సర్వేలో ఉప్పల్‌లో ఇళ్లు లేని పేదలు 51 వేలకు పైగా ఉన్నట్లు అధికారుల గణాంకాలు స్పష్టం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అవసరానికి అనుగుణంగా ఇళ్ల కేటాయింపు జరగాలన్నారు. ఎక్కడ చూసినా డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని, వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను రక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. న్యాయ పరమైన చిక్కులను అధిగమించి భూములను కాపాడలేక పోతున్నారని ఆరోపించారు. ఎస్ఈ రాజేంద్రకుమార్, నారాయణ, సామ్యూల్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మునుగంటి రాంప్రదీప్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోలాస రమేశ్, నాయకులు ఎనుముల మహేశ్‌కుమార్, బ్రహ్మాచారి, పోలేపాక అంజయ్య, బీఎల్. ప్రసాద్, బాలరాజు, సందీప్ పాల్గొన్నారు.





హెచ్‌బీకాలనీ, చైతన్యనగర్, మల్లాపూర్‌లలో అధికారులతో కలిసి ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

'డబుల్' నిర్మాణ స్థలం పరిశీలన ..

మల్లాపూర్: మల్లాపూర్ సర్వే నంబర్109లో త్వరలో డబుల్ బెడ్ రూం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న స్థలాన్ని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్. ప్రభాకర్ పరిశీలించారు. రెండు ఎకరాల స్థలంలో జీప్లస్ 9 మొత్తం 432 డబుల్ బెడ్ రూం నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. ఎస్ఈ రాజేంద్రకుమార్, ఈఈ నారాయణ, ఏఈ శామ్యూల్, స్థానిక బీజేపీ నేతలు తునికి గణేష్, ధర్మరాజు, నర్సింహా, రావి గంగాధర్, సత్యనారాయణ, దొడ్డి యాదగిరి, ఎస్వీ.కిట్టు, అపర్ణ, రవి పాల్గొన్నారు.

సవితారెడ్డికి సావిత్రీబాయి పూలే అవార్డు

మేడిపల్లి: నగరంలోని సుందరయ్య కళాభవన్‌లో సావిత్రీబాయిపూలే ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 186వ జయంతిని నిర్వహించారు. సావిత్రీబాయిపూలే ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లం మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి సావిత్రీబాయి పూలే అవార్డులను అందజేశారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లికి చెందిన శేరి సవితారెడ్డికి సావిత్రీబాయి అవార్డును అందజేశారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ బి.రాములు, ఎంబీసీ చైర్మన్ తాండూరి శ్రీను, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, మహిళా కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి, కరీంనగర్ జెడ్పీచైర్మన్ తుల ఉమ పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న శేరి సవితారెడ్డి

విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి

మల్లాపూర్: విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు పర్చాలని కోరుతూ స్టూడెంట్ రైట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎస్ఆర్ఈ) సభ్యులు శనివారం స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి.కిషన్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. బడుగు, బలహీన వర్గాల వారికి 25 శాతం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో సీట్లు కేటాయించేలా చూడాలని కోరారు. గ్రౌండ్ లేని పాఠశాలను గుర్తింపు రద్దు చేయాలని ఆయన కోరారు. చదువుతో పాటు ఆటలలో కూడా విద్యార్థులను భాగస్వాములు చేసే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు గిద్దరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్, రాష్ట్ర కోశాధికారి రాములు, పొన్నాల రాజు, రవి, రవికుమార్ పాల్గొన్నారు.



స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి.కిషన్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎస్ఆర్ఈ సభ్యులు

స్వచ్ఛ హైదరాబాద్

ఏఎస్‌రావునగర్: స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా శుక్రవారం కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి ఆధ్వ ర్యంలో కమలానగర్‌లో శ్రమదానం ద్వారా శానిటేషన్ సిబ్బందితో కలసి రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం సీఐటీయూ కార్యాలయం వద్ద పొంగుతున్న డ్రైనేజీని మరమ్మతు చేయాలని అధికారులకు సూచించారు. సర్కిల్ ఏఈ సంతోష్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, బేతాళ బాలరాజు, పజ్జూరి మణిపాల్‌రెడ్డి, బిక్షపతి, శిరీషా, ప్రమీల, భాగ్య పాల్గొన్నారు.



శ్రమదానంలో పాల్గొన్న కార్పొరేటర్ పావనీరెడ్డి తదితరులు

ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదగాలి

బోడుప్పల్: ప్రతి మహిళ స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపోలు సువర్ణ అన్నారు. రాపోలు సందీప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్ నేర్పించి వారికి శుక్రవారం సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..పేద, మధ్య తరగతి మహిళలు, వితంతువులకు చేయూత నివ్వడం కోసం తమ ట్రస్ట్ తరుపున కాలనీల్లో టైలరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా నేర్పిస్తున్నట్లు వెల్లడించారు. జనాభాలో 50 శాతం మహిళలు ఉన్నారని వారందరూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ప్రయత్నించాలని సూచించారు. రానున్న రోజుల్లో మహిళలకు బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సులు, పేద విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిషు కూడా నేర్పిస్తామన్నారు. టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ప్రభుత్వం తరుపున, ఉమెన్స్ వెల్ఫేర్ సంఘం తరుపున, కలెక్టర్ తరుపున ఉపాధి కల్పించమని కోరుతామన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నన్నపనేని సృజన, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మార్గరెట్ సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనురా ద, ముఖ్య సలహాదారులు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సవితారె డ్డి, కోశాధికారి శశికళ, సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు, అధ్యక్షులు బొమ్మక్ రమేశ్ పాల్గొన్నారు.



టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న రాపోలు సువర్ణ

న్యూస్ బాక్స్

నేడు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన సదస్సు

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని కాలనీల ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షణ్–2018పై అవగాహన కల్పించేందుకు సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆర్. ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం ఉదయం 10.30 గంటలకు బొమ్మక్ గంగయ్య గార్డెన్‌లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ధి సుధీర్‌రెడ్డి హాజరవుతున్నట్లు వెల్లడించారు. స్థానిక మున్సిపల్ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి

మల్లాపూర్: క్రైస్తవుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం రాత్రి నాచారం ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఉప్పల్‌కు చెందిన క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లతో సమావేశం జరిగింది. మేయర్, ఎమ్మెల్సీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉప్పల్ టీఆర్ఎస్ ఇన్‌చార్జ్ భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, స్వర్ణరాజ్, భేతి స్వప్నరెడ్డి, గంధం జ్యోత్స్న, మేకల అనలారెడ్డి, పావనీరెడ్డి, గోపు సరస్వతి, నాచారం డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

కూలెంట్ వాటర్ విక్రయిస్తున్న వ్యక్తికి రిమాండ్

బోడుప్పల్: ఎటువంటి అనుమతి లేకుండా కారు ఇంజన్లకు వాడే కూలెంట్ వాటర్‌ను తయారు చేసి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై మహేందర్ వివరాల ప్రకారం చెంగిచర్ల మెకడల్ కాలనీకి చెందిన ఎన్. వినోద్‌కుమార్ (47) విజయ కృష్ణా ట్రేడర్స్ పేరుతో ఎలాంటి అనుమతి లేకుండా కూలెంట్ వాటర్‌ను తయారు చేసి విక్రయిస్తున్నాడు. స్థానిక ప్రజలు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు గు రువారం రాత్రి దాడి చేసి కూలెంట్ వాటరు లీటరు బాటిల్స్ 52, అర లీట రు బాటిల్స్ 36 సీజ్ చేశారు. వినోద్‌కుమార్‌పై కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

(Dwaraka) https://t.me/telugudailynews

మహిళలకు ప్రోత్సాహం అభినందనీయం

ఏఎస్‌రావునగర్: మహిళా పొదుపు సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలని కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి కోరారు. శివ స్వశక్తి మహిళ సంఘం ఆధ్వర్యంలో ఏఎస్‌రావునగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కంసేల్స్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్న కల్పనారెడ్డిని అభినందించారు. ఎగ్జిబిషన్‌లో పోచంపల్లి, మంగళగిరి చీరలు, బెంగాలీ కాటన్ ఐటమ్, వరంగల్ టవల్స్, రాజస్థాన్ టాప్స్, ఖాదీ ఐటమ్, గద్వాల్, ఉప్పాడ, శారీస్, బెడ్‌షీట్స్, చిల్డ్రన్స్, హ్యాండీక్రాఫ్ట్, జూట్‌బ్యాగ్స్, బ్రాస్, బ్లాక్ మెటల్స్, ఈమ్ పక్షుల ఆయిల్, జ్యూట్‌బ్యాగులు, హెర్బల్‌పౌడర్స్, ఆంధ్రాపచ్చళ్ళు, ఆయుర్వేద మందులతో పాటు అన్నిరకాల గృహోపకరణాలు సరసమైన ధరలకు అందుబాటులో లభిస్తాయని నిర్వాకురాలు ఎం. కల్పనారెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్ తెరిచి ఉంటుందని ఆమె తెలిపారు.

సత్కారం..

ఉప్పల్: ప్రభుత్వ కార్యదర్శిగా పదోన్నతి పొందిన హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులును ఉప్పల్ భగాయత్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించారు. దుబ్బ నర్సింహారెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, మేకల శివారెడ్డి, గోనే అర్జున్‌రెడ్డి, సల్ల రాజిరెడ్డి, హన్మంత్‌రెడ్డి ఉన్నారు.

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఎమ్మెల్యే సమావేశం

ఉప్పల్: అభివృద్ధి పనులపై శుక్రవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డితో ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్ చర్చించారు. ఉప్పల్ రహదారి విస్తరణ వేగవంతం చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల భూసేకరణను మొదలుపెట్టడం, భవన యజమానులను ఒప్పించి కొత్త చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. గ్రామకంఠం వారికి కూడా లాభం చేసే విధంగా ఉండాలని చర్చించారు. కుషాయిగూడ మార్కెట్ కోసం టీఎస్ఐఐసీ వారికి ప్రత్యామ్నాయ భూమిని పది రోజుల్లో ఇవ్వనున్నట్లు అంగీకరించారు. మల్లాపూర్ బండ బావి స్థలంలో తాత్కాలికంగా డీసీఎంలు పెట్టకోవడానికి అవకాశం కల్పిస్తే ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలు కూడా నివారించవచ్చునని కమిషనర్‌తో ఎమ్మెల్యే ప్రభాకర్ పేర్కొన్నారు.

చెక్‌బౌన్స్ కేసులో ప్రభుత్వ ఉద్యోగికి జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు: చెల్లని చెక్కు ఇచ్చి మోసం చేసిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి మూడు నెలల జైలుశిక్ష, రూ. 5.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ 12వ స్పెషల్ మేజిస్ట్రేట్ శుక్రవారం తీర్పు చెప్పారు. బోడుప్పల్ భవానీనగర్‌కు చెందిన గీతారాణి, గజ్వేల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేందర్‌రెడ్డి బంధువులు. 2015 ఏప్రిల్, 16న సురేందర్‌రెడ్డి తన ఇంటి పత్రాలను తనఖా పెట్టి గీతారాణి నుంచి రూ.5.50 లక్షలు అప్పుగా తీసుకుని ఆరునెల్లోగా తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆంధ్రాబ్యాంక్ గజ్వేల్ బ్రాంచికి చెందిన రూ.5.50 లక్షల చెక్కును గీతారాణి పేరిట జారీ చేశాడు. సదరు చెక్కుఖాతాలో సరిపడా డబ్బులు లేకపోవడంతో చెల్లలేదు. నోటీసు పంపినా సురేందర్‌రెడ్డి స్పందించకపోవడంతో గీతారాణి కోర్టును ఆశ్రయించింది. సాక్ష్యాధారాలను పరిశీలించిన 12వ స్పెషల్ మేజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ పై విధంగా తీర్పు చెప్పారు.

దేశం గర్వించే స్థాయిలో పరిశోధనలు జరగాలి



టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం అంబటి రాయుడు, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ వి.ఎం.తివారీ

ఉప్పల్: దేశం గర్వించే స్థాయిలో శాస్త్రవేత్తలు పరిశోధనలు జరపాలని హైదరాబాద్ క్రికెట్ జట్టు కెప్టెన్ అంబటి రాయుడు అన్నారు. ఉప్పల్‌లోని సీఎస్ఐఆర్.ఎన్‌జీఆర్ఐ స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతి స్వరూప్ భట్నాగర్ మెమోరియల్ క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సావనీర్‌ను విడుదల చేశారు. సీఎస్ఐఆర్, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ తివారీ మాట్లాడుతూ.. దేశంలోని దాదాపు 10 ప్రాంతాల నుండి సైన్స్ కమ్యూనిటీ పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సీఎస్ఐఆర్ మొదటి డైరెక్టర్ జనరల్ శాంతి స్వరూప్ భట్నాగర్ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీసీఎంబీ డైరెక్టర్ ఆర్‌కే.మిశ్రా, డా. హర్షగుప్తా, కన్వీనర్ డా. టి.విజయ్‌కు మార్, చంద్రపురి సతీష్, నర్సిరెడ్డి, దేవేంద్రకుమార్ పాల్గొన్నారు.

నాలాను పరిశీలించిన టీపీఎస్ అధికారి

మల్లాపూర్: నాచారం పటేల్‌కుంట చెరువు నుంచి హెచ్ఎంటీ పెద్ద చెరువులోకి ప్రవహించే నాలాను శుక్రవారం టౌన్‌ప్లానింగ్ అధికారి యమున పరిశీలించారు. గతంలో నాలా పక్కన ఉన్న ఇళ్లను తొలగించేందుకు సర్వే చేస్తున్న అధికారులను అడ్డుకున్న అంశం విదితమే. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ నాలా విశాలంగా ఉందని వర్షపు నీరు నాలా నుంచి బయటకు రాదని టౌన్‌ప్లానింగ్ అధికారితో పేర్కొన్నారు. ఈ విషయంపై కమిషనర్‌కు, కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తెలియచేస్తామని చెప్పారు. నాలా పక్కన ఉన్న బస్తీవాసులను భయాందోళనకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. పేర్కొన్నారు. గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయిజెన్‌శేఖర్, వార్డు కమిటీ సభ్యులు రాజేష్‌గౌడ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న టీపీఎస్ అధికారి

అన్నమయ్య కీర్తనలు ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి

హబ్సిగూడ: ప్రతి నోటా అన్నమయ్య పాటను ప్రతి ఒక్కరూ నేర్చుకోవడం మంచి సాంప్రదాయమని గౌరుభట్ల లక్ష్మణమూర్తి అన్నారు. శుక్రవారం హబ్సిగూడలో ప్రతి నోటా అన్నమయ్య పాట శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయసుతో పరిమితి లేకుండా 10 సంవత్సరాల నుండి 75 సంవత్సరాల వయసు గల వారు ప్రతి ఒక్కరు అన్నమయ్య పాటను నేర్చుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన విద్యార్థులచే హబ్సిగూడలో నేడు సాయంత్రం 6 గంటల నుండి సంకీర్తనార్చన కార్యక్రమం ఉంటుందని అకాడమీ డైరెక్టర్ వసుధామూర్తి తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

డ్రైనేజీ పైపులైన్‌కు శంకుస్థాపన

హబ్సిగూడ: డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డినగర్‌లో రూ.5 లక్షలతో నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ పైపులైన్‌కు శుక్రవారం కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌ఛార్జి బేతి సుభాష్‌రెడ్డి, నాయకులు జనుంపల్లి వెం కటేశ్వర్‌రెడ్డి, వార్డు మెంబర్లు శివ, రాం బాబు, లక్ష్మీ, యాదమ్మ, నాంచారితో పాటు హబ్సిగూడ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
(Document missing)
Under instructions of my client K.Nirmala Devi W/o Late. K. Satyanarayana Reddy, aged; 58 yrs: Occ; Retd. Teacher, R/o.3-16-46, First Floor, Nehrunager, Hyderabad, 500060, I am issuing the following matter as under: That my client , on 4-01-2018, on her way to ward office, Meer Pet, Hyderabad, for verification original Documents by the local authorities, for the purpose of constructing building at, prashanthi Hills, Rd.no.2, meerpet Started from Her house at Nehrunager, Ramanthapur, and boarded a sharing auto at public school, along with folder containing original Sale deed bearing document no.13813 of 1987, registered at S.R.0 Hyderabad East and other miscellaneous papers, and she has changed the auto at Uppal cross roads for going to Meer pet, after some time she noted that the plastic folder containing the above documents were missing in the share auto , she searched here and there no resultpouch containing the original documents belongs to her were missing, the docu'ments particulars given under:
1. Original Document bearing no.13813/1987, Dated 4/11/1987, Registered at. S.R.o. Hyderabad East, If any body, finds the above documents kindly may return the same to the party, address above mentioned or to the address given below, The finder will be rewarded accordingly.
Sd/- B.SUDHAKAR REDDY Advocate
#2-65, Rd-10, satyanarayana puram, Chaitanyapuri, Hyderabad -60. Cell No: 9391362486

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

కుషాయిగూడ: అక్రమంగా గుట్కాలు విక్రయిస్తున్న ఓ పాన్ షాపుపై పోలీసులు దాడి చేసి సుమారు రూ.10 వేల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న ఘటన శుక్రవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నార్త్ కమలానగర్‌లోని పాన్‌షాప్‌లో అక్రమంగా నిషేధిత గుట్కాలు విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు దాడులు జరిపి నిర్వాహకుని అరెస్టు చేయడంతో పాటుగా నిల్వ ఉంచిన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కుషాయిగూడ పోలీసులకు అప్పగించారు. ఎస్ఓటీ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



సాక్షి మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలచుకుంటే సంప్రదించండి. 9912220376

సాక్షి క్లాసిఫైడ్స్ రియల్ ఎస్టేట్, ఎడ్యుకేషన్, ఆటోమొబైల్స్, సర్వీసెస్, బిజినెస్ ఆఫర్, హెల్త్‌కేర్, జాబ్స్ మొదలగు అన్ని రకముల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి 9912225472

(Dwaraka) https://t.me/telugudailynews



(Dwaraka) https://t.me/telugudailynews

డివైడర్..



మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ చౌరస్తా నుంచి హెచ్‌సీఎల్ చౌరస్తా వరకు రోడ్డు డివైడర్లకు సూచిక, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అంతేగాకుండా రాత్రి వేళలో ఎన్ఎఫ్‌సీ చౌరస్తా నుంచి హెచ్‌సీఎల్ చౌరస్తా వరకు విద్యుత్ దీపాలు లేకపోవడంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

– పాలెం శ్రీకాంత్‌రెడ్డి, మల్లాపూర్
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



నాచారం కార్తీకేయనగర్‌లో నైనా దాసరి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్, అవేర్‌నెస్ క్యాంప్ నిర్వహించారు. శిబిరంలో పలువురు పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు రాగిరి మోహన్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, కార్తీకేయనగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

– రాగిరి మోహన్‌రెడ్డి
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ సత్యలక్ష్మీ, వార్డు కమిటీ మెంబర్లు అనిల్‌ముదిరాజ్, రాఘవరెడ్డి, స్థానిక నేతలు లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

– అనిల్ (చర్లపల్లి వాట్సప్ గ్రూప్)




డబ్బులెవరికీ ఊరికే రావు

- అతి తక్కువ ధరల్లో జనరిక్ మందులు
- బ్రాండెడ్ మందులకు ఏమాత్రం తీసిపోవు

జ్వరం వచ్చి ఆస్పత్రికి వెళ్లేందుకు డబ్బులు లేని వారు చాలామంది ఉన్నారు. అప్పు చేసి వైద్యం చేయించుకున్నా మందులు కొనుక్కోలేని పరిస్థితి వారిది. క్యాన్సర్ వంటి జబ్బులకు అవసరమైన ఒక్కో మాత్ర ఖరీదు వెయ్యిపైనే ఉంటోంది. ప్రస్తుత మార్కెట్‌లో కంపెనీ బ్రాండ్ పేరు చెప్పి తలనొప్పి మాత్ర కూడా అమ్ముతున్నారు. చౌక ధరల్లో బ్రాండెడ్ మందులలాగే ఫలితాలను ఇచ్చే జనరిక్ మందులు 50 నుంచి 80 శాతం తక్కువ ధరల్లో లభిస్తున్నాయి. జనరిక్ మందులు లభించే షాపులు గ్రేటర్‌లో చాలా ఉన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులైన గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ఆస్పత్రిలో జీవన్‌ధారా జనరిక్ మందుల షాపులు ఉన్నాయి. వాటితో పాటు హైదరాబాద్‌లో సాయిరామ్ జనరిక్ మెడికల్ షాపు:**9963786832**, జన ఔషధి జనరిక్ మెడికల్ షాపు:**040-65585511**, తిరుమల మెడికల్ షాపు:**040-69991105**, సంజీవని జనరిక్ మెడికల్ షాప్:**9247344369**, భారత్ వికాస్: **040-65557737**, శ్రీవిద్య జనరిక్ మెడికల్ షాప్: **9491025303**, శ్రీవేంకటేశ్వర జనరిక్ మెడికల్ షాప్: **9849721943**.

అటు వెలుగు.. ఇటు చీకటి



ఓల్డ్ మల్లాపూర్‌లో అక్కడక్కడా వీధి దీపాలు వెలగక స్థానికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళలో మహిళలు రోడ్డు పైకి రావాలంటే తిప్పలు పడుతున్నారు.

– సాయిగౌడ్, ఓల్డ్ మల్లాపూర్
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

నేడు ముగ్గుల పోటీలు

బోడుప్పల్ మనసాని కాలనీలోని నిమిషాంబిక దేవాలయం వద్ద శనివారం ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నన్నపనేని సృజన వెల్లడించారు. ఉదయం 10 నుంచి 1 గంట వరకు జరిగే ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు పి.జ్యోతి హాజరవుతున్నట్లు వెల్లడించారు. అఫెక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గుండె, ఎముకలు, స్త్రీల సంబంధమైన వ్యాధులకు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఫోన్: 99481 58246 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు కేఎల్‌రెడ్డినగర్‌లో...

కేఎల్‌రెడ్డినగర్, హెచ్‌సీఎల్‌నగర్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం కమ్యూనిటీ హాలులో ముగ్గుల పోటీలను ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్మల తెలిపారు. ఎమ్మెల్యే ప్రభాకర్ చేతులమీదుగా బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష



బోడుప్పల్‌లో అయ్యప్ప స్వాములకు స్థానిక ముస్లిం నేత ఎండి అఫ్జల్ భిక్ష ఏర్పాటు చేశారు. స్వాములు గోనె శ్రీనివాస్, కొత్త చిట్టి స్వామి, కొత్త కిశోర్ గౌడ్, చందర్‌యాదవ్, బొమ్మక్ నర్సింగ్‌రావు, మరాఠి మల్లేష్, వీరాచారి, జయ రాములు, కందుకూరి నవీన్, గోపు రాము తదితరులు భిక్షలో పాల్గొన్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

బర్త్‌డే శుభాకాంక్షలు



పీర్జాదిగూడ శంకర్‌నగర్‌కు చెందిన బండి శ్రీరాములుగౌడ్ బర్త్‌డే సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. స్థానిక నేతలు బండి సతీష్‌గౌడ్, ఎం.చంద్రారెడ్డి, కొల్తూరు కుమార్, జలందర్‌రెడ్డి, పద్మారెడ్డి, చిర్ర సంతోష్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

కేక్ కటింగ్



బోడుప్పల్ మున్సిపాలిటీలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కేక్ కట్ చేసి అందరికీ పంచారు. రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపోలు సువర్ణ, సమాఖ్య అధ్యక్షురాలు మార్గరెట్ సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనురాధ, ప్రధాన కార్యదర్శి సవితారెడ్డి, సలహాదారులు శ్యామల, విమల తదితరులు పాల్గొన్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

రేపు కురుమ సంఘం ఎన్నికలు

ఉప్పల్ నియోజకవర్గ కురుమ సంఘం ఎన్నికలను ఆదివారం ఉదయం 10 గంటలకు మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు కాప్రా సర్కిల్ కురుమ సంఘం అధ్యక్షుడు చౌదరపల్లి పర్వతాలు తెలిపారు. వివరాలకు ఫోన్: **9948925592**లో సంప్రదించవచ్చు.

డివిజన్ గ్రూప్‌లో చేరండి...
మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48172 నంబర్‌లో సంప్రదించండి.